TELUGU

Volume Nine

# THE Voice of Truth

# సత్యవాణి

# INTERNATIONAL


ఈ యేసు ఎవరు ?
పేజీ-7

క్రీస్తు, కల్పనా, వాస్తవమా?
పేజీ-19

మన రాజు వచ్చుచున్నాడు
పేజీ-34

గ్రంధములకు గ్రంధము
పేజీ-26

అన్నిటీ కంటే అందమైన ఫలము
పేజీ-44

మంచి భర్త
పేజీ-54

ఐదు జీవన సూత్రాలు
పేజీ-74

పేతురు పోపై యుండెనా?
పేజీ-80



వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

పోస్టుబాక్సు నెం. 80, కాకినాడ. ఆం.ప్ర. 533 001

# THE VOICE OF TRUTH INTERNATIONAL

## A WORD . . .

Parents often make the mistake of thinking that the work they are doing with their "minors" is also minor, that nothing counts much until the children are all grown up; but it is a rock-hard fact that they are becoming what we are talking, training, and living before them now, while they are still moldable material: ***Parents are in the process of rearing adults.***


## STAFF :

***Editor-In-Chief :*** J.C. Choate
***Managing Editor :*** Byron Nichols
***Layout Editors :*** Betty Burton Choate
Barbara A. Oliver
***Art Consultant :*** Steven B. Choate
***Computer Consultant :*** Bradley S. Choate
***Promotion :*** Colin McKee, Bobby Tillman, Sudhir Mendiratta, Dale Grissom, Oran Rhodes, Mark Posey Buck Davenport, James Warren, Ken Willis, Dennis Larson, Don Hinds, Charles Salmon
***Associate Editors for Foreign Editions :***
Roger Dickson, South Africa
Sunny David, India
Reggie Gnanasundaram,Sri Lanka
Henry Kong, Singapore Reuben Emperado, Philippines Stephen Randall, Australia
Rod Kyle, New Zealand



*The Voice of truth International is published by Churches of Christ, under the non-profit World Evangelism Foundation, U.S.A.*

వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

***Telugu Edition***
***Managing Editor : Joshua Gootam***
***P.O. Box-80, Kakinada. A.P. - 533 001, India.***


*Reader's requests for articles on particular subjects will be considered. Comments and suggestions regarding the content and appearance of the magazine will be appreciated. Our goal is to strive for excellence.*


## STAFF WRITERS :

George Akpabli
W.T. Allison
O.P. Baird
Leon Barnes
Wayne Barrier
Roay Beasley
V.P. Black
Maxie B. Boren
T. Pierce Brown
Ron Bryant
Salvador Cariaga
Jack W. Carter
David Chadwell
Frank Chesser
Betty Burton Choate
Jeril Cline
Charles E. Cobb
Glenn Collery
Willard Collins
Owen Cosgrove
Sunny David
Jerry Davidson
Hans Dederscheck
David Deffenbaugh
Clarence Deloach, Jr.
Roger Dickson
Bobby G. Dockery
Earl Edwards
Demar Elam
Reuben Emperado
Garell L. Forehand
Royce Frederick
E. Claude Gardner
R. Gnanasundaram
Mark Hall
Gary C. Hampton
Jack Harriman
W. Dauglass Harris
Ray Hawk
Gordon Hogan
Tom Holland
Wayne Jackson
Ancil Jenkins
Dan Jenkins
Jerry Jenkins
Jimmy Jividen
Dayton Keesee
Tom Kelton
Dalton Key
Michael L. King
Mack Lyon
Avon Malone
Cecil May, Jr.
Bill Mc Farland
Don McWhorter
Jane McWhorter
Hollis Miller
Wayne Miller
Tim Nichols
Bill Nicks
Fenter Northern
Don L. Norwood
Basil Overton
Frances Parr
Max Patterson
David Pharr
Harvey Porter
G.F. Raines
Eulene Ramsey
John Thiesen
Betty Tucker
Ken Tyler
Don W. Walker
Tex Williams
Willeam Woodson


**THE CHURCHES OF CHRIST SALUTE YOU (ROMANS 16:16).**

# విషయ సూచిక


**దేవుడు**

ఈ యేసు ఎవరు? ........................ 7
యేసు పక్షముగా... ........................ 9
క్రీస్తులో క్షమాపణ ...................... 11
దేవుడు ఎట్లున్నాడు? ...................... 13
నీ దేవునికి దానము అవుసరమా? ...................... 15

**ఋజువులు**

నేను ఆశ్చర్యపోవుచున్నాను ...................... 17
యేసుక్రీస్తు కల్పనా? వాస్తవమా? ...................... 19
వెలుగు కలుగును గాక! ...................... 20

**దేవుని వాక్యము**

అది వున్నదా? లేదా? ...................... 21
పరిశుద్ధ లేఖనములు ...................... 23
లేఖనముల మౌనము ...................... 25
గ్రంధములకు గ్రంధము ...................... 26

**జీవన సూత్రములు**

అమూల్యమైన విశ్వాసము ...................... 28
విశ్వాసమే మన విజయము ...................... 31
మనరాజు వచ్చుచున్నాడు ...................... 34

**సంఘము**

క్రీస్తు సంఘము - పరిచయము ...................... 36
క్రొత్త నిబంధన సంఘము ...................... 38
సంఘ క్రమశిక్షణ ...................... 41
పెద్దలు, పరిచారకులుగా స్త్రీలు? ...................... 42

**అనుదిన క్రైస్తవ జీవితము**

అన్నిటికంటె అందమైన ఫలము ...................... 44
చిరునవ్వు ...................... 47
మీరు ప్రార్థించునప్పుడు ...................... 49
ఆయన ప్రశస్త వాగ్దానములు ...................... 50
ప్రకృతినుండి పాఠములు ...................... 52
ప్రమాణము చేయుటను గూర్చి ...................... 86


**క్రైస్తవ గృహము**
మంచి భర్త ...................... 54
అమ్మ అనగా ...................... 56
తల్లుల ప్రభావము ...................... 57
బాలబాలికలకు దేవుడిచ్చేది ...................... 58
ఆదర్శ కుటుంబము ...................... 59
యేసు నీయింటికి వస్తే? ...................... 77

**క్రియలో క్రైస్తవ్యము**
రక్షింపబడని వారిని గూర్చినచింత ...................... 60
యజమానుని పనికి ఉపయోగపడుట ...................... 62
రాజ్య విత్తనభూమి హృదయము ...................... 63
పేద విధవరాలు ...................... 91

**రక్షణ**
మనకు అవుసరమైయున్న యేసు ...................... 65
రక్షణ, దేవుని మార్గము ...................... 66
రక్షణకు నేల విత్తనము అవుసరమే ...................... 68
హృదయ పూర్వక మతము ...................... 71
నైతిక విలువలే క్రైస్తవుని చేయవు ...................... 73

**ప్రత్యేక అంశములు**
ఐదు జీవన సూత్రాలు ...................... 74
ఐక్యతను గూర్చి కొన్ని తలంపులు ...................... 76
నేనొక వింత మనుష్యుని కలిసాను ...................... 75
వాక్యోపదేశము యొక్క ఉద్దేశ్యము ...................... 78
పేతురు పోపైయుండెనా? ...................... 80

**Poems & Features**
I am one of the family ............................ 8
Is Christianity Free? ............................ 22
Light My Light ............................ 48
If I Thought ............................ 51
A Lesson From the Spider ............................ 55
Wonderful Amazing Grace ............................ 70
The Door keepr's Prayer ............................ 79
Delicate, Fragile Treasures ............................ 85



# We Follow Christ

J.C. Choate
Editor-in-Chief

Today's religious world is more confused than ever. There are not only all kinds of religions, churches, and cults, but added to this is fanatism, liberalism, and materialism. To many who consider only the surface, it seems impossible to sift through the doctrines and to determine which is true and which is false. No wonder so many give up and become unbelievers.

Most overlook the fact that we can by pass all of this confusion by going directly to the Bible to learn the real and genuine truth of God. Why listen to man, and blindly read his writings, when we can hear the Lord Himself speak through his word?

In the Scriptures God has revealed His will for one and all. It is a pattern, a set of blue prints, instructing us in all things pertaining to life and godliness. The Bible is so simple and to the point that any person can understand and follow its teachings, if he is only seeking to do God's will.

Those who go to that inspired Book will learn the beautiful truths of creation and how God has dealt with man through history. The story continues with the virgin birth of Christ who lived among men, died on the cross for the sins of the world, and arose from the grave as a resurrected Lord. The careful reader will learn of the gospel of Christ, the good news of salvation, the church that Jesus built, the kind of worship the Lord wants, the life the Christian must live, and the reward of eternal life in heaven for those who are faithful.

Why wade through all the faiths, rubbish, false teachings, philosophies, and propaganda of yesterday and today when it is possible to bypass that in favor of God's word, the truth, and the one and only way that leads to heaven?

But don't all religions claim to be "truth"? Perhaps they would make that claim, but their teachings are not supported by God's word. There is only ONE book of God, ONE truth, ONE Lord, ONE faith, ONE church, ONE gospel, ONE name, ONE worship, and ONE way. These did not originate with me, or you, or any man. It is the one and only divine way, given by God for all to follow. Whether we travel that way will depend on who we decide to follow.

As Christians we accept Christ without reservation as the Son of God, the resurrected Lord, as our Lord and Master, our Saviour who reigns in heaven as King of kings and Lord of lords, having all power and authority in heaven and earth. Because we accept Him as such, we believe in Him, in His words and His promises. We believe that one day He will return to receive us unto

Himself so that where He is we will be and will abide with Him forever.

Christians choose not to reverence any man or school, or to succumb to any movement, but to follow Christ only. We are pledged not to accept any book but the Bible, not to be a member of any church but the one which belongs to the Lord, not to wear any name but the name of Christ, not to bow in worship to anyone else or anything else but the Lord, and not to live any life but the faithful Christian life.


How can anyone improve on that choice? What would be better or more rewarding?

But is this idealism possible? Certainly it is. The Christian life, as taught in the New Testament, is simply and to the point. Why? Because the Lord wants us to be saved, not burdened down with misunderstanding and confusion, wondering what His will really is.

This is our plea to all people around the world. By accepting and following the Lord only, we will be united since the Lord Himself prayed, "*that they all may be one, as You, Father, are in Me and I in You; that they also may be one in Us, that the world may believe that You sent Me.*

"*And the glory which You gave Me I have given them, that they may be one just as We are one:*

"*I in them and You in Me; that they may be made perfect in one, and that the world may know that You have sent Me, and have loved them as You have loved Me*" (John 17:21-23).



# Truth Has No Voice of Its Own

Byron Nichols
Managing Editor

There is great value in truth. Surely truth is one of the greatest commmodities in the world. Truth is so very important that Jesus identified Himself as the personification of it. The Lord said in John 14:6, "I am the way, and the Truth, and the life : no one cometh unto the Father, but by me." Solomon's wisdom led him to recognize the vlue of truth. He admonished, "Buy the truth, and sell it not..." (Proverbs 23:23). In spite of its remarkable value, truth becomes of no effect if it is not made known. Truth cannot speak for itself, it cannot speak in its own behalf, it cannot tell what it wants said, it cannot make itself known - it is dependent upon us to do these things for it.

"And ye shall know the truth, and the truth shall make you free" (John 8G32). Notice that Jesus here said that freedom results from truth. Freedom is exceedingly important to every person in the whole world, thus truth is of the greatest importance.

The church has been charged with the resposibility of revealing the truth to others. Jesus commissioned us to preach the Gospel

(the Truth) to the whole creation, making disciples and baptizing people in all nations (Matthew 28:18-20; Mark 16:15,16). Jesus implored the Father in behalf of His disciples, "Sanctify them in the truth: thy word is truth: (John 17:17). If people are to be sanctified by the truth, God's Word, they must become aware of the truth. The truth must be given a voice, and Christians are that voice.

In Ephesians 1:13 Paul calls that word of truth "the gospel of your salvation." Without having heard the word of truth those Ephesian Christians would not have had an opportunity for salvation. Christians are Christians because they have learned and obeyed the truth. Those who are not Christians are not Christians because they either have not had the truth made known to them, or they have rejected the truth.

David declared that he had not selfishly hidden God's truth, but he had made that truth known (Psalm 40:7-10). Can we, as God's children today, do any thing less than that? Dare we allow God's truth to lie silently hidden in our chuch buildings, or even in our hearts, while the world plunges headlong into eternity without a saving knowledge of that truth? We **must** become truth's voice.

There is a growing number of people who believe that there is no such thing as truth that is absolute and unchanging. It is bewildering to think that such could possibly be the case, but there are even folks within the church who have yielded to this erroneous thinking. It is astounding to think that anyone who says he believes in God and believes the Bible could also believe that truth changes, that we really cannot **know** anything. The reason that this is so astounding is the fact that the Bible uses the word "know" and its related word forms literally hundreds of times. If truth is not absolute, if we

cannot really know anything, surely we must totally reject the Bible, because it continually affirms that we can know many things, and that truth is absolute and unchanging.

Christians must stand for truth. We must be the voice of truth. We must be willing to live up to our commitment to stand with Jesus. Remember, He said that we are either for Him or against Him (Matthew 12:30). Someone has said, "He who stands for nothing will fall for anything." Surely that statement has some validity. It is our responsibility to stand with and for Jesus and truth.

While it is true that every Christian is required to stand for and speak up for truth, this is especially so in the case of those who serve as elders in the church. God's people are facing greater struggles today than ever before in the entire lifetime of nearly all in the church. Please understand very clearly - the situation is not hopeless. However, the welfare of the church depends largely upon those who are the elders, bishops, pastors, overseers. God's inspired Word has charged each of these men with the responsibility of "holding fast the faithful word as he has been taught, that he may be able, by sound doctrine, both to exhort and to convict those who contradict" (Titus 1:9). Elders, please lead us by your example in standing for truth and against error. Please lead us in being the voice of truth. Please also lead us in doing these things "in love" (Ephesians 4:15).

As great as truth is, it cannot speak for itself. Truth can save, but only if it is proclaimed by people. As God's children, we possess the truth of God. However, we can diminish the power of the truth by not sharing it and declaring it. What a tragedy it will be if we do not become the voice of truth so that souls for whom Christ died can be saved!

# ఈ యేసు ఎవరు?

## (Who is this Jesus?)

- J. Gootam

యేసు ఎవరో అనే ప్రశ్న మన మధ్య చాలాకాలమునుండి యున్నది. నేనెవరినని మనుష్యులు చెప్పుకొనుచున్నారని యేసే తన్ను గూర్చి తన శిష్యులనడిగారు (మత్తయి 16:13). ఆయనను గూర్చి పలురకాల అభిప్రాయములు ప్రజలలో యున్నవని శిష్యులు చెప్పారు గాని ఆయన దేవుని కుమారుడేయని పేతురుతన విశ్వాసాన్ని ప్రకటించాడు (మత్తయి 16:16).

ఈ లోకానికి క్రీస్తు ప్రముఖుడు. మన వుత్తరాలు దస్తావేజులు వగయిరా ఆయన జనన తేదీనిబట్టి రికార్డు చేస్తాము. యేసు ఈ లోకమునకు రావడమే గొప్ప ఆశ్చర్యము. ఈలోకంలో ఎవరు పలుకని గొప్పమాటలను ఆయనే పలికారు. అత్యంత గొప్ప కార్యములు ఆయన చేతుల మీదుగానే చేయబడెను. అత్యంత గొప్పదానం ఆయనే చేసారు. కల్వరిలో ఆయన తన స్వరక్తమిచ్చారు. మానవ జాతి సాధించిన అభివృద్ధి యేమైనావుంటే అది ఆయన మూలముననే సాధ్యమయ్యింది. ఇదంతా ఆయన చరిత్రేయని గ్రహించుకొననంత కాలము, చరిత్ర అంతా ఆగోచరంగానే యుంటాది.

ఈ యేసుఎవరు? అని మనం అడిగితే వందజవాబులు వినబడతాయి. అనేకమంది క్రైస్తవులు తామున్న స్థితినిబట్టి ఈ ప్రశ్నకు బదులు చెప్తారు. భవన నిర్మాణ ఇంజనీరుకు ఆయన ఒక గొప్ప వాస్తుశాస్త్రవేత్త, ముఖ్యమైన మూలరాయి. ఆకలిగొనిన వానికి ఆయన జీవాహారము. వైద్యునికి ఆయన పరమవైద్యుడు. సమాధుల కాపలాదారునికి ఆయన జీవమును, పునరుత్థానమై యున్నారు. పుష్ప వర్తకునికి ఆయన షారోనులో పూసిన పుష్పము. ప్రేమించు యేసు అని చిన్నపిల్లలు ఆయనను గుర్తిస్తారు. బోధకులు ఆయనను గొప్ప బోధకునిగాను, ఉపదేశకులు గొప్ప ఉపదేశకునిగాని గుర్తిస్తారు. వడ్రంగులు ఆయనను తమలో ఒకడని ఎంచుకొంటారు. వ్యాధి గ్రస్థులకు ఆయన గొప్పవైద్యుడు. చీకటిలో యున్నవారికి ఆయన వెలుగు, తృష్ణగొన్నవారికి ఆయన జీవజలము! కృంగినవారికి ఆయన గిలియాదు తైలము. జ్ఞానులకు ఆయన దేవుని జ్ఞానము అపరాధులకు ఆయన శిక్షవిధించే న్యాయాధిపతి.

మనలో ప్రతివాడు తానున్న పరిస్థితిని

బట్టి ఆయనను గుర్తిస్తాము.

యేసును గూర్చి మనం యేమి ఊహించుకొనుచున్నామో, ఆయన దానికంటె ఎంతో ఉన్నతుడు. ఆయన తననుగూర్చి చెప్పకొన్నదానిని గుర్తిస్తే మనం ఎన్నడు నిరుత్సాహపడం. ఆయనను గూర్చి విన్నదాని కంటే ఆయన ఎంతో ఎక్కువైనవాడు. ఆయన ప్రజలను ఆశ్చర్య పరుస్తారు (మత్త 7:28-29; 8:27; 9:8). ఆయన పనులను స్వయంగా పరికించినవారు, ఆయనను గూర్చి చెప్పుకొనుచు అపరిమితముగా ఆశ్చర్యపడిరి (మార్కు 7:37). "ఆయనే అల్ఫాయు ఓమేగయునై" యున్నాడు. ఆద్యంతములు ఆయనే (ప్రక 1:8).

చీకటిగల చోటున వెలుగిచ్చు దీపమైన ఆయనను మనం పరికించితే తెల్లవారి వేకువ చుక్కవలె మన హృదయాల్లో విశ్వాసము ఉదయిస్తాది (2 పేతురు 1:19). ఆయన వట్టి మాటలు చెప్పుకోలేదు. ఆయన దేవుని యొక్క సర్వపరి పూర్ణతయై యున్నాడు. (కొలస్స 1:19). ఆయన శక్తిలోను జ్ఞానములోను మితములేనివాడు. కాలమునకు అతీతుడు. ఆయన సంవత్సరముల ఆరంభమును దినముల అంతమును లేనివాడు. ఆయన అతీతుడు, నిత్యుడు, మార్పులేనివాడు దేవుడు!!

*- జె. గూటం*

## I AM ONE OF THE FAMILY

**It was my Brother who died,
My dearest
Sweetest
Most precious Brother,
And today
Those of us who love Him
Are having a remembrance,
A memorial
For Him,
He is worthy
Of being honored,
And I sing in happiness
Looking forward
To the time of tribute,
Some of us
Are doubly blessed today:
Ours is the privilege
Of special service
In this remembrance.
My part?
The sweetest one of all :
They have allowed me
-me-
To prepare the Supper of His body,
And I have made the bread
With loving hands,
And into vessels sparkling clean
I've poured the wine,
The emblem of His blood.
I
-I-
Could do this special service
For my Brother
So the world will not forget
He lived and died
And lives again
For me...
For all of us!**

- Betty Burton Choate

# యేసు పక్షముగా...

## (In Defence of Jesus)

- Bill Nicks



"మీలో ఉన్న నిరీక్షణను గూర్చి మిమ్మును హేతువు అడుగు ప్రతివానికిని సాత్వికముతోను భయముతోను సమాధానము చెప్పుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండుడియని" మనకు చెప్పబడినది. (1 పేతురు 3:15). పౌలు సువార్త పక్షముగా వాదించుటకు సిద్ధపడియుండెను (ఫిలిప్పీ 1:17). యోహాను సువార్త 2వ అధ్యాయము నాధారము చేసికొని కొందరు యేసుపై నిందలు మోపజూతురు. అవి : 1) ఆయన తల్లి యెడల ఆయన అగౌరవము చూపారు. 2) ఆయన ఒక వైరాగి 3) ఆయన సాంఘిక త్రాగుడును ప్రోత్సహించారు. వీటికి జవాబు కనుగొనాలి.

గలిలయలోని కానా యనువూరిలో జరిగిన పెండ్లి విందులో ఆయనతల్లి వారికి

ద్రాక్షారసమైపోయినదని ఆయనతో చెప్పెను (యోహాను 2:3). అందుకు ఆయన "ఆమెతో, అమ్మా నాతోనీకేమి (పని)? నా సమయమిం కను రాలేదనెను". ఆయన దుస్సాధ్యమైనవి సాధ్యము చేయగలవాడని ఆమె ఎరిగి ద్రాక్షారసమును గూర్చిన ఆందోళన ఆయనకు వ్యక్త పరచినది. ఆయనేమో, అద్భుతములు చేయు సమయమింకను రాలేదని జవాబిచ్చి, నీళ్లను ద్రాక్షరసముగా మార్చెను. ఇందులో అగౌరవప్రవర్తనగానియేమి కానరాదు.

వైరాగ్యము పుచ్చుకొనినవాడు సన్యాసివలె, ఏకాంతముగా జీవించును. యేసు అట్టి జీవితాన్ని జీవించలేదు. గాని ఈ లోకమునకు ఉప్పుగాను, వెలుగుగాను జీవించుటయెట్లో నేర్పించెను. ఆయన మనుష్యుల మధ్య జీవించి తన జీవితము ద్వారా, బోధద్వారా అది ఎట్లు సాధ్యమవునో చూపించెను. కానాలో ఈ పెండ్లివిందుకు హాజరై ఆయన వివాహమును ప్రోత్స హించెను. ఆయన దేవుడై యుండినను సామాన్య మానవుల యిండ్లలో యుండి మానజీవితాన్ని ధన్యం చేసెను. ఆయన పండుగలలో పాలుపొందెను. యితరులతో సంతోషంగా గడిపెను. వారితో భుజించెను, పానము చేసెను.

యేసు సాంఘిక త్రాగుడును ప్రోత్సహించెనని కొందరు తలంచెదరు. ఆయన నీళ్లను ద్రాక్షారసముగా మార్చెనా? లేక సారాగా మార్చెనా? ద్రాక్షారసము నీళ్లలో కలిపినప్పుడు అది పోషణార్థకమైనది. దానిలో మత్తుయేమీ వుండదు. అది దీవెనకరమైనది (యెష 65:8). అయితే మత్తుపానీయములు హానికరమైనవి. వాటిని గూర్చి లేఖనాల్లో పలుహెచ్చరిక లీయబడినవి. "ద్రాక్షరసము వెక్కిరింతలు పాలు చేయును మద్యము అల్లరి పుట్టించును. దాని వశమైన వారందరు జ్ఞానములేనివారు" (సామె 20:1). "ఎవరికి శ్రమ? ఎవరికి దుఃఖము? ఎవరికి జగడములు? ఎవరికి చింత? ఎవరికి హేతువులేని గాయములు? ఎవరికి మంద దృష్టి? ద్రాక్షారసముతో ప్రొద్దు పుచ్చువారికే గదా. ద్రాక్షారసము మిక్కిలి ఎర్రబడగను. గిన్నెలో తళతళలాడు చుండగను త్రాగుటకు రుచిగా నుండగను దానివైపు చూడకుము. పిమ్మట అది సర్పమువలె కరచును. కట్లపామువలె కాటు వేయును. విపరీతమైనవి నీ కన్నులకు కనబడును. నీవు వెర్రి మాటలు పలుకుదువు'' (సామె 23:29-35). "మద్యముతో మత్తులైయుండకుడి; దానిలో దుర్వ్యాపారము కలదు" (ఎఫెసీ 5:18).

ఆ విందు ప్రధాని మంచి ద్రాక్షరసమును గూర్చి చెప్పినప్పుడతడు మత్తు పానీయమును గూర్చి గాక రుచి శుచిగల ద్రాక్షారసమును గూర్చి చెప్పాడు. మత్తుపానీయములను నిషేధించిన ప్రభువు మనుష్యులను మత్తులోనికి నడుపు పానీయమునిచ్చి వారిని ప్రోత్సహించునా?

**- బిల్‌నిక్స్.**

# క్రీస్తులో క్షమాపణ

## (Forgiveness in Christ)

- Hans J. Dederscheck

క్షమాపణ అనగా ఒకని అపరాధములను తుడిచివేయుట, కేన్సల్‌చేయుట, పూర్తిగా క్షమించుటయని అర్థము (కీర్తన 32:12; మత్తయి 9:2; లూకా 7:48). పాపక్షమాపణను గూర్చి చెప్పుకొన్నప్పుడు "మా పాపములను మామీద మోపవద్దు" అని సంఖ్యా 12:11లో యున్న మాటను కూడ గుర్తుంచుకోవాలి.

అవిధేయులైన మానవులు దేవుని ఆజ్ఞలను ఉల్లంఘించుటద్వారా తమకొరకు సృష్టించుకొనిన దుఃఖ పరిస్థితిని దేవుడు అంతమొందించుట క్షమాపణయని చెప్పవచ్చును. మానవుని పాపము దేవునికి తీవ్ర అభ్యంతరముగాను, మానవునికి హానికరముగాను యుండును. పరిశుద్ధ దేవునికి, మానవునికి మధ్యనున్న నిజ సంబంధాన్ని పాపము చెడగొట్టును. మానవుడు తనకుగాతాను పాపనివృత్తి కొరకు యేమీచేయలేడు. అందువలన ఇక్కడ దేవుడు తనసార్వభౌమత్వముతో పనిచేయును. తనదీర్ఘశాంతము వలనను కరుణవలనను తన తీర్పును అమలు చేయక మానవునికి ఉపశమనము కలుగజేయును.

నిర్హేతుకముగా అనుగ్రహించబడు క్షమాపణను గూర్చి క్రొత్త నిబంధన వక్కాణించుచున్నది. మత్తయి 18:23-25లో దేవుని క్షమాపణ మనకు వర్ణించబడినది.

పాపసహిత మానవులు దేవునియెదుట నిలబడలేరు. తమ్మును తాము రక్షించుకొనలేరు. "అందుకువారు అత్యధికముగా ఆశ్చర్యపడి - అట్లయితే ఎవడు రక్షణ పొందగలడని ఆయన నడిగిరి. యేసువారిని చూచి - ఇది మనుష్యులకు అసాధ్యమేగాని దేవునికి అసాధ్యముకాదు; దేవునికి సమస్తమును సాధ్యమే అనెను" (మార్కు 10:26-27).

దేవుడు మానవుని ప్రేమించుచున్నారు. ఆయన కృప చొప్పున అనుగ్రహింపబడిన రక్షణ షరతులకు లోబడు ప్రతివానిని ఆయన రక్షింపగోరుచున్నారు. "నీ పాపములు క్షమింపబడియున్నవి" (మార్కు 2:5). విశ్వాసము, మారు మనస్సు, ఒప్పుకోలు, బాప్తిస్మము అను రక్షణ షరతులకు లోబడువానికి పాపములక్షమాపణ సువార్తయై యున్నది (అపో.కా. 2:38, రోమా 6:1-10). మానవుడు తండ్రి యింటికి తిరిగి

వస్తాడని దేవుడు ఎదురు చూచుచున్నారు (లూకా 15:11-32). మానవుడు అనర్హుడే అయినను దేవుని యొక్క దయవలన అతడు తండ్రియొద్దకు తిరిగివచ్చుట సాధ్యమగును.

దేవుని కుమారుడైన యేసుక్రీస్తు లేకుండా పాపక్షమాపణ, మానవుని పునరుద్ధరణ అసంభవము. పాపములు క్షమించు అధికారము క్రీస్తు ఒక్కరే కలిగియున్నారు. "మనుష్య కుమారుడు పరిచారము చేయించు కొనుటకు రాలేదుగాని పరిచారము చేయుటకును అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము ఇచ్చుటకును వచ్చెనని" యేసు చెప్పెను (మార్కు 10:45).

క్రీస్తు సంఘమును పరిశీలించు చుండగా, పాపముల క్షమాపణ క్రీస్తుకు, క్రైస్తవ జీవితమునకు సంబంధించియున్నది. ఈ కృప బాప్తిస్మములో విశదమగు చున్నది. "మీరు మారు మనస్సుపొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తునామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మయను వరము పొందుదురు" (అపొ.కా. 2:38). లూకా 24:47; రోమా 6:1-10ని కూడ చదువుము.

తమ యెడల అపరాధము జరిగించిన వారిని క్రైస్తవులు తప్పక క్షమించాలి. యితరుల అపరాధములు క్షమించకుండా దేవునికి ఇష్టుడై క్రైస్తవుడు జీవించుట అసాధ్యము (మత్త 6:12-14; 18:21-35; మార్కు 11:25).

"ఆ కుమారునియందు మనకు విమోచనము, అనగా పాప క్షమాపణ కలుగుచున్నది" (కొలస్స 1:14). "దేవుని కృపామహదైశ్వర్యమునుబట్టి ఆ ప్రియుని యందు ఆయన రక్తమువలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది" (ఎఫెసీ 1:7)

– హేన్స్ డెడెర్‌షెక్

యెహోవా ఈ మాట సెలవిచ్చు చున్నాడు - రండి మన వివాదము తీర్చుకొందము. మీ పాపములు రక్తమువలె ఎఱ్ఱనివైనను అవి హిమమువలె తెల్లబడును. కెంపువలె ఎఱ్ఱనివైనను అవి గొఱ్ఱెబొచ్చువలె తెల్లనివగును. మీరు సమ్మతించి నా మాట వినినయెడల మీరు భూమి యొక్క మంచిపదార్థములను అనుభవింతురు.

యెషయా 1:18-20

# దేవుడు ఎట్లున్నారు?

## (What is God like?)

- Willard Collins

దేవుని యొక్క ఉనికిని బైబిలునందలి మొదటి వచనమే చెప్పుచున్నది. "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" (ఆది.కా. 1:1).

దేవునిని మానవ హృదయము పూర్తిగా గ్రహించుకోలేదు. సృష్టికర్త యొక్క శ్రేష్టమైన ముఖచిత్రము యేసుక్రీస్తులో యున్నది. "నన్ను చూచినవాడు తండ్రిని చూచి యున్నాడని" ఆయన చెప్పెను (యోహాను 14:9).

### రహస్యమందు దేవుడుచూచును

సర్వశక్తిమంతుడు రహస్యములను చూడగలుగును. అంగీకార యోగ్యమైన ప్రార్థనను వర్ణించుచు యేసు ఇట్లు చెప్పారు: "నీవు ప్రార్థన చేయునప్పుడు నీ గదిలోనికి వెళ్లి తలుపువేసి రహస్యమందున్న నీ తండ్రికి ప్రార్థన చేయుము; అప్పుడు రహస్యమందు చూచు నీ తండ్రి నీకు ప్రతిఫలమిచ్చును" (మత్తయి 6:6).

దేవుడు సర్వాంతర్యామియని దావీదు గుర్తించాడు. అతడిట్లు వ్రాసాడు : "నేను ఆకాశమునకెక్కినను నీవు అక్కడను ఉన్నావు. నేను పాతాళమందు పండుకొనినను నీవు అక్కడను ఉన్నావు. నేనువేకువ రెక్కలు కట్టుకొని సముద్రదిగంతములలో నివసించినను అక్కడను నీచేయి నన్ను నడిపించును. నీ కుడిచేయి నన్ను పట్టుకొనును" (కీర్త 131:8-10).

ఒకనాడొకడు తన చిన్నపిల్ల వానితో కలసి పొలములో ధాన్యము దొంగిలించ డానికి వెళ్లాడు. ధాన్యమును మూటకట్టుకొని ఎవరైనా చూస్తున్నారేమోయని అతడు అన్ని వైపులా చూజాడు. గాని ఆ చిన్న పిల్లవాడు, "నాన్నా నీవు ఇంకొకవైపు చూపలేదన్నాడు". ఎక్కడ? ఎటువైపు అని తండ్రి అడిగాడు. "నీవుపైకి చూడలేదని" ఆ చిన్న పిల్లవాడు చెప్పగా అతడు భయముతో ఆ మూట విడిచి, పిల్లవానిని ఎత్తుకొని తనయింటికి పోయాడు!

మానవులు తమపాపమును ఒండొరుల నుండి దాచగలరు గాని దేవునికి సమస్తము ఎరుకే. ఆయనకు అన్నీ కనబడ్తాయి. మన ప్రవర్తనను గమనించు కండ్లుపైన వున్నాయి.

### దేవుడు పరలోకమును ప్రసాదించును

రాబోవు తీర్పును గూర్చి చెబుతు

యెహోవా దేవుడు పరలోకమును మనకు సాధ్యపరచునని ప్రభువు చెప్పారు. ఆదినమందు రక్షింపబడినవారు, "నా తండ్రిచేత ఆశీర్వదింపబడిన వారలారా, రండి, లోకముపుట్టినది మొదలుకొని మీ కొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి"యని తండ్రియైన దేవుడు వారితో చెప్పుట విందురు (మత్తయి 25:34).

డెబ్బది సంవత్సరముల ఒకామె తాను ఆనందమయమైన జీవితం కొరకు ఎదురు చూచుచున్నానని చెప్పినది. ఆమె 56 సంవత్సరముల క్రితమే ప్రభువుకు లోబడినది. అప్పటినుండి పరలోకం కొరకు కనిపెట్టుచున్నవి. 56 సంవత్సరములకంటె ఆమెకు పరలోకం ఇప్పుడు సమీపముగా యున్నట్లుగుపడుచున్నది.

ఓడలో ప్రయాణించుచున్నవారు తుఫానులో చిక్కుకొనగా, ప్రయాణికులందరు భయాక్రాంతులై కేకలు వేయుచుండిరి. గాని ఒక చిన్నపాప మాత్రము ప్రశాంతముగా ఆ ఓడలో యుండెను. ప్రయాణికుడొకడు "నీవెందుకు భయపడడంలేదని?" ఆమె నడుగగా, "నా తండ్రి ఈ ఓడయొక్క కెప్టెన్" అని జవాబిచ్చింది. మన కెప్టెన్ అయిన క్రీస్తు మనలను పరలోకానికి నడుపును.

## తండ్రియైన దేవుడు

యేసు, పౌలు కూడ దేవుని తండ్రియని సంబోధించారు. దేవుడు తండ్రియని ప్రభువువారు ఉపదేశించిన 161 సందర్భములు క్రొత్త నిబంధనలో యున్నవి. కొరింథులోయున్న సంఘమునకు పౌలు వ్రాస్తు "మనకు ఒక్కడే దేవుడున్నాడు; ఆయన తండ్రి. ఆయన నుండి సమస్తమును కలిగెను" అని చెప్పాడు (I కొరింథి 8:6).

ఈ లోకము ఎంత అంధకార మయమైనను క్రైస్తవుడు ఈ విశ్వానికంతకూ సృష్టికర్తయగు దేవుడు అతని తండ్రియని గ్రహించి భయపడడు. ప్రార్థన ద్వారా ఆయనను సమీపించి ధైర్యము పొందగలడు.


**- విలార్డ్ కాలిన్స్**

గొప్ప ఐశ్వర్యముకంటె మంచి
పేరును వెండి
బంగారములకంటె దయయు
కోరదగినవి.
ఐశ్వర్యవంతులును
దరిద్రులును కలిసియుందురు.
వారందరిని కలుగజేసినవాడు
యెహోవాయే.
బుద్ధిమంతుడు అపాయము
వచ్చుట చూచి దాగును
జ్ఞానములేనివారు యోచింపక
ఆపదలో పడుదురు.
యెహోవాయందు
భయభక్తులు కలిగియుండుట
వినయమునకు ప్రతిఫలము
**సామెతలు 22:1-4**

# నీ దేవునికి దానము అవసరమా?

(Is Your God on Charity?)

- W.T. Wilson




ఈ విశ్వమంతటినీ, వేయికొండల మీద పశువులనన్నిటినీ కలిగియున్న దేవునికి మనదానము యేమీ అవసరం లేదు. మనం ఆయన మీద జాలిగొనాలని యేమీ

కోరుటలేదు. ఆయునను మనము ఉబ్బించనక్కరలేదు. భూనివాసులు ఆయనకు యేమీ సమర్పించకుండగానే ఆయన తన సంకల్పాన్ని నెరవేర్చగల శక్తిమంతుడు. తన కార్యాలను సిద్ధింపజేయసమర్థుడు.

అయితే దేవునికి యేమికావాలి? ఆయన దేనికి సమర్థుడు? ఆయనకు తన బిడ్డలయొక్క సంపూర్ణ విధేయత, ప్రతిష్టత కావాలి. ఆయనకు మన పరిపూర్ణ ప్రేమ, లోతైన అనురాగము, సమర్పణ కావాలి. అంతేగాని మనం అప్పుడప్పుడు యిచ్చు బహుమానములు కాదు.

దేవునికి మన దానధర్మాలు కావాలని తలంచేవారు ఎంతోమంది యున్నారు. యిది ఆశ్చర్యం. మనం నామమాత్రం మన సమయాన్ని, ధనాన్ని, శక్తిని, సామర్థ్యమును ఆయనకు సమర్పిస్తేచాలని తలంచేవారు ఎక్కువ యున్నారు.

కొందరు ఆరాధనకు వచ్చి తమ కానుకలను సమర్పిస్తే సరిపోతుందని తలస్తారు. లేదా ఒక వారానికి ఒక రోగిని దర్శిస్తే చాలామంచి పనిచేసామని సంతృప్తి జెందుతారు. లేదా ఎవరికో ఒక చిన్న సహాయం చేసి తమ మనస్సాక్షిని సంతృప్తి పరచుకొంటారు. ఈలోగా సమస్తము మనకే చెందుతాది! సమయాన్ని మన యిష్టం వచ్చినట్లు ఉపయోగించుకోవచ్చు. మన యిష్టం వచ్చినట్లు ఖర్చు చేయడానికి ధనం మనదే. మన శరీరాన్ని కూడా మన స్వేచ్ఛానుసారముగా వాడుకోవచ్చు, అది మనదేయని తలస్తారు.

దానం చేయబడడానికి యున్న దేవునికి హృదయమందున్న దేవునికి ఎంతతేడా? నిజక్రైస్తవుని భక్తి దానధర్మ క్రియలపైగాక క్రీస్తుకు సంపూర్ణముగా సమర్పించుకొన్న జీవితమై యుంటాది. నిజవిశ్వాసి దేవునిని హృదయపూర్వకముగా వెదుకుతాడు. తాను క్రీస్తులో జీవించు జీవితం నిస్వార్థమైనది. అది క్రీస్తుతో కూడ దేవునియందు దాచబడి యున్నది (కొలస్స 3:3). అతడు దేవుని పూర్ణమనస్సుతోను, ఆత్మతోను, హృదయముతోను ప్రేమించును (మార్కు 12:30). తన జీవితమంతయు క్రీస్తుసేవ కొరకు సిద్ధపరచును.


నీవు సేవించు దేవుడు ఎట్టివాడు? నీ దేవుడు దానముపై ఆధారపడి యున్నాడా? ఆయన నీ హృదయమును ఏలుచున్నాడా? లేదా నీ దాన ధర్మములపై ఆధారపడి యున్నాడా?

– డబ్ల్యు టి. విల్సన్

# నేను ఆశ్చర్యపోవు చున్నాను!

## (I Stand Amazed)

- Michael L. King



తాంప్సన్ అనునొకడు కాలమనగా రెండు నిత్య పర్వత శిఖరాల మధ్యనున్న లోయయని చెప్పాడు. నిత్యత్వాన్ని కాలము తాకినప్పుడు సృష్టి ఆరంభమాయెను. క్రీస్తు ఈ లోకానికి వచ్చినప్పుడు నిత్యత్వం కాలాన్ని తాకిన సందర్భం మరొకటి కన్పడును. నిత్యత్వం అంటే సమయము యికలేక పోవుటయే గాని సుదీర్ఘకాలము కాదు.

దేవుడు సర్వశక్తిమంతుడు, సర్వ జ్ఞానియని, సర్వాంతర్యామియని చెబుతాం. ఆయన అన్నిచోట్ల యున్నవాడు. గాని మానవుడయితే పరిమితిగలవాడై అన్ని విషయాల్లోను హద్దులు గలవాడు. దేవుడు మానవుని నివాసముల పొలిమేరలు నిర్ణయించాడని పౌలు చెప్పాడు (అపో.కా. 17:26). కొన్ని అవరోధాలాను మనం దాటలేము, కొన్ని హద్దులను మనం జయించలేము. "మానవునికి అసాధ్యమేగాని దేవునికి సమస్తమును సాధ్యమే" (మత్తయి 19:26). ఇక్కడ యేసు రక్షణను గూర్చి చెప్పారు.

మోషే ఆయనను "నిత్యుడైన దేవుడని" సంబోధించాడు (ద్వితీ 33:27). ఆయన "నిరంతరముండు దేవుడని" యెషయా చెప్పాడు (యెషయా 40:28). "ఆయన నిరంతరము ప్రభువైయున్నాడని" యిర్మీయా చెప్పాడు (యిర్మీ 10:10). దేవుడు సర్వానికి సృష్టికర్తయై యున్నాడని" యోహాను చెప్పాడు (యోహాను 1:1-3). ఆయన "తరతరము లుండు వాడని" దావీదు చెప్పాడు (కీర్త 90:2).

యేసు నిత్యత్వమనే శిఖరాన్నివీడి

లోయలోయున్న మానవుల యొద్దకు వచ్చి భౌతికంగా తన్నుతాను పరిమితి చేసుకొనెను. యేసు భూమిపైకి వచ్చినందున మార్పుకలుగునని పౌలు బోధించాడు (ఫిలిప్పీ 3:20-21; I కొరింథీ 15:51-58).

నన్ను బలపరచువానియందే సమస్తమును చేయగలననే విశ్వాసాన్ని కలిగిన క్రైస్తవుడు సమస్యలను ఎదుర్కొనగలడు. "అయినను మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించు చున్న దేవునికి స్తోత్రము కలుగును గాక" (I కొరింథీ 15:57). పరిమితులు లేని గంభీర దేవుడు మనకున్నాడు. ఆయన అవాంతరముల నెదుర్కొన శక్తి నిచ్చుచున్నాడు. చివరకు మరణాన్ని కూడ జయించగల శక్తినిస్తాడు.

మనం ఎల్లప్పుడు పరసంబంధ సంగతులనే ఆశించాలి. "మీరు క్రీస్తుతో కూడ లేపబడిన వారైతే పైనున్న వాటినే వెదకుడి, అక్కడ క్రీస్తు దేవునికుడి పార్శ్వమున యున్నాడు. పైనున్న వాటి మీదనేగాని, భూ సంబంధమైన వాటిమీద మనస్సు పెట్టకుడి; ఏలయనగా మీరు మృతి పొందితిరి, మీ జీవము క్రీస్తుతోకూడ దేవునియందు దాచబడియున్నది. మనకు జీవమైయున్న క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీరును ఆయనతో కూడ మహిమ యందు ప్రత్యక్ష పరచబడుదురు" (కొలస్స 3:1-4).

యిది ఆశ్చర్యము కాదా?

– మైకేల్ కింగ్

యెహోవా మా ప్రభువా, ఆకాశములలో నీ మహిమను కనుపరచువాడా, భూమియందంతట నీ నామము ఎంత ప్రభావము గలది. శత్రువులను పగతీర్చుకొనువారిని మాన్పివేయుటకై నీ విరోధులనుబట్టి బాలురయొక్కయు చంటి పిల్లల యొక్కయు స్తుతుల మూలమున నీవు ఒక దుర్గమును స్థాపించి యున్నావు. నీ చేతిపనియైన నీ ఆకాశములను నీవు కలుగజేసిన చంద్రనక్షత్రములను నేను చూడగా నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడేపాటివాడు?

నీవు నరపుత్రుని దర్శించుటకు వాడేపాటివాడు? దేవునికంటె వానిని కొంచెము తక్కువవానిగా చేసి యున్నావు.

నీ చేతిపనులమీద వానికి అధికారమిచ్చి యున్నావు. గొఱ్ఱెల నన్నిటిని, ఎడ్లనన్నిటిని అడవి మృగములను ఆకాశపక్షులను సముద్ర మత్స్యములను సముద్ర మార్గములలో సంచరించువాటి నన్నిటిని వాని పాదములక్రింద నీవు ఉంచి యున్నావు. యెహోవా మా ప్రభువా భూమియందంతట నీ నామము ఎంత ప్రభావము గలది!

**కీర్తన 8:1-9**

# యేసుక్రీస్తు : కల్పనా? వాస్తవమా?

## (Jesus Christ : Fact or Fiction?)

- Hershel Dyer

ప్రత్యక్షముగా గాని, పరోక్షముగా గాని యేసుక్రీస్తు వలన ప్రభావితము చేయబడని వారెవరు ఈ లోకంలో యుండరు. అయినను ఆయన దేవుని కుమారుడని లక్షలాది ప్రజలు విశ్వసించుటలేదు. ఆయన ఒక ప్రవక్తయని ముస్లిములు అంగీకరిస్తారు. ఆయన నీతి పరుడని కొందరు చెబుతారు గాని ఆయన దేవుడని అంగీకరించరు.

గనుక సువార్తల రికార్డులలో యున్న క్రీస్తును గూర్చిమన మేమిచేతుము? ఆయన పరలోకమునుండి ఈ లోకమునకు దిగివచ్చిన దేవుని కుమారుడని బయలుపరచబడెను. తదుపరి ఆయన పరమునకు తిరిగి వెళ్లెనని కూడ సువార్త చాటుచున్నది. ఆయన సజీవుడై పాలించుచున్నవాడు.

విద్యలేని పామరులైన సువార్తల లేఖకులు తమకే గ్రాహ్యము కాని క్రీస్తును కనిపెట్టి ఈ లోకమునకు పరిచయం చేయగలరా? పేతురు యేసును ఎరుగనని ముమ్మారు బొంకి తరువాత పశ్చాత్తాప్తుడై యేడ్చెను. ఈ సంఘటన పేతురే కల్పించెనా? పేతురు మోసగాడైతే యేసేదేవుని కుమారుడని పదే పదే ఒప్పుకొన్న వాడై లేనిపోని కథలను సృష్టించగలడా? అతడెందుకు అట్లు చేస్తాడు? యేసును రోమా సైనికులు పట్టుకొనగానే అపొస్తలులందరు ఆయనను విడిచి పారిపోయిరను సంగతి గమనించుము (మత్తయి 26:56).

వారు వ్రాసిన వ్రాతలన్నిటిలోను సత్యము మారుమ్రోగుచున్నది. యేసువంటి దైవిక వ్యక్తిని కల్పించడానికి మానవులు సంకల్పిస్తే, అట్టిదివారికి దుస్సాధ్యము. గానివారి వ్రాతలలో వారు బలహీనులని, అల్ప విశ్వాసులని తమ్మును గూర్చి బయలు పరచుకొనుచున్నారు. తత్ఫలితముగా మనం వారి రికార్డు యదార్థమని అంగీకరించుటకు వీలుపడుచున్నది.

- హర్షల్ డయర్



# వెలుగు కలుగును గాక!

## (Let There be Light!)

- Wayne Jackson

దేవుని సృష్టిలో మొదటి దినమున దేవుడు "వెలుగు కలుగును గాక" యని పలికెను (ఆది.కా. 1:3). మొట్టమొదటి సారిగా వెలుగు కలిగెను. గాని వెలుగు ఏమిటి? అది కిరణ సారూప్యములోయున్న శక్తి. దేవుడు యోబుతో ఒకసారి "వెలుగు నివసించు చోటునకు పోవుమార్గమేది?" అని అడిగెను (యోబు 38:19). వెలుగుకు ఒక "మార్గము" ఉన్నదనునది ఆశ్చర్యకరమైన వాస్తవము. వెలుగు సెకనుకు 186000 మైళ్ల వేగముతో పయనించును. అనగా గంటకు 64 కోట్ల మైళ్ల వేగముతో పయనించును. సూర్యునినుండి వెలుగు భూమికి చేరుటకు 8 నిమిషాలు పట్టును. సూర్యుడు భూమికి 9.3 కోట్ల మైళ్ల దూరములో యున్నాడు.

దేవుడు చేసిన యావత్తు చాలామంచిగ యుండెను (ఆది.కా. 1:31). అందులో వెలుగు కూడయుండెను. వెలుగు చాలమంచిది. వెలుగు లేకపోతే మనం మేఘాలను, పచ్చిక బయలులను, ఈ పేజీలో అక్షరాలను చూడలేము. ఆయా వస్తువులపై పడువెలుగు వలన అవి స్వచ్ఛముగానో, మసకగానో మనకగుపడును.

వెలుగు లేని యెడల మొక్కలు పెరుగవు. తినడానికి మనకు ఆహారము, కాయగూరలు ఉండవు. అలాగేమనకు మాంసాహారము కూడ యుండదు. ఏలయనగా ఆయా జంతువులు మొక్కలను గడ్డిని తినకపోతే బ్రదుకవు. అందువలన వెలుగు మంచిది. వెలుగు అంధకారములో అభివృద్ధి జెందు సూక్ష్మ జీవులను నాశనం చేస్తాది. అవి మనకు హాని కలుగ జేస్తాయి. అందువలన వెలుగు మంచిది. నేడు వైద్యులు వెలుగుతో శస్త్ర చికిత్సలు కూడ చేయుచున్నారు. లేజర్ కిరణ శస్త్ర చికిత్సను గూర్చి నీవు విన్నావా? దేవుడు వెలుగును చేసినందున ఆయనకు మనం ఎంతో కృతజ్ఞులమై యుండాలి.

– వేయిన్ జేక్సన్

> యేసు - నేను లోకమునకు వెలుగును, నన్ను వెంబడించు వాడు చీకటిలో నడువక జీవపు వెలుగుగలిగి యుండునని చెప్పెను"
> **(యోహాను 8:12).**

# అది వున్నదా, లేదా?

## (Is it or Is n't it?)

- David Daffenbaugh

"దైవజనుడు సన్నద్ధుడై ప్రతిసత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును ఖండించుట కును తప్పుదిద్దుటకును నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది" (2 తిమో 3:16-17). దేవుని వాక్యము సత్కార్యములు చేయుటకు మానవుని పూర్ణముగా సిద్ధపరచునా? లేదా?

"తన మహిమను బట్టియు, గుణాతిశయమును బట్టియు మనలను పిలిచిన వానిగూర్చిన అనుభవ జ్ఞాన మూలముగా ఆయన దైవశక్తి జీవమునకును, భక్తికిని కావలసిన వాటినన్నిటిని మనకు దయచేయు చున్నందున..." అని వ్రాయబడి యున్నది (2 పేతు 1:2-3). దేవుడు మనకు అన్నీ అనుగ్రహించారా? లేదా?


అనేకులు దేవుడు తమతో నేరుగా మాట్లాడెనని చెబుతారు. దానిని చాలామంది నమ్మము అని చెప్పారు. అది కల్పితమని నిరూపించడానికి ప్రయత్నాలు చేస్తారు. దేవుడు తమతో నేరుగా మాట్లాడెనని చెప్పుకొనే వారు బైబిలు లేకపోయినా, పరిశుద్ధాత్ముడు నేరుగా తమను నడిపిస్తాడని చెప్పుకొంటారు. ఇటువంటి ఆరోపణల వలనను, అవి నిజము కాదని నిరూపించేవారి వలనను, అనేకులు అపనమ్మకస్థులై యున్నారు.

మనకు ఖచ్చితముగా తెలిసిన దానిని ఆలోచింతుము. బైబిలు తనకు తాను సత్యమునే చెప్పుచున్నానంటున్నది. అందువలన బైబిలు మనలను పరిపూర్ణులుగా చేయగలదు. మరియు మన జీవముకు భక్తికి కావలసిన వన్నియు మన దేవుడు మనకు అనుగ్రహించారు. ఈ రెండును యదార్థమే గనుక బైబిలు పరిపూర్ణమైన దేవుని బయల్పాటు. అది పరిపూర్ణముకాకపోతే పై సంగతులనేమీ సాధ్యపరచలేదు. కొందరు

ఆరోపించుకొను రీతిగా పరిశుద్ధాత్ముడు పనిచేయడు. దీన్ని ఇంత రూఢిగా ఎట్లు చెప్పగలము? ఏలయనగా నేడు దేవుడు నేరుగా ప్రజలతో మాట్లాడుచున్న యెడల, పరిశుద్ధాత్ముడు వాక్యమునకు వేరై ప్రజలతోనేరుగా కార్యములు జరిగించుచున్న యెడల పౌలు, పేతురు ఇద్దరు మిక్కిలి పొరబడ్డారు.

తనకున్న శక్తిని బట్టి లేఖనములు చేయగలవా, లేదా? బైబిలు చెప్పేది, మానవులు చెప్పేది - రెండు యదార్థము కాలేవు, బైబిలు చెప్పేది యదార్థమైతే నేడు దేవునినుండి నేరుగా ప్రజలకు వచ్చేది యేమీ లేదు. ప్రజల ఆరోపణలు యదార్థమైతే బైబిలు దేవుని అంతిమ బయల్పాటు కాలేదు, అవునా, కాదా?

*- డేవిడ్ డేఫిన్ బాగ్*



## IS CHRISTIANITY FREE?

*NO. It cost God the ultimate gift of His Son. He Will accept no token gift from us- nothingless than our"... bodies a living sacrifice..." A token in money or time or talents or other possessions will not be accepted either. If we follow the rule in force since the earliest record in the Scriptures, we will not dare to give less than one-tenth - and then our joyous and thankful hearts will look carefully to see what more we can give.*

**- Betty Burton Choate**


*From "Christianity - Is it Free?"*

# పరిశుద్ధ లేఖనములు

(The Holy Scriptures)

కీర్త 19:7-14

- Don L. Nowood



మానవుడు దేవుని తెలిసి కొనునట్లు లేఖనములు వ్రాయబడి, నేటి వరకును భద్రపరచబడెను (యోహాను 20:30-31; I కొరింథీ 10:11; I యోహాను 5:13; I తిమో 3:14, 15).

బైబిలు వ్రాయు లేఖకులను పరిశుద్ధాత్ముడు ప్రేరేపించి వారిచే లిఖింపజేసెను (2 పేతు 1:20-21; 2 తిమో 3:16-17; 2 సమూ 23:2). పాత నిబంధన లేఖనములు దైవికమని క్రీస్తు ఆమోదించారు (లూకా 24:44, 45). పరిశుద్ధ లేఖనాలను గూర్చి చెప్పబడిన వివిధ నామకరణములను గమనించుము (రోమా 3:2; 2 తిమో 3:16-17).

లేఖనములను వక్రీకరించువారికేమి సంభవించునో దాన్ని గూర్చి మనకు హెచ్చరిక లీయబడినవి (2 పేతురు 3:16). ఒకడు సత్యమును ప్రేమించవలెనని క్రొత్త నిబంధన వివరించుచున్నది. పరిపూర్ణ సత్యమును క్రొత్త నిబంధన రూపేణ మనకు యేసుక్రీస్తు ప్రసాదించారు (యోహాను 14:6; 1:17).

దేవుడు ఇశ్రాయేలు ప్రజలనిట్లు హెచ్చరించారు : "మన దేవుడైన యెహోవా

అద్వితీయుడగు యెహోవా. నీ పూర్ణ హృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణ శక్తితోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను. నేడు నేను నీకాజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయములో ఉండవలెను. నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపజేసి నీ యింట కూర్చుండునప్పుడును, త్రోవను నడుచునప్పుడును పండు కొనునప్పుడును లేచునప్పుడును వాటిని గూర్చి మాటలాడవలెను" (ద్వితీ 6:4-7) "ఆయన దైవశక్తి, జీవమునకును భక్తికిని కావలసిన వాటినన్నిటిని మనకు దయచేయు చున్నదని" క్రొత్త నిబంధన మనకు బోధించుచున్నది (2 పేతురు 1:3). ఈ జ్ఞానము క్రొత్త నిబంధనలో మాత్రమేమనకు లభించును. క్రీస్తు యొక్క అపొస్తలులు పరిశుద్ధాత్మ ద్వారా సర్వసత్యములోనికి నడిపించబడిరి (యోహాను 14:26; 16:13; I పేతురు 1:10-12).

ఇశ్రాయేలు దేశపురాజులు దేవుని గ్రంధపు ప్రతిని ఒకటి వ్రాయించుకొని తమ యొద్ద ఉంచుకొనవలెనని ఆజ్ఞాపింపబడిరి (ద్వితీ 17:18), అది చెప్పు ఉపదేశమును గైకొనవలెను.

దేవుని వాక్యమును ఎరిగి విశ్వసించే శక్తిని లేక తిరస్కరించే నైతిక శక్తిని దేవుడు మానవులకిచ్చారు. గాని సువార్తను నమ్మి దానికి లోబడువారు రక్షింపబడుదురు, నమ్మనొల్లని వారికి శిక్ష విధింపబడునని క్రీస్తే చెప్పారు (మార్కు 16:16; యోహాను 3:16).

బైబిలు (నందలి కొన్ని భాగాలు) కనీసం మూడువేల సంవత్సరముల పాతవి. పరిశుద్ధాత్మా వేశముగల వారిచే 1600 సంవత్సరముల కాలములో అది వ్రాయబడెను. దానిలో స్వయం విరుద్ధ సంగతులు లేవు. చారిత్రకంగా అది యదార్థము. దానిలో చెప్పబడిన మనుష్యుల మంచిని, చెడును గూర్చి అది బాహాటముగా చెప్పుచున్నది. వందలాది సంవత్సరముల పూర్వమే అందు చెప్పబడిన ప్రవచనములు అక్షరాల నెరవేరినవి. సామాన్యమానవుడెవరు అట్టి గ్రంధాన్ని వ్రాయలేడు.

"నీ వాక్యము నా పాదములకు దీపమును నాత్రోవకు వెలుగునై యున్నదని" కీర్తనకారుడు వ్రాసాడు (కీర్తన 119:105). మానవుడు తన జీవితాన్ని సన్మార్గమున తానే నడిపించలేడు (యిర్మియా 10:23; సామె 14:12). దేవుని కుమారుని నడిపింపులేని యెడల మానవజాతి నశించి అపవాదితో కూడ నిత్యనాశనమునునుభవించును (ఎఫెసీ 2:1-3; 11,12; యోహాను 3:36; 2 థెస్స 1:7-10).

పరిశుద్ధ లేఖనములు మానవ జాతికి ఎంత ప్రశస్తమైనవో. ఈ లేఖనముల విలువకు యేదీ సాటిరాదు. అది చేయు బోధలను తెలిసికొని, వాటికిలోబడితే అది ఎంతో విలువలైనవి.

**- డాన్ నార్వుడ్**

# లేఖనముల మౌనము

## (Silence of the Scriptures)

- Owen Cosgrore

బైబిలులో రెండు ఆశ్చర్యకరమైన విధానాలున్నాయి. అది చెప్పునది, అది ...ెప్పనది.

లేఖనముల సంక్షిప్తత నాకు చాల ...ంపుగా యున్నది. ప్రభువు జీవితానికి నేను ...క్షినైయుంటే, మానవ మాత్రుడుగా ఆయన ...ార్తను వ్రాస్తుయుంటే ఆయన భౌతిక ...రమును గూర్చియు, అందచందములు ...లగు వాటిని గూర్చియు వ్రాసి ...దును. గాని లేఖనములు ...ష్టమైనవి. అవి కావలసినంతే చెప్తాయి. ...వరణ ఇయ్యవు. వాటిని నేను ఏమైనా ...ాంటే" అవి కలుషితమౌతాయి.

...నములకుమించి వెళ్లుట ఎంత ...ో, వాటిని సంకుచితం చేయడం ...తే. లేఖనములకు కలుపుటగాని, ...టగాని చేయరాదని మనకు ...యబడింది (ప్రక 22:18-20; ...6; 2 యోహా 9-11).

...రణ ఉద్యమకారులు, "బైబిలు ... మాట్లాడుదము, బైబిలు ... మౌనులమగుదము" అనే ...ట్టబడియుండిరి. దేవుని

వాక్యాన్ని అధిగమించి మానవుడు నియమముల నేర్పరచుకొను స్వాతంత్ర్యము మానవునికి లేదు.

లేఖన విరుద్ధ సంగతుల నాచరించే వారిని మనం ప్రశ్నిస్తే "అట్ల చేయరాదని బైబిలు ఎక్కడా చెప్పుటలేదు కదా?" యని ప్రశ్నిస్తారు. డాక్టరు మనం వేసుకోవలసిన మందులను గూర్చి చెప్పునప్పుడు వేసుకోనక్కరలేని మందులను గూర్చి చెప్పనవసరం లేదుకదా. డాక్టరు సలహానియ్యని ఔషధములనుపయోగిస్తే విపరీత పరిణామాలు సంభవిస్తాయి.

"బైబిలు సంగతులను బైబిలు పేర్లతోనే పిలుద్దాం" అని మనం నిశ్చయించుకొని యుంటే, అనేక సంఘములు బోధకులు తమ యిష్టం వచ్చిన పేర్లతో పిలువబడుచున్నారు, బైబిలులో లేని అనేక సంగతులు చేస్తారు, పేర్లు పెట్టుకొంటారు. ఇదంతా లేఖనముల నతిక్రమణలోనికే వస్తాది.

బైబిలు చెప్పనిదాన్ని మనం గమనించితే బైబిలును గౌరవించినట్లవుతాది.

- ఆవెన్ కాస్‌గ్రోస్

# గ్రంథములకు గ్రంథము

## (The Book of Books)

— Dalton Key



లోకములో యున్న గ్రంథములన్నిటి కంటే బైబిలు అతిశ్రేష్టమైనది. దాన్ని మనం గౌరవించాలి, ప్రేమించాలి, విశ్వసించాలి సంపూర్తిగ విధేయత చూపాలి. దానికి లోబడియుండుట అత్యవసరం. అదిలేకపోతే కొండ చరియలలో చలించుకోయ వారివలె మనం మార్గదర్శి, దిక్సూచి లేనివారివలె ఈలోకయాత్ర సాగించవలసివస్తాది. దేవుని గ్రంథమైన బైబిలు లేకపోతే దేవుని చ చిత్తాన్ని ప్రేమను ఎరిగినవారము మానవుని యెడల ఆయన సంకల్పా మనకు తెలిసి యుండకపోను. క్రీ బలియాగమును ఎరిగియుండకపోదుము. ఆయ గూర్చి, మధ్యవర్తిత్వాన్నిగూర్చి మ తెలిసి యుండకపోను.

బైబిలు లేకపోతే మన పాపములను గూర్చి మనకు తెలిసి యుండదు, రక్షణను గూర్చి తెలిసియుండదు. బైబిలు లేకపోతే నిత్య రక్షణ, నిత్య నరకం వగయిరా మనకు యేమీ తెలిసి యుండదు.

'బైబిలు' అను మాట పరిశుద్ధ గ్రంథములో లేదు. ఈ గ్రంథము తన్నుగూర్చి "ధర్మశాస్త్రము", వాక్యము, సత్యవాక్యము, దైవోపదేశములు, లేఖనములు, బోధ, సత్యము అని వివరించుకొనుచున్నది (కీర్త 119:97; యాకో 1:25; కీర్త 119:11; 2 తిమో 2:15; I పేతురు 4:11; 2 తిమో 3:16; 2 పేతు 3:16; 2 యోహా 9; 2 తిమో 4:23; యోహాను 8:32; 17:17). అది ఖడ్గమని (ఎఫెసీ 6:17) అగ్నియని, సుత్తెయని (యిర్మీ 23:29) విత్తనమని (లూకా 8:11) దీపమని, వెలుగని (కీర్త 119:105) తన్నుతాను వర్ణించుకొనుచున్నది.

బైబిలు మృత వాక్యము కాదు. అది బలముగల సజీవ వాక్యము (హెబ్రీ 4:12). దేవుని వాక్యము వలన ప్రపంచములు నిర్మాణమైనవి (హెబ్రీ 11:3). దేవుని వాక్యము బ్రదికించును, జనింపజేయును, పరిశుద్ధ పరచును, మార్చును, రక్షించును, నొప్పింపజేయును, అంత్యదిన మందు తీర్పుతీర్చును (కీర్త 119:50; యాకో 1:18; కీర్త 119:9; I పేతురు 1:22; కీర్తన 19:7; అపో.కా. 11:14; యాకో 1:21; అపో.కా. 2:36-38; హెబ్రీ 4:12; యోహా 12:48; ప్రక 20:12).

బైబిలు ఏకైక గ్రంథము మానవ గ్రంథములవలె అది పొరబడనిది (కీర్త 19:7; 33:4). అది సంపూర్తిగ ఆత్మావేశముచే లిఖించబడినది (2 తిమో 3:16; I కొరింధీ 2:10-13). అది నిత్యవాక్యము (మత్త 24:35; I పేతు 1:24-25). మానవ కృత గ్రంథములు స్వల్పకాలమే జనాదరణ పొందునుగాని యుగముల తరబడి బైబిలు అత్యున్నతముగా అమ్ముడగుచున్న గ్రంథమై యున్నది. మానవ గ్రంథములు తరుచు సవరించబడ్తాయిగాని దేవుని గ్రంథమైతే అది మొదట లిఖించబడి నప్పుడెట్లున్నదో ఇప్పుడును అట్లేయున్నది.

గ్రంథములకు గ్రంథమైన బైబిలును గూర్చి గత కాలములలో ప్రజలు వివిధమైన అభిప్రాయములు కలిగియుండిరి. కొందరు దానిని నిరాకరించారు, దానిపై యుద్ధాలు చేసారు. కొందరు నిర్లక్ష్యము చేసారు. మరి కొందరు దాన్ని ప్రేమించారు, హత్తుకొన్నారు. ఘనపరచారు. బైబిలు చెప్పు దాని ప్రకారము చేయనొల్లక రాజైన యెహోయాకీము దానిని ముక్కలుగాకోసి అగ్నిలో కాల్చివేసాడు (యిర్మీ 36:23). ఈ దుష్టరాజువలెగాక రాజైన దావీదు దానిని దివారాత్రులు ధ్యానించేవాడు (కీర్త 1:1-2; 119:97).

బైబిలును గూర్చి నీ యభిప్రాయ మేమిటి?

- డాల్టన్ కీ

# అమూల్యమైన విశ్వాసము

**(Precious Faith)**

2 పేతురు 1:1-4

- O.P. Baird



"యేసుక్రీస్తు దాసుడును అపొస్తలుడునైన పేతురు, మన దేవుని యొక్కయు రక్షకుడైన యేసుక్రీస్తు యొక్కయు నీతినిబట్టి మావలెనే అమూల్యమైన విశ్వాసము పొందినవారికి శుభమని చెప్పి వ్రాయునది" (2 పేతురు 1:1). అపొస్తలుడైన పేతురు యొక్కయు మొదటి శతాబ్దములోని క్రైస్తవుల యొక్కయు విశ్వాసము ఎంత ప్రశస్తమైనదో నేటి క్రైస్తవుని విశ్వాసము కూడ అంతే అమూల్యమైనది. అది దేవుని నీతిని బట్టి, మన రక్షకుడైన యేసుక్రీస్తును బట్టి ప్రశస్తమైనది.

విశ్వాసము ఒకని దేవుని యొక్కయు, యేసుక్రీస్తు యొక్కయు కృపాసమాధానములలోనికి నడిపించును. "దేవుని గూర్చియు మన ప్రభువైన యేసును గూర్చియునైన అనుభవ జ్ఞానము వలన మీకు కృపయు సమాధానమును విస్తరించునుగాక" (2 పేతురు 1:3). దేవుని గూర్చి ఆయన చిత్తాన్ని గూర్చి మన జ్ఞానము విస్తరించు చుండగా మనలో ఆయనకృప సమాధానము విస్తరించును మరియు మన విశ్వాసము

అంతకంతకు అమూల్యమైనదగును.

దేవునిశక్తి మనకు జీవము, భక్తి దయచేయును. "తన మహిమను బట్టియు గుణాతిశయమును బట్టియు మనలను పిలిచిన వానిగూర్చిన అనుభవ జ్ఞానము మూలముగా ఆయన దైవశక్తి జీవమునకును భక్తికి కావలసిన వాటన్నిటిని దయచేయును" (2 పేతు 1:2).

దేవుని వాగ్దానములు అమూల్యములు గనుక క్రైస్తవుని విశ్వాసము అమూల్యమైనది. ఆయన "మహిమా గుణాతిశయములను బట్టి ఆయన మనకు అమూల్యములును, అత్యధికములైన వాగ్దానములను అనుగ్రహించియున్నాడు" (2 పేతురు 1:4). ఆయన వాగ్దానములను మనం గట్టిగా పట్టుకొను కొలది విశ్వాసము మరింత ప్రశస్తమైనదగును.

క్రైస్తవ విశ్వాసము ఎందుకు ప్రశస్తమైనదో పేతురు ఇంకొక కారణమను గ్రహించుచున్నాడు. ఆ వాగ్దానములను గూర్చి చెబుతు, మనము "దేవ స్వభావము నందు పాలివారగునట్లు వాటిని అనుగ్రహించెను" అని అతడు చెప్పాడు (2 పేతు 1:4). దేవస్వభావము ఎట్లుంటాది? క్రీస్తును గూర్చి చెబుతు హెబ్రీ పత్రిక లేఖకుడిట్లన్నాడు : "నీవు నీతిని ప్రేమించి దుర్నీతిని ద్వేషించియున్నావు" (హెబ్రీ 1:9). దేవస్వభావము నందు పాలివాడైన వాడు కూడ యిట్లే ఉంటాడు.

మానవుని దేవుడు సృజించినప్పుడత డెట్లున్నాడు? "దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను, స్త్రీని గాను పురుషునిగాను వారిని సృజించెను" (ఆది.కా. 1:27). స్త్రీ పురుషులిద్దరు అపవాది మాటలువిని, వాటి చొప్పున చేసినప్పుడు వారు దేవస్వభావమును కోల్పోయిరి. కొందరు యితరులకంటె అవినీతి పరులు కాని "అందరును పాపము చేసి దేవుడను గ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు" (రోమా 3:23). గాని దేవుడు మనలను ప్రేమించుచున్నందువలన పాపములనుండి మనలను రక్షించుటకు తన కుమారుని పంపారు (యోహాను 3:16). దేవుడు మానవుని రక్షించునప్పుడు అతనిని ఆయన స్వరూపమందు చేయును. "ఒకనితో ఒకడు అబద్ధమాడకుడి; ఏలయనగా ప్రాచీన స్వభావమును దాని క్రియలతో కూడ మీరు పరిత్యజించి జ్ఞానము కలుగునిమిత్తము దానిని సృష్టించిన వాని పోలిక చొప్పున నూతన పరచబడుచున్న నవీన స్వభావమును ధరించుకొనియున్నారు" (కొలస్స 3:9-10). ఈ పని ఇంకా పూర్తి కాలేదు. ఈ నవీన పురుషుడు నూతన పరచబడుచు వున్నాడు.

మనం దేవస్వభావమును పొందక ముందు జరుగవలసినది కొంతయున్నది. "లోకమందున్న భ్రష్టత్వమును ఈ వాగ్దానముల మూలముగా మీరు

తప్పించుకొని..." (2 పేతు 1:4). దురాశ మానవుని తత్వములో భాగమై యున్నది. అందువలన మానవుడు తాను కోరునది చేయుట సహజం. ఈ మానవ నైజము వలన అతడు అంతకంతకు అవినీతికి పాలగును. అతడు దేవ స్వభావము పొందవలెనంటే దీనినుండి తప్పించుకొనాలి. విశ్వాసము వలన క్రీస్తుకు లోబడినప్పుడు అతడుదానినుండి తప్పించుకొనును.

పేతురు మొట్టమొదటి సువార్త ప్రసంగమును ప్రబోధించినప్పుడు అక్కడి ప్రజలతో, "మీరు మారుమనస్సుపొంది మీలో ప్రతివాడును పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుడి, అప్పుడు మీరు పరిశుద్ధాత్మయను వరమును పొందుదురు" అని చెప్పెను (అపొ.కా. 2:38). క్షమించబడినవారు క్రీస్తులోయుంటారు. "ఏలయనగా యేసుక్రీస్తునందు మీరందరు విశ్వాసము వలన దేవునికుమారులై యున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు" (గలతీ 3:26-27). క్రీస్తులో మనము నూతన స్వభావము, దైవ స్వభావము కలిగియుంటాము. "కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను" (2 కొరి 5:17).

బహుశ ఇక్కడ ఒక హెచ్చరిక యున్నది. కొందరు తరువాత మారు మనస్సు పొందుతాము గనుక పాపము చేయుట తీవ్రము కాదనుకొంటారు. గాని అది దైవ స్వభావము కాదు; క్రీస్తు ఆత్మకాదు. "ఎవడైనను క్రీస్తు ఆత్మలేనివాడైతే వాడాయనవాడు కాదు" (రోమా 8:9). మన మనస్సు దురాశలకు లోనైతే భ్రష్టత్వమును తప్పించుకొనలేము. "శరీరానుసారులు శరీర విషయముల మీద మనస్సునుంతురు; ఆత్మానుసారులు ఆత్మ విషయములమీద మనస్సునుంతురు" (రోమా 8:5).

విశ్వాసము ద్వారా మనం క్షమాపణ పొందగలము. విశ్వాసము గలవారు దైవ స్వభావములో పాలివారు. విశ్వాసము వలన మనము వాగ్దానములను స్వతంత్రించుకొందుము (హెబ్రీ 6:12). క్రైస్తవ విశ్వాసము ఎంత అమూల్యమైనదో!

– ఒ.పి. బైర్డ్



# విశ్వాసమే మన విజయము

(Faith is our Victory)

- Randall Caselman

"లోకమును జయించిన విజయము మన విశ్వాసమే" (I యోహాను 5:4).

"విశ్వాసమనగా నిరీక్షింపబడువాటి యొక్క నిజ స్వరూపమును అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునై యున్నది" (హెబ్రీ 11:1).

విశ్వాసమును గూర్చి క్రైస్తవలోకంలో అనేకమంది చర్చించుచున్నారు. విశ్వాసమనగా యేమిటో, అదేమి కాదో క్రైస్తవులుగా మనం తెలిసికొనడం ప్రాముఖ్యం.

## విశ్వాసము దేవుని గూర్చిన జ్ఞానము :

దేవుని నెరుగకుండ బైబిలు సంబంధమైన విశ్వాసం అసాధ్యం. అజ్ఞానం విశ్వాసానికి విరుద్ధం, దాని శత్రువు. మన జ్ఞానము యొక్క ప్రతిఫలమే విశ్వాసము "ఏలయనగా వినుటవలన విశ్వాసము కలుగును; వినుట దేవుని గూర్చిన మాట వలన కలుగును" (రోమా 10:17). దేవుడున్నాడని మనం విశ్వసించాలని హెబ్రీ 11:6 చెప్పుచున్నది. దేవుని యందు విశ్వాసం లేకుండా యదార్థమైన విజయవంతమైన విశ్వాసం అసాధ్యం.

## విశ్వాసము మానసిక ఆమోదము

దేవుని దేవునిగా, సర్వ శ్రేష్ఠునిగా, విశ్వ సృష్టికర్తగా, జీవన దాతగా, రక్షకునిగా అంగీకరించుటయే విశ్వాసము. "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" (ఆది.కా. 1:1). "మనమాయనయందు బ్రదుకుచున్నాము, చలించుచున్నాము, ఉనికి కలిగియున్నాము" (అపొ.కా. 17:28). "దేవుడు లోకమునెంతో ప్రేమించి... తన అద్వితీయ కుమారుని అనుగ్రహించెను" (యోహాను 3:16). అనేకులు దేవుని గూర్చి ఎరిగియున్నారు గాని ఆయన సర్వ శ్రేష్ఠుడని అంగీకరించరు.

## దేవుని వాగ్దానములయందు నమ్మికయుంచుట విశ్వాసము :

మనలో అనేకమంది ఈ విషయంలో అసఫలులమౌతాము. మనకు బైబిలు తెలుసు,

మన జీవితాల్లో ఆయనే సర్వ శ్రేష్టుడని అంగీకరిస్తాము గాని మన హృదయ పూర్వకముగా ఆయన యందు నమ్మిక యుంచుట లేదు. ''ఈ ప్రజలు తమ పెదవులతో నన్ను ఘనపరచుదురు గాని వారి హృదయము నాకు దూరముగా నున్నది" (మత్తయి 15:8). అవును, మనకు నోవహు రక్షణను గూర్చి, అబ్రాహాము ఆశీర్వాదములను గూర్చి, ఇశ్రాయేలీయుల విమోచనము గూర్చి, దావీదు యొక్క ధైర్యమును గూర్చి, ఏలియా కాకులచే పోషింపబడుటను గూర్చి గలలీయ సముద్రము నిమ్మళము చేయడము గూర్చి ఎరుగుదుము గాని దేవుడు మన జీవితాల్లో తన పనిచేయుడానికి అవకాశం అనుగ్రహించము. మనదైనందిన ప్రవర్తనలో దేవునిపై ఆధారపడుట విశ్వాసము. దేవుడు మనకు సహాయం చేస్తారు. ఆయనను నమ్మండి. "తన్ను వెదుకువారికి ఆయన ఫలములు దయచేయువాడు" (హెబ్రీ 11:6).

## విశ్వాసము విధేయత :

దేవుని చిత్త ప్రకారము పనిచేయనంత వరకు విశ్వాసము పరిపూర్ణము కాదు. విశ్వాసము వలన హేబెలు కయీనుకంటె శ్రేష్టమైన బలి అర్పించెను (హెబ్రీ 11:4). విశ్వాసమును బట్టి హనోకు దేవునితో నడిచెను (హెబ్రీ 11:5). అబ్రాహాము పిలువబడినప్పుడు విశ్వాసమును బట్టి దేవుని మాటకు లోబడెను (హెబ్రీ 11:8). మనము విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడి యున్నాము (ఎఫెసీ 2:8). క్రీస్తు అందరికొరకు చనిపోయెను. గాని అందరు రక్షింపబడరు. సార్వజనిక రక్షణను గూర్చి బైబిలు బోధించుట లేదు. మనలో ప్రతివాడు వ్యక్తిగతముగా అందరు యేమి చేయాలని ఆజ్ఞాపింపబడెనో దానిని చేయవలెను. "నేను తండ్రి చిత్తమును జరిగించుటకు వచ్చితినని" యేసు చక్కగా చెప్పారు. ''క్రియలు లేని విశ్వాసము మృతమైనదని'' యాకోబు చెప్పాడు (యాకో 2:17).

దయ్యములు దేవుని ఎరుగును. ఆయనే సర్వాధికారియని అవి ఆయననంగీకరించునుగాని ఆయన ఆజ్ఞలు పాటించవు. వాటికి విధేయత, మారు మనస్సు లేదు. విశ్వాసము విధేయతను కోరుచున్నదని మనం గమనించాలి. "యేసే క్రీస్తయి యున్నాడని నమ్ము ప్రతివాడును దేవుని మూలముగా పుట్టియున్నాడు''. "మనము ఆయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట; ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు... లోకమును జయించిన విశ్వాసము మన విజయమే" (I యోహా 5:1, 3-4).

## పాపపు అపరాధముపై విజయం విశ్వాసము :

"వారు చీకటిలోనుండి వెలుగులోనికి

సాతాను అధికారము నుండి దేవుని వైపుకును తిరిగి, నాయందలి విశ్వాసము చేత పాపక్షమాపణను, పరిశుద్ధ పరచబడిన వారిలో స్వాస్థ్యమును పొందునట్లు వారి కన్నులు తెరచుటకై నేను నిన్ను వారియొద్దకు పంపెదనని" యేసుక్రీస్తు పౌలుతో చెప్పారు (అపో.కా. 26:18).

## శోధనను జయించుట విశ్వాసము:

"విశ్వాసమనుడాలు పట్టుకొనుడి, దానితో మీరు దుష్టుని అగ్నిబాణములు ఆర్పుటకు శక్తి మంతులవుదురు" (ఎఫెసీ 6:16).

## అజ్ఞానముపై విజయం విశ్వాసము :

"క్రీస్తుయేసు నందుంచవలసిన విశ్వాసము ద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తి గలపరిశుద్ధ లేఖనములను బాల్యము నుండి నీవెరుగుదువు" (2 తిమో 3:15).

## అసహనముపై విజయం విశ్వాసము :

ప్రార్థించువాడు "ఏ మాత్రము సందేహింపక విశ్వాసముతో దేవుని అడుగవలెను", "విశ్వాస సహితమైన ప్రార్థన రోగిని స్వస్థపరచును... నీతిమంతుని విజ్ఞాపన మనఃపూర్వకమైనదై బహుబలము గలదైయుండును" (యాకోబు 1:6; 5:15-16).

## మరణముపై మన విజయం విశ్వాసము :

"నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనొల్లనివానికి శిక్ష విధించబడును". "దేవుడు లోకమునెంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవాని యందు విశ్వాస ముంచు ప్రతివాడు నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను". "మీరాయనను చూడకపోయినను ఆయనను ప్రేమించుచున్నారు. ఇప్పుడాయనను కన్నులారా చూడకయే విశ్వసించుచు మీ విశ్వాసమునకు ఫలమును, అనగా ఆత్మరక్షణను పొందుచు... ఆనందించు చున్నారు" (మార్కు 16:16; యోహాను 3:16; I పేతు 1:9).

విజయం మనదే, దేవునికి స్తోత్రము. ఈ విశ్వాస విజయం నీ యొక్కయు నా యొక్కయు జీవితాల్లో ఉంటే ఎంత బావుంటుంది! అది నాకు కావాలి. నీకు కూడా కావలెనా?

– రేండల్ కేసల్‌మేన్

# మనరాజు వచ్చుచున్నాడు

(Our King is Coming)

- Charles E. Cobb



యేసు క్రైస్తవుని రాజు. ఆయన రాజులకు రాజుగా ప్రభువులకు ప్రభువుగా పాలించుచున్నాడు, రాజ్యమేలు చున్నాడు (ప్రక 17:4; 19:16). ఆయన అన్ని విషయములలోను సంఘమునకు శిరస్సైయున్నాడు. ఆయనే దాని రక్షకుడు. ఆయన దేవుని కుడి పార్శ్వమున ఆసీనుడై నేడును సజీవుడై యున్నాడు. మరల వచ్చు సమయము కొరకు ఆయన కనిపెట్టుచున్నాడు.

మహిమల గల రాజైన యేసు తన దూతలతో కూడ మరల వచ్చును. అది ఎంత ఘనమైన శక్తివంతమైన దృశ్యమో. ఈ లోక జనాంగములన్నియు ఆయన మహిమను చూతురు. "ప్రతి నేత్రము ఆయనను చూచును; ఆయనను పొడిచిన వారును చూచెదరు; భూజనులందరు ఆయనను చూచి రొమ్ము కొట్టు కొందురు; ఆమేన్" (ప్రక 1:7).

యేసు ఈ లోకమునకు వచ్చి యెరూషలేములో తన సింహాసనము నేర్పరచి వెయ్యేండ్లు పాలించునని అనేకులు బోధిస్తారు. గాని విచారం యేమంటే ఆ బోధ బైబిలులో కానరాదు. యేసు యొక్క రాజ్యము ఆయన శిష్యుల జీవిత కాలములోనే స్థాపించబడింది (మార్కు 9:11). ఆ రాజ్యము అప్పటికే యున్నట్లును కొందరు దానిలోనికి మార్చబడినట్లును కొలస్సయులకు వ్రాసిన పత్రికలో పౌలు చెప్పాడు (కొల 1:13,14). రాజ్యము స్థాపించబడే యున్నది; క్రీస్తు దానిపై రాజుగా రాజ్యమేలు చున్నాడు.

క్రీస్తుయొక్క రెండవ రాకడను గూర్చి తేదీలు నిర్ణయించడం కొందరికి పరిపాటి. గాని క్రీస్తుమరల ఎప్పుడు వచ్చునో ఎవరికీ తెలియదని లేఖనములు చెప్పుచున్నవి. "ప్రభువు దినము దొంగవచ్చినట్లు వచ్చును" (2 పేతురు 3:10). లోకులు నెమ్మదిగా

యున్నది, భయమేమియు లేదను చుండగాను, కొందరు ఆయన రాకడను గూర్చిన వాగ్దానమేమాయెను? పితరులు నిద్రించినది మొదలు కొని సమస్తమును సృష్టి ఆరంభమున నున్నట్టే నిలిచియున్నదే అని చెప్పుకొనుచుండగా, ప్రభువు ఆర్భాటము తోను ప్రధాన దూతశబ్ధముతోను దేవుని బూరతోను పరలోకమునుండి దిగివచ్చును (I థెస్స 5:32; 2 పేతురు 3:3-4; I థెస్స 4:16). గాని ఆ దినమును గూర్చియు ఆ గడియను గూర్చియు మనకేమియు తెలియదు. గాని ఆయన తప్పక వచ్చును. నేను మరల వత్తునని ఆయనే చెప్పెను (యోహాను 14:3).

యేసు ఈ లోకములో శ్రమలను, హేళనను, దూషణను, అవిశ్వాసమును, సిలువను భరించి, కొరడా దెబ్బలను సహించి ఈ లోకమును విడిచెను. గాని ఆయన మహిమతో, శక్తితో, ఘనతతో తీర్పు తీర్చుటకు వచ్చును.

మనరాజు మరల వచ్చినప్పుడాయన మృతుల నందరినీ అల్పులనేమి ఘనులనేమి అందరినీ లేపును (ప్రక 20:12). ఘనతను, ఐశ్వర్యమును, ఈలోక బలమును పొందిన మానవులందరు ఆయన యెదుట నిలుతురు. ధనికులు, దరిద్రులు, బానిసలు, స్వతంత్రులు అందరు క్రీస్తుకు లెక్క అప్పగింతురు (2 కొరింథీ 5:10). అక్కడ పక్షతమేమివుండదు; ఆ రాజు వచ్చినప్పుడు ఎవడు తప్పించుకొన జాలడు.

మనుష్యులు దాగుకొనజూతురు. వాళ్లంతా ఒకే రీతిగ సాకులు చెప్పజూడ వచ్చును. వారు పాపములో మునిగిపోయి ప్రభువుచే కనుగొనబడి బాధలో ఏడ్వవచ్చును. ఇవేమీ ఆ రాజుయెదుట ఆ రోజు పని చేయవు. ఆయన తీర్పు కనికరము లేనిదై యుండును. ఆ మనుష్యులు భూమిమీద యుండగా ప్రభువు వారికి అవసరమైనంత కనికరం చూపారు.

యేసు మరల వచ్చినప్పుడు ఆయన రాజ్యమును తండ్రికి అప్పగించును (I కొరి 15:22-28). రాజులకు రాజు అపవాదిని అతని అనుచరులను జయించి యుండును. దేవుని రాజ్య పౌరులు తండ్రిచే నిత్యము ఆశీర్వదించబడుదురు.

రాజులకు రాజు తిరిగి వచ్చుచున్నాడు గనుక ప్రతివాడు ఆఘడియ కొరకు సిద్ధపడవలెను. క్రీస్తునందున్న వారు నమ్మకముగా జీవించవలెను (తీతు 2:11,12). క్రీస్తులో లేని వారు ఆయనకు లోబడి సిద్ధపడి యుండవలెను (మత్త 7:21; మార్కు 16:15,16; హెబ్రీ 5:8-9).

మన రాజు వచ్చుచున్నాడు. నీవాయన రాజ్యములో లేకపోతే ఇప్పుడే ఆయనకు లోబడుము. ఆయన రాజ్యములో నీవుండాలని ఆయన కోరుచున్నాడు.

- చార్ల్స్ కాబ్

# క్రీస్తు సంఘము - పరిచయము

## (Introducing the Church of Christ)

Garrel L. Forehand




క్రైస్తవ లోకంలో చాల గజిబిజి యున్నదని మనం ఎరుగుదుము. ఎవరిని వినాలో యేమి నమ్మాలో కష్టంగానే యున్నది. మనుష్యులు తమ ఆత్మీయ విశ్వాసాన్ని గూర్చి కడు జాగ్రత్త కలిగి యుండాలని యోహాను ద్వారా ప్రభువు హెచ్చరించారు : "ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్లియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి" (I యోహాను 4:1). అయితే నీవు నేను ఒకడు చేయు బోధ ప్రభువు సంబంధమైనదో కాదో ఎట్లు పరిశోధించగలము? దేవుని వాక్యము మనకు వెలుగును దీపమువలెను యున్నది గనుక, ఆత్మీయ విషయాల్లో నడిపింపు కొరకు మనం దేవుని వాక్యము నొద్దకే వెళ్లాలి (కీర్త 119:105). అందువలననే బెరయలోని ప్రజలు మిగతావారికంటే ఘనులని చెప్పబడింది. "ఏలయనగా పౌలును, సీలయును చెప్పిన సంగతులు ఆలాగున్నవో లేవో అని ప్రతిదినమును వారు లేఖనములను పరిశోధించుచు వచ్చిరి" (అపొ.కా. 17:11). బైబిలులో వారు పరిశోధించేవరకు వారు పౌలును సీలను కూడ నమ్మలేదు.

అది మనస్సులో ఉంచుకొని మీరు బైబిలును బట్టి క్రీస్తు సంఘమును పరిశోధించాలని కోరుచున్నాము. యేసు క్రీస్తు తప్ప ఏ మానవుని మేము సంఘస్థాపకునిగా ఎంచము. యేసు క్రీస్తు పునరుత్థానము తరువాత మొదటి పెంతెకొస్తు దినము తప్ప మరియే దినమును క్రీస్తు సంఘం ఆరంభదినముగా మేము ఎంచము. ఏ మానవునిచే ఆరంభించబడిన బోధను మేము బోధించము. అనుసరించము. మేము చేసే బోధ అంతయు, అనుసరణ అంతయు బైబిలును బట్టియే యుండుటకు సర్వవిధాల ప్రయత్నము చేయుదుము. అందువలన మీకేమైనా ప్రశ్నలుంటే దయచేసి మమ్మును సంప్రదించుటకు వెనుకాడవద్దు.

దేవుని రాజ్యము యొక్క విత్తనము దేవుని వాక్యమని మేము నమ్ముదుము (లూకా 8:11). మరియు సత్యము మనలను స్వతంత్రులనుగా చేయునని నమ్ముదుము (యోహాను 8:31, 32). సువార్త రక్షించుటకు దేవుని శక్తియైయున్నది (రోమా 1:16,17). ప్రజలు సహృదయముతో దేవుని వాక్యము నంగీకరించిన యెడల, దేవుడు తన కృపను బట్టి వారి పాపములను శుద్ధిచేసి, తన సంఘముతో చేర్చుకొనును (అపొ. కా. 2:37-47). రాజ్య విత్తనము క్రైస్తవులను మాత్రమే తయారు చేయును. మిగతా మొక్కలన్నియు పెరికి వేయబడును (మత్త 15:13). మేము మానవ మాత్రలమే గాని మా శాయశక్తులా దేవుని వాక్యాన్ని పాటించుటకు ప్రయత్నము చేయు మానవులము. క్రీస్తు సంఘమును దయచేసి నిశితముగా పరిశీలించమనవి.

*– గేరల్ ఫోర్‌హేండ్*



# క్రొత్త నిబంధన సంఘము


## (The New Testament Church)

- J.C. Choate

సంఘమును గూర్చి సత్యమును తెలిసికొన గోరిన యెడల మనము తప్పక క్రొత్త నిబంధనను సంప్రదించవలెను. అది ప్రవచనములలో చెప్పబడినను (యెషయా 2:2,3; దానియేలు 2:4). వాటి నెరవేర్పును గూర్చి తెలిసి కొనుటకు క్రీస్తుబోధనలలో మనము చూడవలెను.

సంఘమును గూర్చి మనుష్యుడు చెప్పిన వాటియందు మనకు ఆసక్తి లేదని గుర్తించుకొనవలెను. అయితే లేఖనములు ఏమి చెప్పుచున్నవో వాటియందే మనకు ఆసక్తి యున్నదని గ్రహించుదము. గనుక ఆరంభించుదము.

**1. క్రీస్తు సంఘమును నిర్మించెను.** "ఈ బండమీద నా సంఘమును కట్టుదును. పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవు" అని ఆయనే చెప్పెను (మత్తయి 16:18).



సంఘమును కట్టుదునని ఆయనే చెప్పెనని గ్రహించుము. గనుక అది ఆయనకే చెందును.

**2. సంఘము యెరూషలేములో ఆరంభించబడెను.** యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయన పేరట మారుమనస్సును, పాపక్షమాపణయు ప్రకటింపబడును. వారు పైనుండి శక్తి పొందువరకు యెరూషలేములో నిలిచి యుండుడి యని క్రీస్తు అపొస్తలులను ఆజ్ఞాపించెను (లూకా 24:46–48). ఇది ఎట్లు నెరవేరెనో అపొస్తలుల కార్యములు రెండవ అధ్యాయములో మనము చూడగలము.

**3. అది క్రీ.శ. 33వ సంవత్సరములో స్థాపించబడెను.** అది క్రీస్తు పునరుత్థానుడైన 50 దినముల తరువాత స్థాపించబడెను. అనగా ఆయన తిరిగి లేచిన తరువాత మొదటి పెంతెకోస్తు దినమున అది ఆరంభ మాయెను (అపొ.కా.2).

**4. అది దాని స్థాపకుడైన క్రీస్తు నామమును ధరించెను.** పౌలు రోమాలోని సంఘమునకొక పత్రిక వ్రాసినపుడు అనేక సంఘముల నుండి శుభవచనములను దానికి పంపుతూ "క్రీస్తు సంఘములు మీకు వందనములు చెప్పుచున్నవి"యని చెప్పెను (రోమా 16:16). 1 కొరింథీ 12:27లో అతడు క్రీస్తు సంఘమైన శరీరమును గూర్చి పలికెను. క్రీస్తే గనుక దానిని కట్టినయెడల సహజముగా అది క్రీస్తుకే చెందును. గనుక అది క్రీస్తు సంఘము అయిఉన్నది. అది మరింకొక సంఘమయిన యెడల క్రీస్తుకేలాగు చెందును?

**5. దాని సభ్యులు క్రైస్తవులు మాత్రమే. అపొ.కా.** 11:26లో మొట్టమొదట అంతియొకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి. ఇది దైవచిత్తానుసారముగా జరిగినదని మనకు తెలియును. ఏలయనగా క్రైస్తవుడను పేరునుబట్టియే మనము క్రీస్తును మహిమ పరచవలెనని పేతురు నుడివెను (1 పేతురు 4:16).

6. సంఘము కొరకు తన ప్రాణము పెట్టుట కిష్టపడునంతవరకు క్రీస్తు దానిని ప్రేమించెను. "పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తు కూడ సంఘమును ప్రేమించి దాని కొరకు తన్ను తాను అప్పగించుకొనెను" (ఎఫె 5:25–27).

**7. అది క్రీస్తు రక్తముచే కొనబడినది.** ఎఫెసులోనున్న సంఘ పెద్దలతో పౌలు ఇట్లనెను. "దేవుడు తన స్వరక్త మిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు. మీ మట్టుకు మిమ్మును గూర్చియు

జాగ్రత్తగా ఉండుడి" (అపో.కా. 20:28).

8. ఒకే ఒక్క సంఘమున్నది. దేవుని వాక్యము "శరీర మొక్కటే యనియు" (ఎఫెసీ 4:4). "ఆ శరీరము సంఘము" అనియు (ఎఫెసీ 4:4). "ఆ శరీరము సంఘము" అనియు (ఎఫెసీ 1:22, 23: కొల 1:18) చెప్పుచున్నది గనుక ఉన్న శరీరము ఒక్కటే అయితే, ఉన్న సంఘము ఒక్కటే.

9. క్రీస్తుదాని శిరస్సైయున్నాడు "సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు : ఆయనకు అన్నిటిలోను ప్రాముఖ్యము కలుగు నిమిత్తము ఆయన ఆదియై యుండి, మృతులలో నుండి లేచుటలో ఆది సంభూతుడాయెను" (కొలస్స 1:18). దీనిని ఆయన ఏ మానవునితోను పంచుకొనుటలేదు.

10. క్రీస్తే సంఘమునకు రక్షకుడై యున్నాడు. "క్రీస్తు సంఘమునకు శిరస్సై యున్న లాగున పురుషుడు భార్యకు శిరస్సై యున్నాడు. క్రీస్తే శరీరమునకు రక్షకుడై యున్నాడు" (ఎఫెసీ 5:23).

11. రక్షింపబడిన వారిని ప్రభువు తన సంఘముతో చేర్చును. ఒకడు రక్షించబడుటకు క్రీస్తును నమ్మి బాప్తిస్మము పొందవలెనని బైబిలు బోధించుచున్నది (మార్కు 16:16). ఈ విశ్వాస బాప్తిస్మముల ద్వారా ఒకడు క్రీస్తులోనికి, క్రీస్తు సంఘములోనికి ప్రవేశింపగలడని పౌలు చెప్పెను (గలతీ 3:26,27; 1 కొరింథీ 12:13). ఇంకొక మాటలో పెంతెకొస్తు దినమున సువార్తను విని, మారుమనస్సు పొంది తమ పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొంది రక్షింపబడిన ప్రతివారిని ప్రభువు తన సంఘముతో చేర్చెను (అపో.కా. 2:47).

**12. క్రీస్తు తన పెండ్లి కుమార్తెయైన సంఘము కొరకు మరల ఒకరోజు తిరిగి రాబోవు చున్నాడు.** అది కళంకమైనను ముడతయైనను అట్టిది మరిఏదైనను లేక పరిశుద్ధమైనదిగాను, మహిమ గల సంఘముగాను ఆయన తన యెదుట దాని నిలువ బెట్టుకొనవలెనని ఆయన ఆశించుచున్నాడు (ఎఫెసీ 5:27). ఆయనకొక పెండ్లికుమార్తె సంఘము ఉన్నదని, అది ఆయన నామమును ధరించునని మనము గుర్తుంచుకొనవలెను. సరిగదా ఆయన ఆ ఒక్కదాని కొరకే తిరిగి రాబోవు చున్నాడు.

నీవు క్రొత్త నిబంధనలో చదువు కొనదగు సంఘ సభ్యుడవా? లేని యెడల నీవు క్రీస్తు సంఘ సభ్యుడవని ఏలాగు చెప్పుకొనగలవు? ఈ సంగతుల నాలోచించి త్వరలో నీకు సమీపముగా నున్న క్రీస్తు సంఘమును దర్శించుము.

– *జె.సి. ఛోట్*

# సంఘ క్రమశిక్షణ ప్రయోజనము

## (The Purpose of Church Discipline)

- Maxie B. Boren

క్రమశిక్షణను పాటించవలసిన సందర్భము వస్తే సంఘము దానిని తప్పక పాటించాలి. పరిశుద్ధాత్మావేశము వలన అపో.పౌలు థెస్సలొనికయలో యున్న సంఘానికి ఇట్లు వ్రాసాడు : "సహోదరులారా, మా వలన పొందిన బోధన ప్రకారముకాక అక్రమముగా నడుచుకొను ప్రతిసహోదరుని యొద్ద నుండి తొలగిపోవలెనని మన ప్రభువైన యేసుక్రీస్తు పేరట మీకు ఆజ్ఞాపించు చున్నాము" (2 థెస్స 3:6).

అక్రమము అనగా క్రమపద్ధతి ప్రకారముగా నడువక పోవుట, దేవుని చిత్తాన్ని బట్టి నడువకపోవుటయని అర్థము. అపొస్తలుల కాలములో కొరింధు సంఘములో అక్రమముగా నడుచుకొన్నవారి ఉదాహరణ ఒకటి మనకున్నది. అక్కడ ఒక సహోదరుడు తన తండ్రి భార్యతో అక్రమలైంగిక సంబంధము కలిగి జీవించుచుండెను. అక్కడ సంఘము అతనిపై చర్య తీసికొనలేదు. గాని అపో.పౌలు వారికొక పత్రిక వ్రాసి క్రీస్తు యొక్క అధికారము చొప్పున ఆ మనుష్యునిపై క్రమశిక్షణ చర్యను గైకొనవలెనని హెచ్చరించెను. అతని ఆత్మరక్షించబడునట్లు అతనిపై క్రమశిక్షణ చర్య అవసరమని అతడు హెచ్చరించాడు (I కొరింధీ 5:5).

సంఘ క్రమశిక్షణ యొక్క ఖచ్చితమైన ఉద్దేశ్యము యిది; పాపములో యున్నవాని ఆత్మను రక్షించుటే (యాకోబు 5:19,20).

రెండవది, సంఘ క్షేమాభివృద్ధి కొరకు క్రమశిక్షణ పాటించాలి. అననీయ, సప్పీరాలపై క్రమశిక్షణ అలవరచినప్పుడు "సంఘ మంతటికిని మిగుల భయము కలిగెను" (అపో.కా. 5:1-11). దేవుని బయల్పాటుననుసరించి సంఘము ఎల్లవేళలా పవిత్రముగా యుండాలని, అక్రమ ప్రవర్తన, అబద్ధబోధలు (రోమా 16:17), భేదములు కలిగించు ఆత్మ మొదలైనవి (తీతు 3:10) సహించబడవని సహోదరులు తెలిసికోవాలి.

తప్పులో యున్నవారిని సరిజేయుటకు ప్రేమతో చేసిన ప్రయత్నములన్నియు విఫలమైతే సంఘపెద్దలు, సంఘము కూడ I కొరింధీ 5:9-13లోను, 2 థెస్స 3:14-15లోను పరిశుద్ధాత్ముడు యిచ్చిన హెచ్చరికల ననుసరించి అక్రమ ప్రవర్తనులపై క్రమశిక్షణ చర్యను గైకొనుట అత్యవసరము.

- మేక్సీ బోరెన్

# పెద్దలు పరిచారకులుగా స్త్రీలు?

## (Women as Elders and Deacons?)

- Jimmy Jividen



నేటి దినాల్లో స్త్రీయొక్క పాత్ర మారుచున్నది. ఆమె పని యింటికే పరిమితము చేయబడుట లేదు. ఆమె వ్యాపారములోను, విద్యలోను, ప్రభుత్వములోను కూడా స్థానమును సంపాదించుకొన్నది. సంఘములో ఆమె ఒక

పెద్దగా, పరిచారకురాలుగా ఎందుకు వుండకూడదు?

పెద్దలకు పరిచారకులకు వుండవలసిన అర్హతలను క్రొత్త నిబంధన I తిమోతి 3లో ఇచ్చియున్నది. పెద్దగా గాని పరిచారకునిగా గాని యుండగోరువాడు "ఏకపత్నీ పురుషుడై యుండాలని" అక్కడ చెప్పబడి యున్నది. అందువలన ఆ నాయకత్వ స్థానమునకు అవివాహిత పురుషులు, మరి ముఖ్యముగా స్త్రీలు అనర్హులు. రోమా 16:1లో ఫీబె పరిచారకురాలని చెప్పబడింది, నిజమే. అది సాధారణముగా వాడబడే పదము. క్రొత్త నిబంధన కాలములో అది ప్రభుత్వాధికారులకును బానిసలకును సాధారణంగా వాడబడేది. గాని I తిమోతి 3లో అయితే "పరిచారకుడు" అనుపదము ప్రత్యేకముగా వాడబడినది. అందువలన ఈ ప్రత్యేక భావమును బట్టి పురుషులు పరిచారకులు.

ఆదిలో దేవుడు స్త్రీని మానవుని నుండి మానవుని కొరకు చేసారు (I కొరింథీ 11:8,9). స్త్రీలు సంఘములో మౌనముగా యుండాలని లేఖనములు బోధించుచున్నవి (I కొరి 14:34). అయితే అది మొదటి శతాబ్దములో యున్న సాంస్కృతిక పద్ధతియేయని చెబుతు దేవుని ఆజ్ఞను ఉల్లంఘించుటకు చేయు ప్రయత్నములను బట్టి ఒకడు తన కిష్టమైన సంగతులను సంఘములో ప్రవేశపెట్టుట సంకల్పించుట లేఖన విరుద్ధము.

స్త్రీకి దేవుడు ఈ లోకములో అత్యున్నత నాయకత్వ స్థానము ననుగ్రహించియున్నారు. I తిమోతి 5:14లో ఆమెను గృహ పాలకురాలని క్రొత్త నిబంధన చెప్పుచున్నది. గృహ పాలకురాలైన స్త్రీ, తల్లియై మహిమగల నాయకత్వ పాత్రను కలిగియున్నది.

క్రీస్తు రాజ్యమైన సంఘములో గొప్ప కొరకు ఎవనికీ బిరుదులక్కరలేదు. "మీలో ఎవడు గొప్పవాడై యుండగోరునో వాడు మీ పరిచారకుడై యుండవలెను; మీలో ఎవడు ముఖ్యుడై యుండగోరునో వాడు మీ దాసుడై యుండవలెను" అని యేసు బోధించారు (మత్తయి 20:26-27).


యేసు ఏ విధమైన మత సంబంధ స్థానమును కలిగియుండలేదు. ఆయన శాస్త్రి, పెద్ద, యాజకుడు అని పిలువబడలేదు. గాని ఈ లోకములో ఉద్భవించిన వారందరికంటె ఆయన ప్రభావము ఈ లోకములో ఎక్కువయున్నది. స్త్రీ గాని, పురుషుడుగాని ఆయన అనుమతినియ్యని నాయకత్వ స్థానములో యుండుటకు ఎందుకు కోరుకోవాలి?

*- జిమ్మీ జివిడెన్*

# అన్నిటికంటె అందమైన ఫలము

## (The Most Beautiful Fruit)

- Francis Parr



ఆదికాండము 1:22లో దేవుడు ఆకాశపక్షులకును మిగతా జంతువులకును, "మీరు ఫలించి అభివృద్ధి పొందుడి"యని ఆశీర్వదించారు. ఏదైనా 'ఫలమును' గూర్చి మనం చెప్పేసరికి వెంటనే మనకు అందంగా, చక్కటి రంగు రసము కలిగిన పండ్లు గుర్తుకు వస్తాయి. పండ్ల రుచులను మనం ఆయా శీతల పానీయములలోను, తీపి వస్తువులలోను, ఔషధాల్లోను వాడుచున్నాము. ఆయా పండ్లరంగులను మనం మన యిండ్లలో వేయించుకొంటాము.

పురాతన గ్రీసు దేశములో అందరికంటే అందముగా యున్న స్త్రీకి ఒక బంగారు ఏపిల్‌ను బహుమతిగా యిచ్చేవారు. ఒక సందర్భములో అది లంచముగా వాడబడింది.

ఏదెనువనంలో ఒక పండువలన

మానవజాతి చరిత్ర అంతామార్చ వేయబడింది. ఆ తోటలో యున్న ప్రతిచెట్టు యొక్క పండును తినడానికి దేవుడు ఆదాము హవ్వలకు అనుమతి యిచ్చెను. గాని వారు మంచి చెడ్డల తెలివినిచ్చు చెట్టు పండ్లను తినరాదు. సాతానుడు హవ్వను శోధించగా, ఆమె ఆ ఫలమును తినెను. తద్వారా లోకములోనికి పాపము ప్రవేశించెను.

బైబిలు కాలమంతటిలోను పండ్లు ప్రాముఖ్యమైన ఆహారము. మోషే కానాను దేశమునకు వేగులవారిని పంపినప్పుడు, వారు అక్కడనుండి ద్రాక్షపండ్ల గెలలను, దానిమ్మ పండ్లను, అంజూరపు పండ్లను తెచ్చిరి. అక్కడ ద్రాక్షగెలలను ఇద్దరు మోయవలసివచ్చెను. అవి అంత పెద్దవి. "అది పాలు తేనెలు ప్రవహించు దేశమే; దాని పండ్లు ఇవి"యని వారు మోషేకు వాటిని చూపించిరి (సంఖ్యా 13:27). I సమూయేలు 25:18లో అబీగయీలు నూరు ద్రాక్షగెలలను రెండువందల అంజూరపు అడలను మిగతా ఆహార పదార్థములను దావీదుకును అతనితో యున్న యోధులకును సమర్పించింది.

న్యాయాధిపతులు 9:7-15లో అంజూరపు చెట్టు, ద్రాక్షతీగలు ఉపమానార్థముగా వినియోగింపబడెను. అబీమెలెకు అక్రమముగా రాజు అవుటకు చేయు ప్రయత్నములను గూర్చి యోతాము చెప్పిన ఉమానములో ఈ చెట్లు మిగతా వాటితో సంభాషించినట్లు చెప్పబడెను. మత్తయి 21:19లో యేసు ఒక అంజూరపు చెట్టును ఉపమానరీతిగా మాట్లాడెను. "సమయోచితముగా పలుకబడిన మాట చిత్రమైన వెండి పళ్లెములో నుంచబడిన బంగారు పండ్ల వంటిదియని" జ్ఞానియైన సోలొమోనుచెప్పెను (సామె 25:11).

"పురాతన ఒలీవ పండు అతిశ్రేష్టమైన ఫలము; అది తాజాపండుగా గాని, దాని నూనెగాగాని ప్రతి భోజనములోను అది వినియోగించబడేది. అది ఆహార పదార్థములలో ముఖ్యమైనది"యని హార్పర్ బైబిలు డిక్షనరీ చెప్పుచున్నది. ఒలీవచెట్టు నిత్యము పచ్చదనము కలిగియుండి, చిరకాలము బ్రదుకును, కొండదరిలో మొలుస్తు గట్టిమ్రానుగా తయారయ్యేది. అది సంతానాభివృద్ధికి (కీర్తన 128:3) అందానికి (యిర్మియా 11:16) దేవుని ఆశీర్వాదానికి (ద్వితీ 7:13) మరియు శాంతికి చిహ్నాము (ఆదికా. 8:11).

యేసు జీవితంలో పండ్లు ప్రాముఖ్యత వహించాయి. అంజూరపు పండ్లను గూర్చిన పాఠమునేగాక ద్రాక్షరసమును ఆయన తన స్వంత రక్తానికి సాదృశ్యముగా వినియోగించారు.

మానవ జీవిత ఫలాన్ని గూర్చి ఆలోచించునప్పుడది అతని పనికి, కృషికి సంభవించిన ఫలితం అని మనం

చెప్పుకోవచ్చును. మనం చెప్పుకొనుచున్న పండ్లేగాక ఆహార భోజనములగు ధాన్యములు, పప్పుదినుసులు, ఆకుకూరలు, కాయగూరలు, విత్తనములు కూడా యున్నవి. బిడ్డలు "గర్భఫలములని" చెప్పబడింది. సామెతలు 12:14 ప్రకారము ఒకని మాటలు అతని నోటిఫలము అని గ్రహించుకోవచ్చును. గుణవతియైన భార్యయొక్క కృషివలన మంచి ఫలములు లభించును (సామె 31:16), రక్షింపబడిన ఆత్మలు నిత్యజీవార్థమైన ఫలమని యోహాను 4:36లో చెప్పబడినది. ఒకని క్రియవలన అతనికి తగిన ప్రతిఫలము లభించునని యిర్మీయా 17:10 చెప్పుచున్నది.

యోహాను 15:2లో యేసు మరల ఫలమునే ఉదాహరణగా వినియోగించారు. ఆయన క్రైస్తవులను ద్రాక్షతీగలగా వర్ణించారు. మన ఫలములవలన మనం గుర్తింపబడుదుము (మత్త 12:33).

క్రైస్తవులు ఫలించవలసిన ఫలములేవి? ఫిలిప్పీ 1:9-11లో పౌలు వాటిని గూర్చి వివరించాడు. ప్రేమ, తెలివి, వివేచనలో మనం ఎదగాలి. యేసుక్రీస్తు వలననైన నీతి ఫలములతో నిండుకొనిన వారైయుండాలి.

ఏపిల్ లాంటి ఏ పండుకైనను కొన్ని భాగములుంటాయి. పై తొక్క, గుంజు, విత్తనము మొ॥నవి. ప్రతి విత్తనములోను క్రొత్త చెట్టను మొలిపించే జీవ కణములుంటాయి.

పౌలు గలతీ 5:22లో "ఆత్మఫలమేమనగా ప్రేమ, సంతోషము సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము, ఇట్టి వాటికి విరోధమైన నియమమేదియు లేదు" అని చెప్పాడు. ఆత్మఫలము అని ఏకవచనాన్నే పౌలు వాడాడు. పైన చెప్పిన వన్నియు వేర్వేరు ఆత్మఫలములు కావు. అవన్నియు ఒకే ఫలములోని వివిధ భాగములు.

ఎఫెసీ 5:9-10లో పౌలు, "వెలుగు ఫలము సమస్త విధములైన మంచితనము, నీతి, సత్యమనువాటిలో కనబడుచున్నదని" చెప్పాడు. పౌలు కంటే వందల సంవత్సరాల పూర్వము యెషయా ఇట్లు చెప్పాడు : "నీతి సమాధానమును కలుగజేయును. నీతివలన నిత్యమును నెమ్మది, నిబ్బరము కలుగును" (యెషయా 32:17).

ప్రతీఫలము వేరొక జాతిఫలముకంటె వేరైనది. అట్లే క్రైస్తవుడు కూడాను ప్రత్యేకుడు. నిత్యజీవము కొరకు అనుదినము చలిస్తుండగా మనం ఫలించే ఫలాలలో కొన్ని మరకలు, అపరిపక్వత కన్పడును. ఆత్మఫలమును గూర్చిన అన్ని అంశముల లోను అభివృద్ధిజెందడానికి మనం ప్రయత్నించాలి. మనం ఫలించదగిన అతి మనోహర ఫలం అదే!

- ఫ్రాన్సెస్ పార్

# చిరునవ్వు
## (A Smile)

- Delmar Elam

క్రైస్తవుని ముఖముపై చిరునవ్వు ఎంత విలువైనదో! చిరునవ్వు యొక్క విలువ మనం ఎరిగియుంటే, దాన్ని ఎక్కువ ప్రదర్శిస్తాము.

గతవారం ఒక యువకుని ముఖం చూసాను. నా మనసు బాధపడింది. అతని ముఖంలో చిరునవ్వు లేదు. సరిగదా తిరుగుబాటు, ద్వేషము, ఆగ్రహము ఆ ముఖంలో చెక్కినట్లగుపడింది. ఒకని ముఖం మీదయున్న నవ్వు అతని హృదయంలో యున్నదాన్ని గూర్చి బోలెడంత చెబుతాది. చిరునవ్వుకు యేమీ ఖర్చువదుగాని అది ఇచ్చేది ఎంతో ఎక్కువ. యిచ్చేవానికి కొదువ యేమీవుండదు. గాని దాన్ని పుచ్చుకొనేవాడు ధన్యుడు. నవ్వులేకుండా జీవించే ధనవంతుడెవరులేరు. దరిద్రుడెవడు దాన్ని ఇయ్యకుండా ధనవంతుడు కాజాలడు. నవ్వు గృహంలో సంతోషాన్ని కలుగజేస్తుంది. వ్యాపారంలో పరపతిని సంపాదిస్తాది. అది నిరుత్సాహపరులకు విరుగుడు, విచారవదనుల కది సూర్యుని కిరణాలు, శ్రమలకు ప్రకృతి యొక్క ప్రత్యేక విరుగుడు. దాన్ని అడగలేము, అప్పుతెచ్చుకోలేము, దొంగిలించలేముకూడ. ఏలయనగా దాన్ని యితరులకిచ్చేవరకు అది విలువలేనిది, కొందరు చిరునవ్వు ప్రదర్శించలేనంతగా అలసియుంటారు. అట్టివారికి నీ చిరునవ్వు యివ్వు. ముఖ్యంగా యేమీలేనివాడు చిరునవ్వు కంటే ఎక్కువ యేమీ ఇయ్యలేడు.

జ్ఞానియైనవాడిట్లు వ్రాసాడు : "సంతోష హృదయము ముఖమునకు తేట నిచ్చును. మనో దుఃఖమువలన ఆత్మ నలిగిపోవును" (సామె 15:13). మన దిన దినానుభవమును బట్టి యిది యదార్థము కాదా? స్నేహ భావముతో కూడిన చిరునవ్వు, ఆనంద వదనమును, సంతోషభరిత హృదయాన్ని సూచిస్తాయి.

"సంతోష హృదయానికి నిత్యము విందుకలుగునని" సోలొమోను చెప్పాడు (సామె 15:15). మానవ జాతి ఎల్లవేళలా సంతోషానందములను వెదుకుతారు, గాని అనేక సందర్భాల్లో వారు దానిని కనుగొనరు. కాని స్థావరాల్లో ప్రజలు దాన్ని వెదుకుచు యుంటారు.

క్రీస్తునందు మనకు "ఆనందించుడి, మరల చెప్పుదును ఆనందించుడి" యని

చెప్పబడినది (ఫిలిప్పీ 4:4). తన కుమారుని అంగీకరించువాడు ఎల్లప్పుడు సంతోషంగా యుండాలని దేవుడు కోరుచున్నారు. ఉత్కృష్ట మార్గమందు పయనించువానికి శాంతి సమాధానములు లభించును. "అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తువలన మీ హృదయములకును మీ తలంపులకును కావలియుండును" (ఫిలిప్పీ 4:7). మన హృదయాల్లోయున్న దేవుని సమాధానము మన ముఖాలపై చిరునవ్వు కలుగజేయును.

ఫిలిప్పీ 4:8లో పౌలు ఇట్లు చెప్పాడు: ''వెంట్టకు సహోదరులారా, యే యోగ్యతయైనను మెప్పైనను ఉండిన యెడల ఏవి సత్యమైనవో ఏవి మాన్యమైనవో ఏవిన్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో వాటిమీద ధ్యానముంచుకొనుడి". ఈ సంగతులు మన మనస్సులోయుంటే చిరునవ్వుతో ఉండక యుండలేము!

– దేమర్ ఈలమ్



## LIGHT MY LIGHT

*Thank You, Lord, for*
*Hope, which lightens*
*Every step in my path.*

*Light of the world;*
*Open my heart,*
*Renew my vows,*
*Direct my life.*

*I am Your*
*Servant.*

*My light shines.*
*You are my Salvation.*

*Lift me, I pray,*
*Into service of*
*Giving love;*
*Heavenly Father,*
*Thank You for Your*
*light.*

- Vida B.Howard Cole

# మీరు ప్రార్థించునప్పుడు
## (When You Pray)

- Bill McFarland

యేసు యొక్క శిష్యులలో ఒకడు "ప్రభువా మాకు ప్రార్థించుట నేర్పుమని" ఆయన నడిగాడు (లూకా 11:1). ప్రార్థించుట అవసరమని అతడెరుగును గనుక ప్రార్థింపగోరాడు. ప్రార్థించుటకు ప్రయత్నించినను సంతృప్తి జెందక సరిగా ప్రార్థించుట ఎట్లో తెలిసికొనగోరాడు.

ఈ శిష్యునివలె మనలో చాలామంది యున్నాము. అనేక యిబ్బందులలోను ఇక్కట్లులోను సతమతమవు చున్నందున సరిగా ప్రార్థించలేకపోవుచున్నాము. మనమేం చేయాలి?

### 1. ప్రత్యేకముగా ప్రార్థించాలి :

ప్రాన్థనలో లేనిపోని సాధారణ సంగతులను వల్లించవద్దు. లూకా 11:2-4లో యేసు మనకు కావలసిన వాటిని గూర్చి నేరుగా ప్రార్థించుమని నేర్పారు.

### 2. యదార్థహృదయం కలిగియుండాలి.

యదార్థమైన ప్రార్థన సింపుల్‌గా యుంటాది. దైనందిన అవసరాలతో నిండి యుంటాది. ప్రార్థించేటప్పుడు అసహాజమైన గొంతుతోను, పదజాలములతోను ప్రార్థించ నవసరం లేదు.

### 3. నిస్వార్థముగా ప్రార్థించాలి :

ఒకడు తన స్వంత భోగభాగ్యాల కొరకే ప్రార్థించుచున్న యెడల అతని ప్రార్థన వ్యర్థము (యాకోబు 4:3). నీ విజ్ఞాపన స్తుతి, కృతజ్ఞత, విన్నపములతో సమతూగాలి. ఇవ్విధముగా యున్న ప్రార్థన నిన్ను తండ్రి చిత్తము దరికి జేరుస్తాది.

### 4. ఆత్రుతతో ప్రార్థించాలి :

నీ హృదయాన్ని దేవుని యొద్ద వలకబోయి. నీకు అతి ప్రాముఖ్యమైన సంగతులను విన్నవించు, అడుగు, తట్టు, వెదుకు (లూకా 11:9,10).

### 5. నిబ్బరము కలిగియుండాలి :

ఏమియు సందేహింపక విశ్వాసముతో అడుగు (యాకోబు 1:6). నీకేది శ్రేష్టమో దానినే పరలోక తండ్రి దయచేయుననే ధైర్యము కలిగి యుండు (I యోహాను 5:14, 15).


మన ప్రభువు ప్రార్థనాపరులు, మనం కూడా ప్రార్థన పరులుగా యుండాలి. మనము విసుగక నిత్యము ప్రార్థించాలి (లూకా 18:1).

*- బిల్ మెక్‌ఫార్లండ్*

# ఆయన ప్రశస్త వాగ్దానములు

## (His Precious Promises)

- Jeril Cline



శీతాకాలమవగానే వేసవిఎట్లు వచ్చునో మన విశ్వాస పరీక్షల కాలమవగానే సమృద్ధియైన జీవము కలగుననే దేవుని ప్రశస్త వాగ్దానములు మనకున్నవి, ఈ పరీక్షల వలన దేవుని ఆంతర్యములో మన మేలు, విశ్వాసములో బలము ప్రవర్తనలో అభివృద్ధి ఇమిడియున్నవి.

శ్రమలు పట్టుదలకు, పట్టుదల ఓరిమికి, ఓరిమి సత్ప్రవర్తనకు నడిపించును. ఓర్పు నిరీక్షణకు నడిపించును గాని నిస్పృహకు కాదు. "ఎందుకనగా మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మనహృదయములలో కుమ్మరింపబడి యున్నది" (రోమా 5:3-5). నిజానికి "ఆ మహిమ గుణాతిశయములను బట్టి ఆయన మనకు అమూల్యములను అత్యధికములునైన వాగ్దానములను అనుగ్రహించి యున్నాడు". ఈ వాగ్దానముల మూలముగా మనము దేవస్వభావము నందు పాలివారగునట్లు వాటిని అనుగ్రహించెను (2 పేతురు 1:4). గనుక మనము శోధనను సహింతుము. శోధనలలో జయించిన యెడల ప్రభువు తన్ను ప్రేమించువారికి వాగ్దానము చేసిన జీవకిరీటము పొందుదుము (యాకోబు 1:12).


ప్రభువు మనలను శిక్షించిన యెడల, తద్వారా మనం ఆయనకు చెందిన వారమని గుర్తించుదురు. ప్రభువు తాను ప్రేమించువారిని శిక్షించును (హెబ్రీ 12:8-9). అంతే కాదు ఆయనమన మేలు కొరకే మనలను దండించును. ప్రస్తుతము క్రమశిక్షణ దుఃఖకరముగానే యుండును గాని దానియందు అభ్యాసము కలిగిన వారికి అది నీతియను సమాధానకరమైన ఫలమిచ్చును (హెబ్రీ 12:11). అందువలన మనము నమ్మకమైన సృష్టికర్తకు మనలను అప్పగించుకొందము (I పేతురు 4:19).

అయినను మనము సహింపగలిగిన దానికంటె ఎక్కువగా ఆయన మనలను

శోధింపబడనీయడు. సరిగదా శోధనను తప్పించుకొను మార్గమును కూడ ఆయన మనకు తెలియజేయుననే అమూల్యమైన వాగ్దానము మనకున్నది (I కొరి 10:13).

అందువలన మనం ఆయనయందును ఆయన వాగ్దానముల యందును నిలిచి యుందము. ఆయన వాక్యమునందు నిలిచి యుంటే ఆయన ప్రేమ యందునిలిచి యుందుము (యోహాను 15:10).

ఆయనకు వేరుగా యుండి మనమేమియు చేయలేమని ఎరుగుదుము (యోహాను 15:5). నిజానికి ఆయన



లేకుండా యేమీ కలుగదు (యోహాను 1:3). మనము నమ్మిన వాని ఎరుగుదుము గనుక సిగ్గుపడము. ఆయనకు అప్పగించిన దానిని రాబోవుచున్న దినము వరకు ఆయన కాపాడగలడని రూఢిగా నమ్ముచున్నాము (2 తిమోతి 1:2).

- జెరిల్ క్లయిన్

# If I Thought...


*If I thought that a word of mine*
*Perhaps unkind and untrue,*
*Would leave its trace on a loved one's face,*
*I'd never speak it -*
*Would you?*
*If I thought that a smile of mine*
*Might linger the whole day through*
*And lighten some heart with a heavier part,*
*I'd not withhold it-*
*Would you?*

- Anonymous

# ప్రకృతి నుండి పాఠములు

## (Lessons from Nature)

- Philip Sherwood



దేవుడు ఈ విశ్వాన్ని, దానిలోని సమస్తమును చేసిన తరువాత అదంతయు మంచిగా యున్నట్లు ప్రకటించెను (ఆది కా 1:31). ప్రతి జీవరాశి తన తన జాతి ప్రకారము అభివృద్ధి జెందునట్లు చేయబడెను. నిజంగా అదంతయు మంచిగాయున్నట్లు దేవుడు చూచెను. దీనియంతటి పైనను మానవునికి అధికారమను గ్రహించబడెను (ఆది కా 1:28-30).

సృష్టి నుండి మనం యేమి నేర్చుకొనగలము? మొదటిది విశ్రాంతి. ఏడవదినమున దేవుడు తాను చేసిన పని యంతటి నుండి విశ్రమించెను (ఆదికా. 2:1-3). ఈ మాదిరిని దేవుడు మానవునికి, సాదుచేయబడిన జంతువులకు నియమించెను (నిర్గమ 23:12). మానవుడు తన పనినుండి విశ్రాంతి గైకొనుట అవునరమని దేవుడెరుగును. ప్రతి ఏడవ సంవత్సరమున భూమికి కూడా విశ్రాంతి ఇయ్యబడవలెను. ఈ విశ్రాంతి శరీరాత్మలు ఉత్తేజింప జేయబడుటకు అవుసరము.

తరుచు మనం దేవుని కొరకు కష్టించి పనిచేస్తుయుంటాము. మనం నీటికాలువల యోరను నాటబడిన చెట్టువలె యుండాలి. దాని ఆకువాడబారదు, నిరంతరం ఫలముల నిస్తాది (కీర్తన 1:2,3). మనం ప్రకృతినుండి నేర్చుకో దగిన మరియొక పాఠం యిది. మనం నిజంగా అభివృద్ధి జెందాలంటే ఆత్మీయు జలమును సేవించాలి. అదే లేఖనములు, ఏకాంత ప్రార్థన జీవితం.

తండ్రియైన దేవునితో ఏకాంతముగా గడిపే సమయము యొక్క విలువను యేసు ఎరుగును. మన జీవితంలో సరియైన నిర్ణయాలు గైకొనుటకుపయోగించే సమయం అది (లూకా 6:12; మత్త 14:13-21, 23; 17:1; మార్కు 6:30-32; లూకా 21:37). యేసు గెత్సెమనే వనంలో గొప్ప శోధనను ఎదుర్కొనకముందు, ఆయన తన తండ్రితో ఏకాంత నమయుమును గడుపుటకు ఎంచుకొన్నారు (లూకా 22:39-46).

ప్రకృతినుండి మనం నేర్చుకోదగిన మరియొక పాఠం – కొమ్మలు నరికి శుభ్రము చేయుటలో యున్నది (యోహాను 15:1–8). ప్రకృతిలో ఎండిపోయిన, మృతమైన, నిష్ఫలమైన కొమ్మలు నరికితీసి వేయబడును. అందువలన మంచి ఫలములు, పుష్పములు కనబడును. అదేరీతిగా పనికిమాలిన, నిష్ఫలమైన పాపము మన జీవితం నుండి నరికివేయబడాలి. అప్పుడు మనం మంచి ఫలములు ఫలిస్తాము. ఫలింపని తీగె, లేక కొమ్మ నరికివేయబడి అగ్నిలో కాల్చివేయ బడును. దేవునినుండి వేరుచేయబడి నిత్యము శిక్ష అనుభవించుటకంటే, ఇప్పుడే ఆయన క్రమశిక్షణను మనం ఎదుర్కొనుట మేలు (హెబ్రీ 12:5–11). మనలను సులువుగా చిక్కుల బెట్టు పాపమును విడిచిపెట్టి మన యెదుట ఉంచబడిన పందెములో విజయం సాధించువరకు పరుగెత్తాలి (హెబ్రీ 12:1–2).

మనం చింతించనవుసరం లేదనే పాఠాన్ని ప్రకృతి నుండి మనము నేర్చుకోవచ్చును. మత్తయి 6:25–34లో దేవుడు ఆకాశపక్షులను, జంతువులను పోషించుచున్నాడని – మనం గ్రహించుకోవచ్చును. మనం వాటికంటే శ్రేష్టులము గనుక ఆయన మనలను పోషించును. చింతించుట వలన మనం శాంతిని కోల్పోవుదుము, దానివలన మన ఎత్తు యేమీ పెరగదు. దేవుని కృప చొప్పున సొలొమోను రాజుకంటే అందముగా అడవి పువ్వులు పెరుగుతాయి. ఈ లోకసంగతులు క్షణకాలమేయుంటాయి. ఆయన రాజ్యమును నీతిని మనం వెదకిన యెడల అన్నీ దేవుడే సమకూరుస్తారు.

సామెతలు 6:6–11లో మనం చీమలను గమనించాలని చెప్పబడినది. అవి ఎల్లప్పుడు తమకొరకు ఆహారాన్ని సిద్ధపరచుకొనుచు పనిచేస్తుయుంటాయి. మనం కూడ మంచి పనులు చేస్తు యుండాలి. దేవుడు మనకు యేమిలేమి కలుగకుండ చూస్తారు. మన జీవితంలో యున్న చెత్తను తీసివేసి ఆశీర్వాదకారణమైన సంగతులను అలవరుచుకోవాలి.

కోడి, తన పిల్లలనెట్లు పెంచుతాదో గమనించు, ఆహారమునెట్లు సమకూర్చు కోవాలో అది వాటికి నేర్పును. అపాయము కలిగే సూచనలుంటే తన రెక్కల క్రింద కోడి తన పిల్లలను సమకూర్చుకొనును. యెరూషలేము పట్టణమును గూర్చి యేసు కూడ అట్లే తలంచెను. కోడివలె మనం ఒకరినొకరు కాపాడుకోవాలి. ఆత్మీయాహారముతో పోషించుకోవాలి. దేవుడు మనకు ఆయాహారాన్ని యిచ్చారు. దాన్ని మనం సేవించాలి. అవును ప్రకృతినుండి మనం అనేక పాఠాలు నేర్చుకోవచ్చును. ప్రతి రోజు నీ చుట్టూయున్న ప్రకృతిని పరికించు, నేర్చుకొని దీవించబడు.

– ఫిలిప్ షేర్‌వుడ్

# మంచి భర్త
## (A Good Husband)

- Don Hatch

భర్త మంచివాడైతే భార్యకు ఎంతో మేలు. నీతిగల భర్తను గూర్చి ఈ వ్యాసములో తెలిసికొనబోవుచున్నాము. ప్రవర్తనలో చులకనగా యున్నవాడు వైవాహిక జీవితంలో సద్గుణమును ప్రదర్శించలేడు. అవినీతి, అక్రమము, పశుప్రాయముగల భర్త అయితే అతని సంసారము ఒడుదుడుకులతో నిండి యుండును. అట్లుగాక పురుషుడు నీతిని పరిశుద్ధతను, పవిత్రతను, భక్తిని కాంక్షించు వాడైతే అతని సంసార జీవితం సంతోషభరిత మగును. తమ బాధ్యతను విస్మరించు పురుషులు తమ గృహములో అరాచకమును కనుగొందురు. గృహ వాతావరణమును చక్క బరచుటలో భర్తయొక్క పాత్ర ప్రాముఖ్యము.

భర్తలుగాను, తండ్రులు గానుండు పురుషులకు దేవుడు తన వాక్యములో హెచ్చరికలిచ్చారు. తండ్రిగా నుండుట అంటే సంతానోత్పత్తి కొరకు మాత్రమే కాదు. అతడు నిర్వర్తింప వలసిన బాధ్యతలున్నవి. పురుషుడు తన గృమమునకు శిరస్సు (ఎఫెసీ 5:23; 6:1-5). భార్య యెడల, పిల్లలయెడల అతడు ప్రదర్శించు ప్రేమవలన గృహములో ఐక్యత యుండును (కొలస్స 3:18; I కొరింధీ 7). తన పవిత్ర జీవితమువలన అతడు తన భార్యను గృహమును సన్మానించును (I కొరింధీ 7:2). తమ కుటుంబ సంరక్షణార్థము కృషి చేయు పురుషులు కుమారులకు తమ బాధ్యతలను, కుమార్తెలకు తమ భర్తలకుండ వలసిన మాదిరిని ప్రతిష్ఠించుదురు (I తిమో 5:8). పిల్లలకు గృహంలో తగిన శిక్షణ ఇయ్యబడతాది (ఎఫెసీ 6:4). శ్రేష్ఠమైన విలువలు వారునేర్చుకొంటారు. అట్లుగాక వారు దుష్టసాంగత్యమునకులోనైతే వారి మంచినడవడి పాడవును (I కొరింధీ 15:33).

మంచి భర్తగా యుండుటకు దిగువ కొన్ని సలహాలు ఇయ్యబడినవి :

1. భార్య భాగస్థురాలేగాని, ఆస్థికాదని గుర్తుంచుకోవాలి.
2. భార్యయే సంపాదించాలనే కాంక్ష ఉండకూడదు.
3. నీ పనులు ఆమెపనులు కాదనుకోవద్దు.
4. నీ భార్య ప్రేమను ఎట్లుపొందావో దానిని

చివరివరకు అట్లే కాపాడుకోవాలి.

5. నీ గృహాభివృద్ధి కొరకు పాటుపడాలి. యిల్లు వేరు గృహంవేరు.

6. క్రమశిక్షణ అనునది భార్యాభర్తల సహకారముతో కూడినది.

7. భర్త సంతోషముపై యింటివాతావరణము ఆధారపడి యుండును.

8. నీ సమక్షములో నీ భార్యను విమర్శించుటకు ఎన్నడు తావీయవద్దు.

9. భార్యను చులకనగా చూడవద్దు.

10. నీ గృహమును పరిశుద్ధముగా యుంచుటకు జ్ఞాపక ముంచుకొనుము.

భర్త తన గృహ విషయాల్లో చూపించు వ్యక్తిగత శ్రద్ధ ఎన్నడు వ్యర్థము కాదు. సహవాసము, ప్రేమ, అనురాగము, ఆప్యాయత, నిష్కాపట్యము, భక్తి అను గుణములు ప్రదర్శించాలి. సణుగుకొనకుండా యితరుల భారములను మోయుటలో క్రీస్తు యొక్క నియమమును నెరవేర్చాలి (గలతీ 6:1-5). వేరొకనివలె నేనును మంచివాడనే అని పొల్చుకోవద్దు. "క్రీస్తుయేసు నందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానము పొంద వలెనని గురియొద్దకే పరుగెత్తుచున్నానని" పౌలువలె భావించు (ఫిలిప్పీ 3:14).

– డాన్ హేచ్

## A lesson from the Spider


I looked outside my window
pane
And saw suspended there,
A spider spinning his own
web
Securely in mid-air

I thought that in this life we,
too,
Are spinning when we speak
With words of christian
kindness,
Concern for those we seek.

The cares of life entangle us
In webs we often spin
With every good intention
To overcome our sin.

Why con't we spin with
confidence
As spiders do in space,
And build our trust in Jesus
Christ
For His amazing grace?

- Shirl White



# అమ్మ అనగా...
## (What is a Mother?)

మనకు ఈ లోకంలో ఏమీ లేకపోయినా, అమ్మ మాత్రం అత్యవుసరం. తండ్రిగారు ఆమెను ప్రేమిస్తారు, కుమార్తెలు ఆమెను అనుకరిస్తారు, కుమారులు ఆమెను ఓర్చుకుంటారు. ఇంటింటా సరుకులు అమ్మేవారు ఆమెవలన బ్రతుకుతారు, మనుమలు ఆమెను ఆరాధిస్తారు.

ఆమె పంచదారకంటే తీపి, నిమ్మరసం కంటే పులుపు. రెండు నిముషాల్లో ఏడ్వగలదు, నవ్వగలదు. తీపి వస్తువులంటే ఇష్టం, ఆమె జన్మదినం ఇంట్లో వాళ్లకి జ్ఞాపకం వుంటే ఆనందం. సాయంకాలంవేళ జొన్నల పేలాలు (పాప్‌కార్న్), ఆత్మీయ సంగతులు, క్రొత్తబట్టలు, ఆదివారాలు ఇంట్లోగాక బయట హోటల్ భోజనం, మనుమలు అంటే యిష్టం.


అమ్మకు గిన్నెలు కడుగడం, ఆమె జన్మదినం మరచిపోవడం, వాగ్దానాలు నెరవేర్చబడక పోవడం, ప్రక్కింటివారి పెంపుడు శునకం అస్సలే యిష్టం ఉండవు.

ఆమె నిలబడతాది, వంగుతాది, గదులు ఊడ్చుచు, దుమ్ము దులుపుతు, బట్టలు ఉతుకుచు, ఆరబెట్టుచు, కనబడతాది గాని ఎప్పుడోగాని కూర్చొన్నట్లగుపడదు.

ఆమెలో వసంతకాల అందం, యోబులాంటి ఓర్పు, ఏనుగంత జ్ఞాపకం, బంగారం లాంటి మనస్సు, చిరుతపులి యొక్క చురుకుదనం అగుపడతాది.

అమ్మ నిన్ను గూర్చి యితరులకు గొప్పగా చెబుతాది. యేది ఏమైనా నిన్ను ప్రేమిస్తాది. నీవేమి చెప్పినా అమ్మ నమ్ముతాది. నీ జన్మదినం జ్ఞాపకం వుంచుకొంటాది. నీకవుసరమైనప్పుడల్లా ఆమె నీ చెంతనే వుంటాది.

అవును తల్లిలేకుండా ఎవరు ఉండలేరు. నీవామెను ఎంత విసికించి, శ్రమపెట్టినా, "అమ్మా నిన్ను ప్రేమించుచున్నాను" అని నాలుగు ముక్కలు ఆమె చెవిలో పెడితే అంతా మరచిపోతాది! అమ్మ!!



# తల్లుల ప్రభావము

## (The Influence of Mothers)

- Dan R. Owen

తల్లులు తమ పిల్లల వ్యక్తిత్వాన్ని, సంబంధ బాంధవ్యాలను, జీవిత విలువలను తీర్చిదిద్దే శక్తివంతమైన ప్రభావము గలవారు. సంఘము, సమాజము, దేశము యొక్క గమ్యాన్ని నిర్ధేశించేవారు తల్లులే.

విశ్వాస ప్రసారణకు సాధనములు తల్లులే. తిమోతి యొక్క తల్లి, అవ్వలయొక్క నిష్కపటమైన భక్తి విశ్వాసముల వలన తిమోతి మంచి క్రైస్తవ బోధకుడయ్యాడు. దేవుని వాక్యమును ప్రేమించు తల్లులు ప్రార్థనలో నిలకడగా యుంటారు. తమదైనందిన జీవితంలో ప్రేమతో పరిచర్యచేయు తల్లులు రాబోవు తరమునకు అవుసరమైన సిలువ యోధులను తయారు చేయుదురు.

క్రైస్తవ కుటుంబ విలువలను వ్యాపింపజేయు శక్తి గలవారు తల్లులే. అనేక దేశాల్లో కుటుంబ విలువలు పతనమై పోవుచున్నవి. గాని క్రైస్తవ తల్లులు కుటుంబ భవిష్యత్తును కాపాడగలరు. భర్తను ప్రేమించుట యెట్లో బిడ్డలు ఎట్లునేర్చుకొంటారు? బిడ్డలను ప్రేమించుట యెట్లో వారు ఎక్కడ నేర్చుకొంటారు? వ్యక్తిగత పవిత్రతను గూర్చి వారు ఎక్కడ నేర్చుకొంటారు? వారు దయను గూర్చి ఎక్కడ నేర్చుకొంటారు? భార్యాభర్తల సంబంధాలను, గృహ నిర్మాణమును వారు ఎక్కడ నేర్చుకొంటారు? వీటన్నిటిని గూర్చి వారు తమ తల్లి దగ్గరే నేర్చు కొంటారు.

పిల్లలకు కూడ తల్లుల యెడల దేవుడిచ్చిన బాధ్యతలున్నాయి. వారు నిన్నే పెంచారు గనుక గౌరవించాలి. వారు వృద్ధులైనప్పుడు వారిని ఆదరించాలి. వారికిలోబడాలి. నీ తల్లిని ఎన్నడు ద్వేషించవద్దు, దూషించవద్దు, అది దేవునికి హేయము.

తల్లులు తమ పిల్లలపై మంచికిగాని, చెడుగునకు గాని, చెరగని ముద్రవేతురు. మనం చనిపోయేవరకు ఆమె ప్రభావము మనపై యుంటాది. క్రైస్తవ తల్లులను గూర్చి దేవునికి వందనములు. ఆమె బిడ్డలు ఉదయాన్నే లేచి ఆమెను ధన్యురాలందురు. తల్లులు తమ పలుకుబడిని దేవుని మహిమ కొరకు, సమాజ మేలు కొరకు వినియోగించెదరు గాక!

- డేన్ అవెన్.

# బాల బాలికలకు దేవుడిచ్చేది

## (What God gives a Boy or Girl)



ఈలోక యాత్రకవునరవైన పవిత్రమైన, ఆరోగ్యకరమైన శరీరం, ఆత్మ, మనస్సు.

తనకొరకు యితరులకొరకు సహాయపడు రెండు చేతులు, అవి యితరులను చెయ్యి చేసుకొనుటకు ఎన్నడు ఉపయోగపడకూడదు.

దయ, కనికరం, దానం, వ్యాపారం చేసుకొనుటకు రెండుకాళ్లు, అంతేగాని అనవసరంగా తిరగడానికి కాదు.

పొగాకు మద్యపానం వగయిరాలవలన అపవిత్ర పరచబడని రెండు పెదవులు. ప్రేమను, సహాయకరమైన మాటలను ఉచ్చరించడానికి అవి ఉపయోగపడాలి.

పక్షుల యొక్కయు, మనుష్యుల యొక్కయు స్వరాలలోని మాధుర్యాన్ని ఆస్వాదిస్తుయున్న రెండు చెవులు, దేవునిగాని, తల్లిదండ్రులనుగాని దూషించే మాటలు వినుటకు ఎన్నడువాటికి తావీయరాదు.

దేవుని సృష్టియంతటిలోని అందాన్ని తిలకించుటకుగాను అవుసరమైన రెండు కళ్లు, దేవుని సేవకొరకు తరుణాలను కనుగొనుటకవి ఉపయోగింపబడాలి.

వివేచింపడానికి, జ్ఞప్తి యుంచుకోడానికి వీలగువునన్స; ఉపయుక్తమైన సమాచారాన్నే అందులో యుంచి, చెత్త చెదారములకు దానిలో తావీయ రాదు.

అప్పుడేపడిన మంచుబిందువు వలె యుండు పవిత్రమైన ఆత్మ కలియుండాలి. మంచిని ఉంచుకొని సద్గుణములను అలవరించుకొనే ఆత్మ కలిగియుండాలి.



# ఆదర్శ కుటుంబము

## (The Ideal Family)

- Jack Harriman

ఒక ఆదర్శ కుటుంబాన్ని గూర్చి ఆలోచించునప్పుడు మూడు సంగతులు నా మనసుకు తోచుచున్నవి. ఆదర్శ కుటుంబములో మొదటిగా భార్య భర్త, పిల్లలు ఉంటారు. రెండవదిగా కుటుంబ సభ్యులందరు క్రీస్తు సంఘసభ్యులు, మూడవదిగా కుటుంబ సభ్యులందరు ఒండొరులను ప్రేమిస్తు యుంటారు. ఇట్టి వివాహము స్వర్గమే. తండ్రి పిల్లలు, తల్లి పిల్లలు, పిల్లల పిల్లలు అందరు సమాజములో ఆదర్శ వంతముగా జీవిస్తారు. మంచి తండ్రి, మంచి తల్లి, మంచి పిల్లలు!

మనందరం ఇటువంటి కుటుంబము కలిగియుండాలని కోరుకొంటాము. గాని చాలామందికి అటువంటి కుటుంబము లేదు; ఎన్నడు ఉండకపోవచ్చు. అందువలన ఆదర్శానికంటే తక్కువస్థాయిలో యున్నా మనందరం సంతోషంగా కుటుంబ జీవనం గడపాలి. దిగువనున్న మూడు సంగతులు గమనించుము!

### కార్యసిద్ధి, సంతోషము మానవ సంబంధాలతో రాదు

"మా సామర్థ్యము దేవుని వలననే కలిగి యున్నదని" అపొ.పౌలు చెప్పాడు (2 కొరింధీ 3:5). పెండ్లి అయినా కాకపోయినా, పిల్లలున్నా, లేకపోయినా, ఒకరినొకరు గ్రహించుకొన్నా, లేకపోయినా మన సామర్థ్యము, దేవుని నుండియే కలుగును.

### ఆదర్శమునకు లోపించిన కుటుంబము ద్వారా దేవుడు నిన్ను దీవించ వచ్చును :

"సమస్తమును మేలు కలుగుటకై సమకూడి జరుగును" అనే వాగ్దానము మనకున్నది. అయితే దుష్క్రియలు, దుష్ట స్వభావము మొదలగునవి కుటుంబ సంతోషమును పాడు చేయును. అట్టివి దేవునివలన కలుగవుగాని నీవు దేవునికి సమయమిస్తే ఆయన వీటిని సరిచేయగలరు. ఎక్కడో ఏదో లోపమున్నది గనుక మనం దేవునికి దగ్గరగా యున్నాము.

### మంచిని చెడుతో పాడుచేయవద్దు

మనలో చాలామందికి ఆదర్శ పాత్రలు లేవు. కుటుంబ సభ్యులందరు ఒకే విశ్వాసాన్ని, సంబంధాలను పంచుకోక పోవచ్చును. కొన్నిసార్లు సంబంధాలు తెగిపోవచ్చును; గాని చాలామంచి సంగతులు ఇంకా కుటుంబములో నిలిచే యుండును. గనుక వాటిని కాపాడుకోవాలి. యిది సాధ్యమే. ఆ సామర్థ్యము దేవునివలననే కలుగును!

- జేక్ హేరిమన్

# రక్షింపబడని వారిని గూర్చిన చింతమనకున్నదా?

## (Do We Realy care for the unsaved?)

- Johnny Ramsey

నశించిన దానిని వెదికి రక్షించుటకు యేసు వచ్చెను (లూకా 19:10). విమోచన లేనివారి కొరకు శ్రమ అనుభవించి మరణించడానికి ఆయన పరలోక మహిమను విడిచివచ్చెను (లూకా 24:46). ఈ లోక పాపములను తీసివేయుటకు దేవుని గొర్రెపిల్ల కాంక్షించుచున్నాడు (యోహాను 1:29). తద్వారా ఆయన మానవజాతిని దేవునితో సమాధానపర్చుచున్నారు.

మానవజాతిని రక్షించే పనిని నిజానికి క్రీస్తు మానవులకు అప్పగించారు. అందువలననే ఆయన సర్వలోకానికి సువార్త ప్రకటింపబడాలని కోరారు (మార్కు 16:15). మొదటి శతాబ్దపు క్రైస్తవులు ఆయన ఆజ్ఞను తీవ్రముగా పాటించారు. వారు ప్రతిదినము బహిరంగముగాను, ఇంటింటను పాపముపై, మరణముపై విజయాన్ని బోధించేవారు (అపొ.కా. 5:42).

పాపములో యున్న మానవజాతికి దేవుని కృపా సువార్తను చాటించే బాధ్యతను దేవుడు మనకే అప్పగించారు (అపొ.కా. 20:24). మరచ్ఛాణయలలో యున్నవారికి వెలుగిచ్చుటకు క్రీస్తు వచ్చినందున (లూకా 1:79) మనము కూడ బయటికి వచ్చి ఈ లోకములో నశించిన కోట్లాది ప్రజలకు సమాధాన సువార్తను విత్తాలి.

అట్టివారిని గూర్చి మనము చింతించు చున్నామా? "నా యెడల జాలిపడు వాడు ఒకడును లేడని" మన పొరుగువారు తలంచు చున్నారా? (కీర్త 142:4). నశించిన ఆత్మలను గూర్చి జాలిపడు చున్నయెడల మనం దిగువ చెప్పినట్లు వ్యవహరిస్తాము :

1. యితరులకు బోధించు నిమిత్తము బైబిలును నేర్చుకొంటాము. (I పేతురు 3:15).
2. యేసును గూర్చి చెప్పడానికి ప్రతి తరుణమును వినియోగించుదుము (కీర్త 107:2).
3. సత్యము ప్రకాశించునట్లు అసత్యమును బయట పెట్టుదుము (ఎఫెసీ 5:11).
4. అబద్ధ బోధకులను ఎన్నడు ప్రోత్సహించము (2 యోహా : 11).
5. అన్నివేళలా సత్యమును విపురీకరిస్తాము

(యోహా 5:32)

6. సంఘం చరిత్రను, మతశాఖల సిద్ధాంతాలను తెలిసికొని యితరులకు సత్యాన్ని ప్రకటించుదుము (కొలస్స 2:8-10).

7. క్రీస్తువలెయుండి, హేళన చేయువారికి సాత్వికముతో జవాబిచ్చుదుము (అపొ.కా. 26:25).

8. అనేకులు వినక పోయినను పట్టుదల కలిగి యుందుము (గలతీ 6:9).

9. రాజ్యము యొక్క విత్తనము దేవుని వాక్యమని జ్ఞాపకముంచుకొందుము (లూకా 8:11). ప్రభువే ఫలితాన్ని యిచ్చువాడు.

10. "మీయందున్న క్రీస్తు మహిమ నిరీక్షణయై యున్నాడను సంగతిని" గూర్చి యితరులకు ఉపదేశించుదుము (కొల 1:27).

సువార్తను గూర్చి సిగ్గుపడనివారు యితరుల యెడల తమకున్న రుణాన్ని తీర్చుటకుగాను రక్షణ సువార్తను వారికి బోధింతురు (రోమా 1:14-16).

నశించుచున్నవారిని గూర్చి మనం చింతించుచున్న యెడల ఈ లోకమంతా సత్యసువార్త చాటింపబడునట్లు మన ధనాన్ని వెచ్చించుదుము. కష్టతరమైన ప్రదేశాలలో సహితము సువార్త బోధింపబడునట్లు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహిస్తారు. యితరులకు ప్రపంచ సువార్తను గూర్చిన ఆసక్తిని రేకెత్తించుదురు (మార్కు 8:36). సంఘములోయున్న యౌవనులు వినోదమును గాక సువార్తను ప్రేమించునట్లు చేయుదురు (రోమా 14:17).

నశించిన ఆత్మలను గూర్చి పౌలు తన ఆత్మలో పరితపించాడు (అపొ.కా. 17:16). దేవుని వాక్యము ప్రశస్తమైనది గనుక యిర్మియా మౌనముగా యుండలేక పోయాడు (యిర్మియా 20:9). నేడు కూడ లేఖనములు గొప్ప విలువగలవి (I సమూ 3:1).

అసత్యములో మగ్గుచున్నవారిని రక్షించు నిమిత్తము దేవుని ప్రేమ మనలను బలవంతము చేయుచున్నది (2 కొరింధీ 5:14). "నేను నమ్ముచున్నాను గనుక నేను ప్రకటింతునని" దావీదు, పౌలులవలె మనముండాలి.

ఆఫ్రికా, ఇండియా, ఆసియా దేశాలలో లక్షలాది గ్రామాలలో విమోచింపబడనివారు కోట్లాదిమంది ఉన్నారు. విమోచన క్రయధనము చెల్లింపబడినది (I తిమో 2:6) గాని బంధింపబడి యున్నవారికి అది తెలియదు. అనేకులు నశించిన స్థితిలో యుండగా నీకు చింతలేదా?

- జానీ రామ్సే.

# యజమానుని పనికి ఉపయోగపడుట

## (Meet For the Master's Use)

- Clarence Deloach, Jr.

దేవుడు అన్నిరకాల ప్రజలను మార్చి వారిని తన పనికి ఉపయోగపడునట్లుగా తయారు చేయగలరని బైబిలు చదివితే మనకు అర్థమగును. ఆయన సామాన్యులను, అంతస్థులేనివారిని మార్చి ఆయన ఆత్మను శక్తినివారి కనుగ్రహించి వారి ద్వారా తన పనిజరిగించును.

అపొస్తలులను చూడు! వారు ఈ లోకంలో గొప్ప వారేమి కాదు. చాలామంది గుర్తింపు లేనివారే. అల్ఫయి కుమారుడైన యాకోబు సంగతి నీకేమి తెలుసు? అతడు చిన్న యాకోబు అని కూడ పిలువబడేవాడు (మార్కు 15:40). James, the Less అని ఇంగ్లీషులో యున్నది. అంటే స్వల్పమైన వాడన్నమాట! స్వల్పమంటే దేనిలో? వయస్సు లోనా? స్థితిలోనా? పలుకుబడిలోనా? బహుశ అతడు యువకుడై చిన్నవాడు కావచ్చును. చెప్పుకోదగ్గ శరీరాకృతి లేకపో వచ్చును, ప్రభువు 'సూపర్ స్టార్'లను బడిన వారిని ఎంచుకోలేదు, వారిపై ఆధారపడలేదు.

క్రీస్తుయొక్క దాసుడగుటకు నీకు అందమైన శరీరం, గొప్ప విద్య, చక్కటి స్వరం, గొప్ప నాయకత్వం, ఆశ్చర్యకరమైన ఆలోచన మొదలగునవి నీ కవుసరం లేదు. చిన్న యాకోబు, బర్తొలొమయి, జెలోతే అనబడిన సీమోను, వీరందరు అపొస్తలులు, వారు సామాన్యులే, అయినను గొప్ప కార్యములు చేయగల్గునట్లు ప్రభువు వారిని వాడుకొన్నారు. ఆయన ఇంకా వాడు కొనుచున్నారు.

హెబ్రీ పత్రిక 11వ అధ్యాయము గొప్ప విశ్వాస అధ్యాయమే. గొప్ప కార్యములను సాధించిన వారిని గూర్చి వ్రాసిన తరువాత విశ్వాసము ద్వారా అనేక గొప్ప కార్యములను చేసిన అనేక మందిని గూర్చి లేఖకుడు వివరించాడు (హెబ్రీ 11:33-38). అట్టి గొప్ప విశ్వాస వీరులకు ఈ లోకము యోగ్యమైనది కాదు.

సామాన్యులు, అల్పులైన సేవకులు ఆయనయందు విశ్వాసముంచి విధేయత చూపినప్పుడు, వారి జీవితాలను క్రీస్తు చేతికప్పగించినప్పుడు, ఆయన వారిని గొప్ప పనిముట్లుగా వాడుకొనును. సాధనములో కాదు గాని, దానినుపయోగించేవానిలో గొప్ప శక్తియున్నది. దేవుడు తన చిత్త ప్రకారము నిన్ను తయారు చేయుటకు ఒప్పుకొందువా?

- క్లేరెన్స్ డిలోచ్

# రాజ్యవిత్తన భూమి - మానవ హృదయము

## (Man's Heart, the Soil of the Kingdom)

- Gary C. Hampton

### మత్తయి 13:1-23; మార్కు 4:1-25; లూకా 8:4-18

ఉపమానము అనుమాట గ్రీకుభాషలో రెండు పదముల నుండి ఉద్భవించినది. ఉపమానము అనగా సాదృశ్యముగా చెప్పబడిన ఉదంతము లేక కథయని అర్థము. యేసును అపొస్తలులును తమ వాక్యము వినుచున్న ప్రజలు ఆత్మీయ సత్యములను గ్రహించుకొనునట్లు వారెరిగిన ఉదంతములను వారికి ఉపదేశించేవారు. వారి ఉపదేశమును అంగీకరించినవారు దేవుని చిత్తమును కొంతమట్టుకు గ్రహించుకొన గల్గిరి;

### విత్తువాని ఉపమానము

మార్కు సువార్త 3వ అధ్యాయములో తన పొలములో విత్తనములు విత్తుటకెళ్లిన వ్యవసాయకుని గూర్చి యేసు చెప్పెను. ఆ విత్తనములలో కొన్ని త్రోవ ప్రక్కను పడెను; పొలముల గట్టులమీద రైతు నడుచు త్రోవ సాధారణముగ గట్టి బారినదై యుండును. అట్టి ప్రదేశములోపడిన విత్తనములు మొలకెత్తవు. అవి కాలిచేత త్రొక్కబడును లేదా పక్షులు వాటిని మ్రింగి వేయును.

మరికొన్ని విత్తనములు రాతినేలను పడెను. ఈ నేలపై మన్ను పల్చగాయుండి అడుగున రాళ్లుండును. అట్టినేల మీద పడిన విత్తనము మొలకెత్తును గాని దానివేరు లోపలికి వెళ్లనందున త్వరలో వాడిపోయి నాశనమగును. మరికొన్ని ముండ్ల పొదల నడుమ పడెను. అక్కడ మొలిచిన మొక్కలను అవి అణచివేయును. కొన్ని విత్తనములు మంచినేలను పడెను. అట్టివి అరువదంతలు గాను, నూరంతలుగాను ఫలించెను.

### ఉపమాన పాఠముల ప్రాముఖ్యత

యేసుయొక్క వర్తమానమును ఆలకించినవాడు దాని భావమును గ్రహించుట ముఖ్యము. దాచబడిన సత్యమును బయలు పరచుటకు ఉపమానము ఉద్దేశించబడినది. రక్షణ సంకల్పము 'మర్మము' అని క్రొత్త నిబంధనలో చెప్పబడినది. ఆ సంకల్పము గత తరముల వారికి దాచియుంచబడెను. గాని ఆ మర్మము మనకు బయలు పరచబడినది (రోమా 16:25-27).

మరల సత్యమునంగీకరించుటకు సిద్ధపడియుండలేని వారికి ఉపమానములు

సత్యమును దాచి యుంచబడుటకు ఉద్దేశించబడెను. వారికి ఆ ఉపమానములు సామాన్యముగా సంభవించు కథనములేయను భావము కలుగును. క్రీస్తును గూర్చిన మర్మము ఈ లోకాధికారులు ఎరిగి యుండిన యెడల వారాయనను సిలువ వేయకపోవుదురని పౌలు చెప్పాడు (I కొరింథీ 2:6-8). యోగ్యమైన మంచి మనస్సుతో ఉపమానములను అంగీకరించిన వారు రాజ్యమును గూర్చిన సంగతులను సంతోషముతో స్వీకరింతునని యేసుచెప్పారు. అయితే దానిని గ్రహింపని వారికి ఉపమానములు మర్మముగానే యుండును.

## విత్తువాని ఉపమానము

ఒకడు వాక్యమును వినగా అతనికున్న బాధ్యతను తెలియ జేయుటకు యేసు క్రీస్తు విత్తువాని ఉపమానమును వినియోగించెను. వాక్యమును ప్రకటించువాడు విత్తువాడు. విత్తనముపడిన నాలుగు రకాలైన నేలలు, ఆయా పరిస్థితులలోయున్న మానవ హృదయములు.

దేవుని వాక్యమును గూర్చి తన హృదయాన్ని సంపూర్తిగ మూసియుంచిన వాని హృదయం త్రోవప్రక్కనున్న నేలవంటిది (హెబ్రీ 3:12-13). తాను వినిన సంగతులను గూర్చి ఆలోచించని వాని హృదయము రాతినేలను పోలినది. అట్టివాడు వాక్యమును విని దానికి లోబడినను శోధన కాలమున దానిని విడిచిపెట్టును. ముండ్ల పొదలనడుమయున్న నేల వంటి హృదయము గలవాడు ఈ జీవ సంబంధమైన విచారముల చేతను, ధనభోగములచేతను ఆత్మీయముగా అభివృద్ధి జెందడు. తనలో నాటబడిన వాక్యమును అతడు అణచివేయును. వాక్యమును విని, గ్రహించుకొని, దానిని స్వీకరించి ఓపికతో ఫలించువాడు మంచి నేలను పోలిన విత్తనము లాంటి హృదయము గలవాడు.

సువార్తను అంగీకరించి, దాని ద్వారా ఫలించాలంటే దానిని అంగీకరించినవాని హృదయ స్థితిపై అది ఆధారపడి యున్నది. నిజంగా విన్నవాడు, గ్రహించుకొంటాడు, లోబడతాడు. "మీరు వినువారు మాత్రమై యుండి మిమ్ములను మీరు మోసపుచ్చు కొనకుండ, వాక్యప్రకారము ప్రవర్తించువారునై యుండుడి" (యాకోబు 1:22).

వాక్యమును వినుచున్నవాని హృదయము ఎట్లున్నను దానిని బోధించే బాధ్యత ప్రతి క్రైస్తవునిది. అభివృద్ధి కలగజేయువాడు దేవుడే (I కొరింథీ 3:5-7; యెషయా 55:10-11). ప్రతి క్రైస్తవుడు దేవుని రాజ్య విత్తనములు విత్తాలని దేవుడు కోరుచున్నారు (2 తిమో 2:2; మార్కు 16:15-16). మనం నమ్మకముగా యుండి నిశ్శబ్దముగా యుండలేము!!

- గేరీ హాంప్టన్

# మనకు అవుసరమైయున్న యేసు

## (Our Need For Jesus)

- John Thiesen

ఈ లోక ప్రజలకు యేసు అవుసరమై యున్నాడని తెలియజెప్పడం కష్టతరంగా యున్నది. ఆయన అవుసరత వారి కున్నదని వారు గ్రహిస్తే, ఆయన వారికేమి ప్రసాదించ గలడో గమనిస్తే అనేకులు ఆయన యెద్దకు వత్తురు.

## మనకు క్షమాపణ అవుసరం

మనలో ప్రతివానికి ఏ భేదము లేకుండా క్రీస్తు యొక్క అవుసరతయున్నది. ఉదాహరణకు ఆయన అనుగ్రహించు పాపక్షమాపణ అందరికీ అవుసరమై యున్నది. పాపం చేయని వాడెవడు ఈ లోకంలో లేడు. “ఏ భేదమును లేదు, అందరును పాపము చేసి దేవుడను గ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు” (రోమా 3:23).

పాపము చేయుటవలన మనం దేవుని నుండి దూరమవుతామని దేవుడు తన గ్రంధములో తెలియజేసారు. “పాపమువలన వచ్చు జీతము మరణము” (రోమా 6:23). మనందరము పాపము చేసినందున, దాన్ని గూర్చి క్షమాపణ పొందకపోతే తీర్పునాడు నశింతుము. అందువలన మనకు యేసు అవుసరమై యున్నారు. మనపాపములను తీసివేయు దేవుని మార్గము ఆయనే. క్రీస్తు సిలువపై మనస్థానముననే ఘోరమైన మరణం అనుభవించారు.

## క్రీస్తు రక్షణ ఇప్పడు - తరువాత కూడ యున్నది

అయినను దేవుని ఈ కృప మనం బ్రతికి యుండగానే మనకు లభించును. మరణానంతరం అది లభించదు. తాము జీవించిన కాలములో చేసిన మంచి పనులను బట్టి దేవుడు తమ పాపములను విస్మరించునని అనేకులు భావిస్తారు, గాని దేవుని కృప తీర్పునాడు యేమీవుండదు. మనం భూమిపై సజీవులుగా యున్నప్పుడే ఆయన కృప మనకు వున్నది.

మృతులకు కాదు గాని సజీవులైయున్న వారికే మారుమనస్సు పాపక్షమాపణ ప్రకటింపబడు చున్నది (లూకా 24:47). అందువలననే “మీరు సర్వలోక మునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి, నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింప బడును; నమ్మనివానికి శిక్షవిధించ బడునని” ఆయన తెలియజేసారు (మార్కు 16:15-16).

ప్రజలు రక్షింపబడాలంటే యిదే సమయము. యేసు ఒక్కడే మార్గము. యేసు ప్రతివానికి అవుసరం. ఆయన లేకుండా ఎవరు రక్షింపబడలేరు!

- జాన్ థీసన్

# రక్షణ, దేవుని మార్గము

## (Salvation, God's way)

- Hollis Miller

"నా పొరుగు వాడెవడు?" అని యేసును ఒకడు ప్రశ్నించాడు. దానికి జవాబుగా యేసు ఒక ఉపమానము చెప్పారు. ఒక మనుష్యుడు ప్రయాణము చేయుచుండగా దొంగలు అతని దోచుకొని కొట్టి పడవేసిపోయారు. ఆ మార్గము గుండా వెళ్లిన యాజకుడు, లేవీయుడు, సమరయుడు అతనిని చూచారు. గాని సమరయుడు మాత్రమే అతనిపై జాలిగొని అతని పరామర్శించాడు, ఆదరించాడు. "ఈ ముగ్గురిలో అతని పొరుగు వాడెవడని" యేసు ప్రశ్నించారు (లూకా 10:25-37). అతనికి సహాయము చేసినవాడే అతని పొరుగు వాడనుట తప్ప వేరే జవాబు రాదుకదా?

యేసు చెప్పిన ఉపమానాన్ని వినియోగిస్తూ వేరొక సందర్భానికి దానిని వర్తింపజేయ ప్రయత్నించుదాం. ఒకడు రక్షణ పొందగోరి దానికొరకు ముగ్గురిని అడుగుతాడు. మొదటివాడు అతని సంఘ సిద్ధాంతములను పల్లించి వాటిని అంగీకరించాలన్నాడు. రెండవవాడు తన సంఘ పై అధికారుల నియమాలకు కట్టుబడియుండాలన్నాడు, మూడవవాడు తనతో కలసి క్రొత్త నిబంధనను పరిశోధించి జవాబు కనుగొందామన్నాడు. రక్షణ పొందగోరినవానికి ఈ ముగ్గురిలో సరియైన మార్గమును ఉపదేశించిన వాడెవరు?

రక్షణ దేవుని అంశమేగాని మానవుడిది కాదు. దానిని సంకల్పించి అమలు పరచువాడు దేవుడే. ఒకడు రక్షింపబడాలంటే యేమి చేయాలో అనే అంశముపై మానవుని పాత్ర సాధారణమైనదే. మానవ కల్పిత సూత్రములపై రక్షణ ఎన్నడు కలుగదు.

మానవుని రక్షణ విషయములో యేసుక్రీస్తు ఆయన అపొస్తలులు బయలు పరచిన మార్గమును తెలియజేయునది బైబిలు ఒక్కటిమాత్రమే. రక్షణ పొందాలంటే కొన్ని సంగతులు అత్యవసరమని మనము తెలిసికోవాలి. ఏ మానవుడు, లేకమానవుల సభ కూడ వాటిని మార్చలేరు. ప్రభువుతన వారికొరకు మరల వచ్చువరకు అవి అమలులో యుండును.

### 1. దేవునియందు విశ్వాసము

"విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము; దేవుని యొద్దకువచ్చువాడు ఆయన యున్నాడనియు తన్ను వెదకు వారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను" (హెబ్రీ 11:6).

## క్రీస్తునందు విశ్వాసము

“దేవుడు లోకమునెంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతి వాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను గ్రహించెను (యోహాను 3:16) యోహాను 8:24 కూడ చదువుము.

## మారు మనస్సు

“ఆ అజ్ఞాన కాలములను దేవుడు చూచి చూడనట్టుగా ఉండెను. ఇప్పుడైతే అంతటను అందరును మారు మనస్సు పొందవలెనని ఆయన మనుష్యుల కాజ్ఞాపించుచున్నాడు” (అపొ.కా. 17:30).

## బాప్తిస్మము

“నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును, నమ్మనివానికి శిక్షవిధించ బడును” (మార్కు 16:16). బాప్తిస్మము పొందకముందు హృదయములో యున్న విశ్వాసమును ఒప్పుకొనవలెను (మత్తయి 10:32; రోమా 10:9-10).

“యేసు ఇట్లనెను - ఒకడు నీటి మూలముగాను, ఆత్మ మూలముగాను జన్మించితేనేగాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడు” (యోహాను 3:5).

పైన చెప్పబడిన రక్షణ షరతులను గూర్చి మానవులేమి చెప్పినా, యేమేమి వ్రాసినాగాని వాటిని మార్పుజేసే శక్తి ఏ మానవునికిలేదు, అవి దేవుని షరతులు.

యోహాను 3:5లో చెప్పబడిన నీటిని గూర్చి అర్థము చేసికొనుటలో కొందరు తడబడతారు. ఏలయనగా మానవ కల్పిత సిద్ధాంతముల ప్రకారము రక్షణ కొరకు బాప్తిస్మమక్కరలేదు! విశ్వాస మూలమున మాత్రమే రక్షణ దొరికిన యెడల యేసు చెప్పిన ‘నీటి మూలముగా’ అను మాట బాప్తిస్మమును గూర్చినది కాదు.

రక్షింపబడడానికి బాప్తిస్మ మక్కరలేదని చెప్పువారు తమ స్వంత సిద్ధాంతములనేక ములను వ్యాపింప జేస్తారు. క్రొత్త నిబంధన బోధను తప్పించి, అబద్ధ సిద్ధాంతములను ప్రవేశపెట్టు వారి వలన గందరగోళము, హాని కలుగును, కలుగుచున్నది, బైబిలు తనకుగా తాను చెప్పే సంగతులను మానవులు లక్ష్యపెట్టుట అతిప్రాముఖ్యము, యోహాను 3:5లో నీటిని గూర్చి ప్రభువు చెప్పినది మత్తయి 28:19లో ఆరంభమై అపొస్తలుల కార్యములలో విశదమై అనేక పత్రికలలో మనకు వివరించబడినది. రోమా 6:1-4; గలతీ 3:26-27; I పేతురు 3:21; కొలస్స 2:12లను చదువుము.

క్రొత్త నిబంధనలో తిరిగి జన్మించిన వాడెవడు పాపక్షమాపణ నిమిత్తము క్రీస్తులోనికి బాప్తిస్మము పొందకుండా యుండలేదు!

– హోలిస్ మిల్లర్

# రక్షణకు నేల, విత్తనము అవసరమే

(The Soil & the Seed Necessary for Salvation)

- Douglass Harris -



ఈ వ్యాసములో 'అవసరము' అను మాటను గుర్తించుము. రక్షణ కొరకు అవసరము లేని సంగతులను గూర్చి వివరించుట సమయాన్ని, తలాంతులను, ప్రయత్నాలను వ్యర్థపరచుటయే. ఆత్మీయ రక్షణ కొరకు ప్రాథమికంగా రెండు సంగతులు అవసరం. సరియైన నేల, సరియైన విత్తనం. దేవుడు నిర్దేశించిన విత్తనం, సరియైన నేల లేనియెడల పాపము నుండి రక్షణ లభించదు.

## రక్షణకు విత్తనం అవసరం

"రాజ్యము యొక్క విత్తనం దేవుని వాక్యమని" చెప్పబడినది (మత్త 13:19; లూకా 8:11). ప్రతి విత్తనము దాని జాతి ప్రకారము అభివృద్ధి జెందాలనే మార్పులేని ప్రకృతి సూత్రాన్ని దేవుడు ప్రతిష్టించారు (ఆది.కా. 1:11, 24). సంఘారంభము నుండి నేటివరకు నిష్కల్మషమైన, పవిత్రమైన విత్తనమగు దేవుని వాక్యమే విత్తబడియుంటే, లోకములో ఒకే ఒక్క సంఘముండును. మొదటి శతాబ్దములో ఈ విత్తనము ఒకే ఒక్క సంఘమునకు తయారు చేసెను. ఆ విత్తనములో మానవ కల్పిత సిద్ధాంతములు, బోధలు కలిపి చెరిపి యుండకపోతే ఆ ఒకే ఒక్క సంఘమునే అది నేడు కూడ తయారు చేయును.

విత్తనము ఫలించాలంటే అవసరమైన కొన్ని ముఖ్య సంగతులను గమనించుదాము:

1. విత్తనము సజీవమై యుండాలి. దేవుని వాక్యము "సజీవమై బలము గలదై" యున్నదని పరిశుద్ధాత్ముడు చెప్పు చున్నారు (హెబ్రీ 4:12). ఆ వాక్యము

రక్షించుటకు దేవుని శక్తియై యున్నది (రోమా 1:16). అది అక్షయమైనది (I పేతురు 1:23).

2. విత్తనము నాటబడాలి. పేతురు, మిగిలిన అపొస్తలులు మొదటిగా ఆ విత్తనమును విత్తుదురని వాగ్దానము చేయబడినది (మత్త 16:19; 18:18). ఆ విత్తనమును వారికి బయలుపర్చుటకుగాను ఆదరణ కర్తయైన పరిశుద్ధాత్మ కూడ వాగ్దానము చేయబడెను (యోహా 14:26; 16:13). యిది దోషరహితమ్మైన ఆత్మావేశ వాగ్ధానము.

3. అభివృద్ధిజెందుటకుగాను ఒక స్థలం అవుసరము.

అపొస్తలులకు వాగ్దానము చేయబడినట్లుగా పెంతెకొస్తుదినమున అపొస్తలులు పరిశుద్ధాత్మను పొంది సర్వసత్యములోనికి నడిపింపబడిరి (అపొ.కా. 1:4-8; 2:1-4). ఆనాడు పేతురును మిగతా అపొస్తలులందరును వాక్యమును విత్తిరి. పరిశుద్ధాత్ముడు అద్భుతరీతిగా వారికి విత్తనము నందించెను. ఆ స్థలము యెరుషలేము. అది అక్కడే ప్రారంభమగునని లూకా వ్రాసెను (లూకా 24:44-49). దానినే మొదట, ఆరంభము అని పేతురును డివెను (అపొ.కా. 11:15).

అపొస్తలుల ద్వారా బయలు పరచబడినది గాక మరియే విత్తనమైనను అది కలుషితమైనదే. సంపూర్తిగ బయలు పరచబడి లిఖితపూర్వకముగా భద్రపరచబడిన క్రొత్త నిబంధనయే ఆ విత్తనము (యూదా : 3; II తిమో 3:16,17).

## రక్షణకు నేల అవుసరము

సరియైన విత్తనమును గూర్చి చెప్పబడిన ఉపమానములోనే సరియైన నేలనుగూర్చి కూడ చెప్పబడినది. అది యోగ్యమైన మంచి మనస్సు (లూకా 8:15). విత్తువాని ఉపమానములో చెప్పబడిన వివిధమైన నేలలు, వివిధ మనస్సులను (హృదయాలను) సూచించు చున్నది, గాని యోగ్యమైన మంచి మనస్సుగలవారే మంచి ఫలములు ఫలించారు. ఎవనికైనను యోగ్యమైన మంచి మనస్సులేకపోతే అట్టి వాని హృదయం మంచిది కాదు. పరిపూర్ణ ఫలము కొరకవుసరమగు మూడు సంగతులను గమనించుము. విత్తువాడు, మంచి విత్తనము (పవిత్ర సువార్త) మరియు యోగ్యమైన మంచి మనస్సు. అన్ని నేలలలో విత్తువాడు విత్తిన విత్తనము మంచిదే అయినను, వారు ఎట్లు విన్నారో అనేదే వ్యత్యాసము (లూకా 8:18).

అపొ.కా. 2లో ఈ విధానమును గమనించు. అపొ.కా. 2:22-36లో యున్న పేతురు ప్రసంగము హృదయాలను (నేలను విత్తనము (వాక్యము) కొరకు సిద్ధపరచినది. వినినవారు 'మేమేమి చేతుమని?' అడిగారు.

అంటే పేతురు చెప్పిన వర్తమాన వాక్యమును వారు విశ్వసించారు, తమపాపమును గూర్చి ఒప్పింపజేయబడ్డారు. అప్పటికే పరలోకములో ఆమోదించబడిన (బంధింపబడిన) క్షమాపణ షరతులను పేతురు వారిపై బంధించాడు (మత్త 16:19; 18:18; అపొ.కా. 2:38). ఫలితాన్ని లూకా ఇట్లు రికార్డు చేసాడు. "కాబట్టి అతనివాక్యము నంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి" (అపొ.కా. 2:41). సువార్త విత్తనము విత్తబడగా అది యోగ్యమైన మంచి నేలపై పడింది. మంచి ఫలితము లభించింది. అపొస్తులుల కార్యములలో రికార్డు చేయబడిన మార్పు జెందిన ప్రతి సందర్భములోను ఈ పద్ధతియే గమనించదగును.

లభించిన ఫలము యేమిటి? బాప్తిస్మము పొందిన వారు పరిశుద్ధులుగా క్రీస్తు సంఘముతో చేర్చబడిరి (అపొ.కా. 2:47). మానవ కల్పిత సిద్ధాంతములతో మిళితము చేయబడని అదే విత్తనము, అదే రకమైన హృదయాలలో విత్తబడితే నేడును అదే రకమైన ఫలితములిచ్చును!

*- డగ్లస్ హేరిస్*



## Wonderful Amazing Grace

God's grace -
His undeserved favor,
reaches out
when we learn
Christ loves us,
and that He died
for us.
This grace makes
us conscious
that we are great
sinners-
not only because
of transgressions
committed,
but because we fall
short of God's
standards
for our lives.
We are amazed,
never ceasing to marvel
as we experience
God's undeserved love,
mercy and grace
as He forgives
our shortcomings
and supplies
all our needs

- Brunice C. Cole, Jr.

# హృదయ పూర్వక మతమును కనుగొనుట

## (Finding Heartfelt Religion)

- Ancil Jenkins



"మీరు జరిగించిన అక్రమ క్రియలన్నిటిని విడిచి నూతన హృదయమును నూతన బుద్ధియు తెచ్చుకొనుడి. ఇశ్రాయేలీయులారా, మీరెందుకు మరణము నొందుదురు?" ఇదే ప్రభువగు యెహోవా వాక్కు" (యెహెజ్కేలు 18:31).

క్రిస్ బెర్నార్డ్ అను డాక్టర్ మొట్ట మొదటిగా మానవుని గుండె మార్చిన శస్త్ర చికిత్స చేసెను. అతడు చాలకాలము వరకు ఆ పనిలో ప్రధమ వైద్యునిగా యుండెను. ఒక సందర్భములో క్రొత్త గుండె అమర్చబడిన హృద్రోగి తీసివేయబడిన తన పాతగుండెను చూడగోరెను. తొలగించబడిన పాతగుండెను డాక్టరు బెర్నార్డ్ ఒక సీసాలో దానిన భద్రపరచియుంచెను. పలువిధాలుగా


పాడైయున్న తన పాత గుండెను ఆ రోగి పరికించుచుండగా, మానవ అనుభూతిలో మొట్టమొదటిగా ఒక మనుష్యుడు తన గుండెను చూడగలగుచున్నాడని డాక్టరు తలంచెను. యిదొక చారిత్రాత్మక సందర్భము. తన గుండెను చూస్తు ఆరోగి "నా పాత గుండె నాకు లేనందున చాల సంతోషంగా యున్నానని" చెప్పెను! అతని మాట కూడ చాల ప్రాముఖ్యమైనదే.

మనుష్యుని హృదయము అతని క్రియలకు కేంద్రమని బైబిలు చెప్పుచున్నది. బైబిలు చెప్పు 'హృదయము' రక్త ప్రసరణ ప్రక్రియను కొనసాగించే గుండెకాదు గాని అతని యిచ్ఛ, చిత్తము, భావముల కేంద్రము. మానవుని బాహ్య హావభావాలు, మాటలు, క్రియలు అతని హృదయములో నుండియే వచ్చును. యేసు ఇట్లు చెప్పెను : ''దురాలోచనలు, నరహత్యలు, వ్యభిచారములు, వేశ్యాగమనములు, దొంగతనములు, అబద్ధ సాక్ష్యములు, దేవ దూషణలు, హృదయములో నుండియే వచ్చును. ఇవే మనుష్యుని అపవిత్రపరచునని" యేసు చెప్పెను (మత్తయి 15:19-20).

నూతన హృదయం వుంటే ఎంత తేడాయో! ఆత్మీయ శస్త్ర చికిత్స వలన మానవుడు, అతని జీవితం కూడ సంపూర్తిగా మార్చబడును. మానవునికి అవసరమైనది కొంచెము విశ్రాంతి, కొంచెము సమాచారము కాదు. క్రీస్తులేని మానవునికి నూతన హృదయం అవసరం. యిదొకటి మాత్రమే అతని మార్చగలదు. మనం నూతన హృదయం కలిగి యుండకపోతే మరణిస్తాము (యెహెజ్కేలు 36:26).

నీ జీవితం సంగతియేమిటి? నీ జీవితాన్ని సంతోషభరితమైనదిగా, ఫల భరితమైనదిగా చేయగల లక్షణాలు అందులో ఉన్నాయా? లేకపోతే నీకు హృదయ మార్పిడి అవసరం. యేసునీ పాత గుండెను తీసివేసి నూతన గుండెను నీకీయగలరు. గనుక ఆయనను హృదయ పూర్వకముగా విశ్వసించు, ఆయనకు విధేయత చూపించి, హృదయ పూర్వకముగా ఆయనను హత్తుకొని ప్రేమించు (2 కొరింధీ 9:7; రోమా 6:17; అపో.కా. 11:23; I పేతు 1:23). నూతన హృదయం కలిగియుంటే హృదయ పూర్వక మతములో నీవుంటావు!

– ఏన్సిల్ జెన్‌కిన్స్



# నైతిక విలువలే ఒకని క్రైస్తవుని చేయవు

## (Just Good Morals do not make one a Christian)

- Basil Overton

ఒకడు నైతికంగా మంచి వాడైతే అతడు క్రైస్తవుడేయని కొందరు అనుకొంటారు. ఒకడు తన అప్పులు తీర్చుచు, కుటుంబాన్ని ప్రేమిస్తు, మంచి పొరుగువాడై యుంటే అతడు క్రైస్తవుడైపోడు. క్రైస్తవుడుగా యుండాలంటే ఒకడు నైతికంగా మంచిగా యుండాలి. క్రైస్తవులు తమ సద్గుణములలో పెరగాలి. గాని క్రైస్తవుడు కావాలంటే ఒకడు సువార్తను నమ్మాలి, దానికి లోబడాలి; అతడెంత మంచివాడైనను సువార్తకు లోబడాలి.

ఫిలిప్పుచే బాప్తిస్మము పొందిన నపుంసకుడు అనేక విషయాల్లో మంచివాడే. అతడు గొప్ప అధికారి. ఐతియొపీయ ధనాగారమంతటిపైన అతడు అధిపతి, విద్యావంతుడు, జ్ఞానశీలి, భక్తిపరుడు, అయినను అతడు బాప్తిస్మము పొంది తనపాపములను కడుగుకొనెను. అతడు ఆరాధనకు వెళ్లి తనయింటికి రథముపై తిరిగి వెళ్లుచు బైబిలు చదువుచుండెను. అతడు మంచివాడు, సద్వర్తనుడు, అయినను నశించిన స్థితిలో యుండెను. అనేకమంచి లక్షణములున్నను అతడు పాపములో యుండెను.

ఇన్ని సద్గుణములున్నను ఆనపుంసకుడు సువార్త వినవలసి వచ్చెను, విశ్వసించెను, క్రీస్తు రక్తముదరికి చేరుకొనునట్లు నీటిలోనికి దిగి బాప్తిస్మము పొందెను.

ఇతని రక్షణను గూర్చి అతడు యేమేమి చేయవలసి వచ్చెనో క్రొత్త నిబంధనలో మిగతా వారందరి విషయంలో కూడ అదే వర్తించెను. సౌలు, కొర్నేలి, మొదలగువారు నమ్మి బాప్తిస్మము పొందిరి (అపొ.కా. 9,10). క్రీస్తుకు చెందక ముందు వారుకూడ సువార్తకులోబడిరి.

తమ మంచితనమే వారిని రక్షిస్తాదని అనేకులు భావించు చున్నారు. మేము మంచి వారవేగనుక క్రైస్తవులవేయని వారుభావిస్తారు. గానివారు కూడ క్రైస్తవులు కావలెనంటే సవినయముతో క్రీస్తునందు విశ్వసించి ఆయన సువార్తకు లోబడాలి.

నీవింకా సువార్తకు లోబడకపోతే, నీవు తప్పకలోబడాలి, నపుంసకునివలె, సౌలు, కొర్నేలీలవలె సువార్తకు నీవింకా లోబడకపోతే మిత్రుడా, నీవు క్రైస్తవుడవు కావు!

– బేసిల్ ఓవర్టన్

# ఐదు జీవన సూత్రాలు

## (Five Rules to Live By)

- Ken Tyler

ఉద్దేశ్యము : దేవుని నియమములను బట్టినడుచు కొనుటలోయున్న ప్రాముఖ్యత.

1. "చేయుటకు నీ చేతికి వచ్చిన యే పనినైనను నీశక్తి లోపము లేకుండ చేయుము" (ప్రసంగి 9:10).

ఎ. ఈ సూత్రాన్ని అనుసరించినట్లయితే ప్రపంచమంతటా క్రీస్తసంఘము అభివృద్ధి జెందును.

బి. ఈ సూత్రమువలన మనం చేయు ప్రతి పనిలోను ఎక్కువ సాధించగలము.

2. "కావున మనుష్యులు మీకు ఏమిచేయవలెనని మీరు కోరుదురో ఆలాగుననే మీరును వారికి చేయుడి. ఇది ధర్మశాస్త్రమును ప్రవక్తల ఉపదేశమునై యున్నది" (మత్తయి 7:12).

ఎ. ఈ బంగారు సూత్రమును పాటించు సంఘములో గొప్ప ఐక్యత యుండును.

బి. నేటి సమాజము ఈ సూత్రాన్ని పాటించవలసిన బాధ్యత ఎంతైనా యున్నది.

3. "దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువ బడినవారికి మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగు చున్నవని యెరుగుదుము" (రోమా 8:28).

ఎ. మనం దేవుని ప్రేమించాలి. ఆయన యందు ప్రగాఢనమ్మిక కలిగియుండాలి.

బి. దేవుడేమి చేసినా మనమేలు కొరకేయని తలంచాలి.

4. "మోస పోకుడి, దేవుడు వెక్కిరింపబడడు; మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును. ఏలాగనగా తన శరీరేచ్ఛలను బట్టి విత్తువాడు తనశరీరము నుండి క్షయమను పంట కోయును, ఆత్మను బట్టి విత్తువాడు ఆత్మనుండి నిత్యజీవమను పంట కోయును. మనము మేలుచేయుట యందు విసుగక యుందము. మనము అలయక మేలు చేసితిమేని తగిన కాలమందు పంట కోతుము" (గలతీ 6:7-9).

ఎ. అనేకులు ఈ సూత్రమును ఎరుగరు.

బి. మన క్రియలను బట్టి మన నిత్యగమ్యము నిర్దేశించబడతాది.

5. "ఒకడు సర్వలోకమును సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొనుట వానికేమి ప్రయోజనము? మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగా ఏమి ఇయ్యగలడు?" (మార్కు 8:36-37).

ఎ. నీ ఆత్మను పోగొట్టుకొంటే, అంతా పోగొట్టుకొన్నట్టే.

బి. ప్రజలు తమ ఆత్మను గూర్చి ఎందుకు మరతురు?

ముగింపు : మనము సరియైన సూత్రాలను బట్టినడిస్తే సరిగా జీవిస్తాము. సరియైన నిత్యగమ్యం చేరుకొంటాము.

- కెన్ టైలర్.

# నేనొక వింత మనుష్యుని కలిసాను

## (I met the strangest Man)

- బైబిలు దేవుని వాక్యమని నమ్ముచున్నట్లు అతడునాతో చెప్పాడు, గాని దానిని ఎన్నడు చదువడు.
- సంఘసభ్యులు నిజంగా సమర్పించుకొని పనిచేస్తే సంఘము మరింత బలముగా యుంటాదన్నాడు, గాని అతడాపని చేయడు.
- సంఘ కూటములు స్తుతించడానికి, హెచ్చరిక చేయడానికి మంచి అవకాశములన్నాడు గాని ఎన్నడు హాజరవ్వడు.
- యువకులకు మంచి విలువలు ఉపదేశించాలన్నాడు గాని, వాటిని ఎన్నడు పాటించడు.
- ప్రభువు కోరినట్లుగా సంఘము పనిచేయడం లేదన్నాడు, గాని అతడు పనిచేయడు.
- దేవుడు ప్రార్థనలు విని వాటికి జవాబిస్తాడన్నాడు గాని తానెన్నడు ప్రార్థించడు.
- ప్రభువు తిరిగి వచ్చుచున్నట్లు అతనికి తెలుసన్నాడు గాని ప్రభువు ఎన్నడు రాడన్నట్లే అతడు ప్రవర్తిస్తాడు!

# ఐక్యతను గూర్చి కొన్ని తలంపులు

## (Some Thoughts on Unity)

- Don W. Walker

"సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంతమేలు! ఎంత మనోహరము!" అని కీర్తన కారుడు వ్రాసాడు (కీర్తన 133:1). కొన్ని సంగతులు మంచివేగాని మనోహరమైనవి కావు. సంఘ క్రమశిక్షణ దానికొక ఉదాహరణ. మరల కొన్ని సంగతులు మనోహరమైనవే గాని మంచివికావు. పాపము దానికొక ఉదాహరణ (హెబ్రీ 11:25). గాని సహోదరులు ఐక్యత కలిగి నివసించుట మేలు, మనోహరము కూడాను!

నేను చేసిన పని దేవునికి మహిమ తెచ్చునదిగా యుంటే అది ఎంతో మనోహరమైనది. మరల దేవునికి మహిమ తెచ్చువారితో సహవాసము కలిగియుంటే అది ఇంకా మేలు.

ఐక్యతను భంగపరచువారిని గూర్చి బైబిలు చెప్పు దానిని గమనిస్తే దేవుని దృష్టిలో ఐక్యత ఎంత ప్రాముఖ్యమైనదో గ్రహించుకొన గలము. సామెతలు 6:16-19లో దేవునికి అసహ్యమైన ఆరులేక ఏడు సంగతులను గూర్చి చెప్పబడినది. "యెహోవాకు అసహ్యములైనవి ఆరుగలవు. ఏడును ఆయనకు హేయములు. అవేవనగా అహంకార దృష్టియు, కల్లలాడు నాలుకయు, నిరప రాధులను చంపు చేతులును దుర్యోచనలు యోచించు హృదయమును కీడు చేయుటకు త్వరపడి పరుగులెత్తు పాదములును, లేని వాటిని పలుకు అబద్ధసాక్షియు, అన్నదమ్ములలో జగడము పుట్టించువాడును". అపొస్తలుడైన పౌలు ఇట్లు వ్రాసాడు : "సహోదరులారా, మీరు నేర్చుకొనిన బోధకు వ్యతిరేకముగా భేదములను ఆటంకములను కలుగజేయు వారిని కనిపెట్టి యుండుడని మిమ్మును బతిమాలు కొనుచున్నాను. వారిలోనుండి తొలగిపోవుడి" (రోమా 16:17).

సహవాసము యొక్కస్థాయిని యోహాను ఇట్లు వివరించాడు : "ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడిచిన యెడల మనము అన్యోన్య సహవాసము గలవారమై యుందుము" (I యోహాను 1:7). క్రీస్తుయొక్క బోధ సహవాసములో గొప్ప పాత్రవహించును. నిజానికి ఆయన బోధలేకపోతే సహవాసమేలేదు. అందువలన "నీయందు భయ భక్తులు గలవారందరికిని నీ ఉపదేశములను అనుసరించువారికిని నేను చెలికాడను" అని చెప్పే రీతిగా మనలో ప్రతివాడు నడుచుకొనవలెను (కీర్తన 119:63).

- డాన్ వాకర్

# యేసు నీ యింటికి వస్తే...?

ఒకటి రెండు దినాల మట్టుకు యేసు నీ యింటికి వస్తే
అనుకోకుండా ఆయన వస్తే, నీవేమి చేస్తావు? ఆయన
రావడం చూచి, చేతులు చాచి ఆ పరలోక అతిథిని నీ
గుమ్మము దగ్గరే ఎదుర్కొందువా? లేదా ఆయనను లోనికి
ఆహ్వానించకముందు కొన్ని మేగజైనులు కాల్చివేసి బైబిలును
ముందుంచి, కొన్ని సంగతులను అటు యిటు మార్చి
ఆయనను లోపలికి రమ్మంటావా?


అంత ప్రఖ్యాత అతిథికి నీ యింటిలో మంచి గదినే
యిస్తావని నాకు తెలుసు, ఆయనకు ప్రతిపూట రుచిగల
వంటకాలనే వడ్డిస్తావు; మరియు ఆయన నీ యింటికి
వచ్చినందుకు చాల సంతోషం అని పదే పదే చెప్తావు
ఆయనకు సేవ చేయడం మరింత గొప్ప భాగ్యం అని
చెప్తావు. కాని నీ యింట్లో సంభాషణ ఎట్లుంటాది? భోజనం
దగ్గర ప్రతిసారి కృతజ్ఞత చెల్లించడం కష్టమౌతాదా?

ఆయన నిరంతరం నీ యింట్లో వుండడానికి సంతోషిస్తావా?
లేదా ఆయన చివరకు వెళ్ళిపోయినప్పుడు అమ్మయ్య! అని
వూపిరి పీల్చుకొంటావా? నిజానికి యేసు నీతో కాలం
గడపడానికి వస్తే నీవేమి చేస్తావో తెలిసికొనడం మంచిదే.

# వాక్యోపదేశము యొక్క ఉద్దేశ్యము

## (The Purpose of Preaching)

- J.C. Choate



**పరిచయము:**

1. దేవుని వాక్యాన్ని పంచుకొనుటయే వాక్యోపదేశము.

2. అది ప్రసంగ వేదికగాని, రేడియో గాని, టి.వీ. ద్వారా గాని జరిగించవచ్చును.

3. గాని దాని ప్రయోజనం యేమిటి?

**చర్చ:**

1. ప్రసంగము స్వార్థాన్ని గూర్చి యుండకూడదు (2 కొరింథీ 4:5).

2. నీ చదువును ప్రదర్శించుకొనుటకు కాదు (I కొరింథీ 2:1-5).

3. వినోదము కొరకు కాదు (I కొరి 2:2).

- ఛలోక్తులు, జోకులు వేయుట కొరకు కాదు.
- ముసలమ్మ ముచ్చటలు, పిట్ట కథలు కొరకు కాదు.

4. జనాదరణ పొందుటకు కాదు (I కొరింథీ 4:9-13).

5. ఆర్థిక లాభము పొందుటకు కాదు (I కొరింథీ 4:12).

6. అబద్ధ సిద్ధాంత వ్యాప్తి కొరకు కాదు (గలతీ 1:7-9).

**వ్యాకోపదేశము యొక్క ప్రయోజనము**

1. యేసు దాన్ని ఆజ్ఞాపించారు (మార్కు 16:15)

2. దేవుని వాక్యాన్ని బోధించుటకు (2 తిమో 4:2).

3. సువార్త వ్యాప్తి కొరకు (అపొ.కా. 8:4).

4. వాక్య జ్ఞానాభ్యాసము చేయుటకొరకు (మత్త 28:19; రోమా 10:15-17).

5. క్రీస్తును ఘనపరచుట కొరకు (I కొరి 1:23).

6. అసత్యాన్ని ఖండించుట కొరకు (2 తిమో 4:2).

7. భక్తి హీనులను సరిదిద్దుట కొరకు (I కొరింథీ 5).

8. ప్రజలను రక్షణలోనికి నడిపించుట కొరకు (I కొరి 5:11).

**ముగింపు :**

- దేవుడు మనకొక పని అప్పగించారు (మార్కు 16:15).

- దేవుని వాక్యాన్ని బోధించడం మనపని.

- తదుపరి ఫలితాన్ని ఆయనే యిస్తారు.

- బోధించేటప్పుడు బోధకుడుగాక, అతని వర్తమానము విలువలైనది, శక్తివంతమైనది.

- నమ్ము ప్రతివానిని రక్షించుటకు సువార్త దేవుని శక్తియై యున్నది (రోమా 1:16)

*- జె.సి. ఛోట్*

## The Doorkeeper's Prayer

*Almighty God,*

*Dwell in me,*
*Open my heart*
*On this day,*
*Route and guide,*
*Keeping me*
*Ever*
*Excelling with*
*Patience*
*Even*
*Rejoicing*

*In peace and harmony*
*Never failing Him as*

*God's helper.*
*Openly*
*Devotedly,*
*Saying,*

*Help me*
*Overcome*
*Utter indifference.*
*Strengthen me to carry on*
*Each daily task.*

**- Vida B. Howard Cole.**

# పేతురు పోపై యుండెనా?

## (Was Peter a Pope?)

\- Royce Frederick

యేసు తన సంఘముపై పోపును నియమించు అధికారమును ప్రజలకు యిచ్చినట్లు ఆయన బైబిలు నందు చెప్పెనా? మత సంబంధమైన ఏ ప్రశ్నయైననూ మనము తప్పక మొదట బైబిలును చదివి ఆ ప్రశ్నను పరిశీలించాలి (1 థెస్స 5:21:II యోహాను 9). మరియు ప్రేమతో సత్యమును మాట్లాడవలెను (ఎఫెసీ 4:15).

### కథోలిక్ వారి వాదన

పేతురు తమ మొదటి పోప్ అని, మరియు పారంపర్యముగా ఆ క్రమములోనే నేటి వరకునూ పోప్‌లు అందరూ ఎన్నిక చేయుబడుచున్నట్లు కేథలిక్ వారు బోధించుచున్నారు. పోపు భూమిపై సంఘమునకు శిరస్సని వారి వాదన. కథోలిక్ సంఘము పేతురు పైనే కట్టబడినదని బోధించుచు దానికి ఆధారముగా మత్తయి 16:18 వాక్యమును చూపుచున్నారు. గనుక మనము మత్తయి 16:13-19, మరికొన్ని యితర లేఖనములను చదివి వారి బోధనలను పరిశీలింతము.

"యేసు ఫిలిప్పుదైన కైసరయ ప్రాంతములకు వచ్చి - మనుష్య కుమారుదెవడని జనులు చెప్పుకొనుచున్నారని తన శిష్యులను అడుగగా వారు కొందరు బాప్తిస్మమిచ్చు యోహానని యు, కొందరు ఏలీయా అనియు, కొందరు యిర్మియా అనియు లేక ప్రవక్తలలో ఒకడనియు చెప్పుకొనుచున్నారనిరి. అందుకాయన - మీరైతే నేను ఎవడనని చెప్పుకొనుచున్నారని వారి నడిగెను. అందుకు సీమోను పేతురు నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువని చెప్పెను. అందుకు యేసు - సీమోను బర్‌యోనా, నీవు ధన్యుడవు, పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలుపరచెనే కాని నరులు నీకు బయలు పరచలేదు. మరియు నీవు పేతురువు; ఈ బండ మీద నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవని నీతో చెప్పుచున్నాను. పరలోకరాజ్యము యొక్క తాళపుచెవులు నీకిచ్చెదను, నీవు భూలోకమందు దేని బంధించుదువో అది పరలోక మందును బంధింపబడును, భూలోకమందు దేని విప్పుదువో అది పరలోకమందును విప్పబడునని అతనితో చెప్పెను" (మత్తయి 16:13-19).

పేతురు యేసును ఒప్పుకొనెను. దేవుని

శక్తి చేత యేసు చేసిన అద్భుతములను పేతురు చూచెను. యేసు యొక్క ఆశ్చర్యకరమైన బోధలను వినెను. మరియు ఆయన యొక్క పాపరహిత, నిస్వార్థ జీవితమును చూచెను. యేసు "క్రీస్తు" (అభిషిక్తుడు) అని, ఆయన సజీవుడైన దేవుని కుమారుడనియు పేతురునకు తెలియును. యేసును ఒప్పుకొనుటకు పేతురు సిగ్గుపడలేదు.

యేసు పేతురును ఒప్పుకొనెను. "మనుష్యుల యెదుట నన్ను ఒప్పుకొను వాడెవడో పరలోకమందున్న నా తండ్రి యెదుట నేనును వానిని ఒప్పుకొందును. మనుష్యుల యెదుట ఎవడు నన్ను ఎరుగననునో వానిని పరలోకమందున్న నా తండ్రి యెదుట నేనును ఎరుగనందును" (మత్త 10:32-33) అని యేసు వాగ్దానము చేసెను. అందును బట్టి పేతురు యేసును ఒప్పుకొనిన తరువాత "మరియు నీవు పేతురువు" అని చెప్పుట వలన యేసు తన వాగ్దానమును నెరవేర్చెను.

"ఈ బండమీద" నా సంఘమును కట్టుదునని యేసు వాగ్దానము చేసెను. పేతురు అనగా రాయి అని అర్థము. ఈ బండ మీద అనగా "పేతరు మీద" అని కథోలిక్ సంఘము బోధించుచున్నది. కాని యేసు ఆలాగున బోధించలేదు. అయితే క్రొత్త నిబంధన గ్రీకు భాషలో వ్రాయబడినదని జ్ఞాపకము చేసికొనుట అవుసరము. "పేతురు" అనేమాట "పెట్రాస్" (Petros) అనే గ్రీకు పదమునుండి తర్జుమా చేయబడినది. పెట్రాస్ పురుషలింగము. "బండ" అను పదము "పెట్రా" (Petra) అనే గ్రీకు పదమునుండి తర్జుమా చేయబడినది. పెట్రా స్త్రీ లింగమై యున్నది. పెట్రా (బండ) అనగా పెద్ద రాయి, బండ లేక పాషాణము. "... ఈ బండ మీద నా సంఘమును కట్టుదును..." యేసు ఏ బండమీద తన సంఘమును కట్టెనో అది పేతురు కంటెను మరియు యే ఇతర వ్యక్తి కంటెను కూడ గొప్పదైయున్నది. యేసు తన సంఘమును కట్టిన బండ యేదనగా "సజీవుడగు దేవుని కుమారుడైన క్రీస్తువు" అని పేతురు యేసును ఒప్పుకొనిన వాస్తవమే. "వేయబడినది తప్ప, మరియొక పునాది ఎవడును వేయనేరడు; ఈ పునాది యేసుక్రీస్తే" (1 కొరింథి 3:11).

పరలోక రాజ్యపు తాళపు చెవులు పేతురునకు ఇచ్చెదనని యేసు వాగ్దానము చేసెను. గనుక భూమిపై దేనినైననూ బంధించుటకును, విప్పుటకును పేతురు పరలోకపు అధికారమును పొందెను. ఈ అధికారము అపొస్తలులందరికి చెందునని యేసు చెప్పెను. "భూమి మీద మీరు వేటిని బంధింతురో, అవి పరలోకమందును బంధింపబడును; భూమి మీద మీరు వేటిని విప్పుదురో అవి పరలోకమందును విప్ప బడునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (మత్తయి 18:18). దీని భావము అపొస్తలులు తమకిష్టమైన బోధలను

చేయువచ్చునని కాదు; గాని యేసు పరమునకు వెళ్లుటకు ముందు అపొస్తలులకు ఇట్లు చెప్పెను. "అయితే ఆయన, అనగా సత్య స్వరూపియైన ఆత్మ వచ్చినపుడు మిమ్మును సర్వసత్యము లోనికి నడిపించును. ఆయన తనంతట తానే యేమియు బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియుజేయును'' (యోహాను 16:13). యేసు పునరుత్థానుడైన తరువాత అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయములో పేతురు మరియు మిగిలిన అపొస్తలులు మొదటిసారిగా సువార్త ప్రకటన చేయుచు పరలోకరాజ్యపు తాళపు చెవులను ఉపయోగించుట కారంభించిరి. కావున యేసు తన సంఘమును పేతురుపై కట్టినట్లు గాని లేక పేతురును 'పోపు'గా నియమించినట్లు గాని మత్తయి 16:18లో ఆయన బోధించలేదు.

## పేతురు పోపు కాదు

పేతురు వివాహితుడు. కథోలిక్ సంఘము తమ పోపు వివాహము చేసికొనుటకు అనుమతించదు. కాని అపొస్తలుడైన పేతురునకు భార్య కలదు. "తరువాత యేసు పేతురింటిలో ప్రవేశించి జ్వరముతో పడియున్న అతని అత్త (భార్య తల్లి)ను చూచి..." (మత్తయి 8:14, మార్కు 1:30, లూకా 4:38). అపొస్తులుడైన పౌలు వివాహము చేసికొనలేదు గాని వివాహము చేసికొనుటకు అధికారము కలదని ఆయన మాటలలో గ్రహించగలము. "తక్కిన అపొస్తలులవలెను, ప్రభువుయొక్క సహోదరుల వలెను, కేఫా వలెను విశ్వాసు రాలైన భార్యను వెంటబెట్టుకొని తిరుగుటకు మాకు అధికారము లేదా?" (1 కొరింథి 9:5). పేతురును కేఫా అని పిలిచినట్లు యోహాను 1:40-42లో చూడగలము. పై లేఖనములు పేతురు వివాహితుడని తెలియజేయుచున్నవి. ఇందును బట్టి పేతురు కథోలిక్ పోపులకుండు అర్హతలలో ఒకదానికి లోబడి యుండలేదని తెలియుచున్నది. విశ్వాసము నుండి తొలగి పోయిన కొందరు అనుసరించు బోధలలో వివాహమును నిషేధించుట ఒకటని I తిమోతి 4:1-3లో అపొ॥పౌలు ముందుగనే చెప్పెను.

తన యెదుట మానవులు సాగిల పడుటను పేతురు తిరస్కరించెను. అయితే కథోలిక సంఘ 'పోపు' ప్రజలకు తన యెదుట మాట్లాడుచూ ఏమి చెప్పెనో ఈ సందర్భములో ఆలోచించుదము. "పేతురు లోపలికి రాగా కొర్నెలీ అతనిని ఎదుర్కొని అతని పాదముల మీదపడి నమస్కారము చేసెను. అందుకు పేతురు నీవు లేచి నిలువుము, నేను కూడ నరుడనే...'' (అపొ॥కా॥ 10:25-26). భూమిపై ఏ మానవుని లేక విగ్రహమును మనము పూజింపరాదు. మత్తయి 4:10లో "...ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి ఆయనను మాత్రము సేవింపవలెను.." అని యేసు చెప్పెను. పేతురు ఎవరి చేతను పూజింప బడుటకు యిష్టపడి యుండలేదు. గావున అతడు

మనుష్యులచేత మత సంబంధముగా పూజ లందుకొనుచున్న పోపులలో చేరినవాడు కాడు.

మొదటి శతాబ్దపు క్రైస్తవులు పేతురును ఒక పోపుగాగౌరవించి యుండలేదు. అపొ.కా. 11:3లో యూదుల నుండి క్రైస్తవులయిన వారు పేతురును అన్యులతో కలసి భోజనము చేసినందుకు నిందించిరి. అప్పుడు పేతురు యేసుక్రీస్తు ద్వారా నిత్యజీవము పొందుటకు అన్యులను కూడ దేవుడు పిలిచి యున్నాడని వారికి బోధించెను (అపొ.కా. 11:4-18). దేవునికి భయపడక మనుష్యులకు భయపడి వెనుకతీసి వేరైనందుకు పేతురును అపొ॥పౌలు గద్దించెను (గలతి 2:11-12). (అపొస్తలులు తమ బోధయందు దోషరహితముగా నుండుటకు దేవుడే కారణము. అయిననూ వారు ప్రవర్తన యందుపడిపోవు అవకాశము కలదని గ్రహించుదము. (1 కొరింథి 9:27 చూడుము). పేతురును నిందించుటలో క్రైస్తవులు చూపిన ధైర్యము వారతనిని పోపుగా గౌరవించుటలేదని తెలియచున్నది.

## అపొస్తలులందరు అధికారములో సమానులే

అపొస్తలులందరిలో పేతురు ముందుండేవాడనునది నిశ్చయము. పేతురు శీఘ్రముగా మాట్లాడుతూ మంచి నాయకత్వ సమర్థత కలిగినవాడు. అయిననూ వీటిని బట్టి పేతురు అందరికంటె ఎక్కువ అధికారము గలవాడని కాదు. వాస్తవమునకు ఒక సందర్భములో అపొస్తలులు పేతురును మరియొక అపొస్తలుని సంఘమును బలపరచుటకు పంపించిరి. "సమరయ వారు దేవుని వాక్యము అంగీకరించిరని యెరూషలేములోని అపొస్తలులు విని పేతురును యోహానును వారి యొద్దకు పంపిరి" (అపొ.కా. 8:14). "దాసుడు తన యజమానుని కంటె గొప్పవాడు కాదు, పంపబడినవాడు తన్ను పంపినవానికంటె గొప్పవాడు కాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (యోహాను 13:16). యేసు చెప్పిన మాటలను బట్టి పేతురు, యోహాను తమను సమరయకు పంపిన మిగిలిన అపొస్తలుల కంటె గొప్పవారు కాదని తెలియుచున్నది. క్రింది లేఖనములు కూడా అపొస్తలులందరు సమానులేనని తెల్పుచున్నవి. (మత్తయి 19:28, అపొ॥కా॥ 2:42, II కొరింథి 12:11-12).

## పేతురు మొదటి పోపు అనుట మానవ సాంప్రదాయము

పేతురు రోమాకు వెళ్లి మొదటి పోపు ఆయెనని కథోలిక సంఘము బోధించు చున్నది. కాని క్రొత్త నిబంధన ఆలాగున బోధించుటలేదు. పారంపర్యాచారములు ఒకడు దేవునికి విధేయుడు కాకుండునట్లు చేయునని యేసు చెప్పెను. "అందుకాయన - మీరును మీ పారంపర్యాచారము నిమిత్తమై దేవుని ఆజ్ఞను ఎందుకు అతిక్రమించు చున్నారు?" (మత్తయి 15:3) అని యేసు

వారిని గద్దించెను. ఏ విధమైన పారంపర్యాచారములు మనపై అధికారము చూపుటకు మనము అనుమతించరాదు.

పోప్ అనుబిరుదును ధరించుట యేసు ఆజ్ఞను తిరస్కరించుటయే. మత సంబంధముగా "తండ్రి" అను బిరుదును ధరించుటను గూర్చి యేసు ఈలాగున చెప్పెను. "మరియు భూమిమీద ఎవనికైనను తండ్రి అని పేరుపెట్టవద్దు; ఒక్కడే మీ తండ్రి; ఆయన పరలోకమందున్నాడు.'' (మత్త 23:9). "పోప్" అనగా "తండ్రి" అని అర్థము. కేథలిక్ సంఘ పోపును ఆయన అనుచరులు తరచుగా ''పరిశుద్ధ తండ్రి'' అని పిలుచుచున్నారు. యేసుక్రీస్తు ఆజ్ఞను తిరస్కరించి అట్టి బిరుదును ఎన్నడూ పేతురు ధరించి యుండలేదు.

## పేతురు ఎన్నడూ తానొక పోపునని చెప్పుకొనలేదు.

"యేసుక్రీస్తు అపొస్తలుడను" అని తప్ప మరి ఏ విధమైన బిరుదులు పేతురు ధరించి యుండలేదు. (1 పేతురు 1:1, II పేతురు 1:1).

క్రీస్తే తన సంఘమునకు శిరస్సు. క్రీస్తు సంఘమునకు భూమిపైన ఒకరు, పరలోకమందు మరియొకరు శిరస్సులుగా లేరు. తన సంఘమునకు భూమిపై పేతురు లేక మరి ఏ యితర వ్యక్తిని శిరస్సుగా యేసు నియమించి యుండలేదు. యేసు పరలోకమునకు ఆరోహణమయిన తరువాత పౌలు ఈలాగున చెప్పెను :

"సంఘము అనుశరీరమునకు ఆయనే శిరస్సు; ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము, ఆయన ఆదియైయుండి మృతులలో నుండి లేచుటలో ఆది సంభూతుడాయెను" (కొలస్స 1:18). దేశ స్థాయిలోగాని లేక ప్రపంచస్థాయిలో గాని భూమిపై సంఘమునకు ముఖ్య కేంద్రములను ఏర్పరచుకొనుటకు మనుష్యులకు అధికారము లేదు. క్రీస్తు సంఘమునకు శిరస్సు అయిన క్రీస్తు పరలోకమందున్నారు. మరియు ముఖ్యకేంద్రము కూడ అచ్చటనే యున్నది. స్థానిక సంఘము భూమిపైన ప్రాంతీయ జాతీయ మరియు అంతర్జాతీయ సంస్థలకు జవాబు దారి కాదు. ప్రతీ స్థానిక సంఘము యేసు యొక్క, క్రొత్త నిబంధనలోని ఆత్మపూర్ణులయిన లేఖకుల యొక్క ఆజ్ఞలకు లోబడవలెను. క్రీస్తుకు లోబడిన స్థానిక సంఘమే క్రీస్తు సంఘము. ఏ స్థానిక సంఘమైనను మానవ బోధలకు, అధికారమునకు లోబడినచో ఆ సంఘము మనుష్యులదే కాని క్రీస్తుది కాదు.

మతాధికార విషయములలో నీవు క్రీస్తు యొక్క క్రొత్త నిబంధనకు లోబడుచున్నావా? లేక మనుష్యుల బోధలు మరియు ఆజ్ఞలకు లోబడుచున్నావా?

**– రోయస్ ఫ్రెడరిక్.**

# Delicate, Fragile Treasures

Have you seen them?
Those fragile,
minutely designed,
exquisitely colored,
flowers
God created?

Some are so tiny,
so thin of fabric,
so easy to be broken,
If I had made such fragility
I Would have built around them
thick glass cases,
Protecting them day and night
From nature's harsh
and careless touch.

But God had different thoughts:
He planted treasures
- Delicate, fragile treasures -
In the desert's heat
and barrenness,
In the tundra's cold
and wasted wilds,
In the jungle's wet
and monstrous growth,

And everywhere
God's jewels
survive
and thrive,
and seem doubly,
triply,
precious
because they live
where fragile gems should never grow,
And in those wild and barren soils
They speak of God.


**- Betty Burton Choate**

# ప్రమాణము చేయుటను గూర్చి

## (Jesus Teaching Regarding Oaths)

(మత్తయి 5:33-37)

- Joshua Gootam



యేసు ప్రభువు మత్తయి 5:33-37లో యిట్లు బోధించారు : "నీవు అప్రమాణము చేయక నీ ప్రమాణములను ప్రభువునకు చెల్లింపవలెనని పూర్వీకులతో చెప్పబడిన మాట మీరు విన్నారు గదా, నేను మీతో చెప్పునదేమనగా - ఎంత మాత్రము ఒట్టు పెట్టుకొనవద్దు; ఆకాశము తోడనవద్దు; అది దేవుని సింహాసనము. భూమి తోడన వద్దు, అది ఆయనపాద పీఠము. యెరూషలేము తోడన వద్దు, అది మహారాజు పట్టణము. నీ తలతోడని ఒట్టు పెట్టుకొనవద్దు, నీవు ఒక వెండ్రుకనైనను తెలుపుగా గాని నలుపుగాగాని చేయలేవు. మీ మాట అవునంటే అవును, కాదంటేకాదు అని యుండవలెను; వీటికి మించునది దుష్టుని నుండి పుట్టునది."

యూదులు ప్రమాణములు చేయుటకు అలవాటుపడిన వారు. కొన్ని చట్ట సంబంధమైన ప్రమాణములు మరికొన్ని మతసంబంధమైన ప్రమాణములు వారికి ఉండేవి. "ఒకడు యెహోవాకు మ్రొక్కుకొనిన

యెడల లేక, తాను బద్ధుడగుటకు ప్రమాణము చేసిన యెడల, అతడు తన మాట తప్పక తన నోటనుండి వచ్చిన దంతయు నెరవేర్చవలెను" అని మోషే చెప్పి యున్నాడు (సంఖ్యా 30:2). ద్వితీ 23:21 మరియు ప్రసంగి 5:2-5 వరకు దయచేసి చదువండి. మరల "నీదేవుడైన యెహోవా నామమును వ్యర్థముగా నుచ్చరింపకూడదు; యెహోవా తన నామమును వ్యర్థముగా నుచ్చరింపువానిని నిర్దోషిగా ఎంచడు" అనునది పది యాజ్ఞలలో ఒకభాగమైయున్నది (నిర్గమ 20:7). పాత నిబంధనకాలములో ప్రజలు వ్యర్థ ప్రమాణములు చేయరాదని చెప్పబడినది. ఒకవేళ వారు ప్రమాణము చేసినా, మ్రొక్కు కొనినా వాటిని నెరవేర్చాలని తీవ్రంగా హెచ్చరింపబడినది.

## అబద్ధ ప్రమాణము చేయవద్దు

నీవు అప్రమాణము చేయవద్దని యేసు ప్రభువు చెప్పారు. అంటేనీవు అబద్ధ ప్రమాణము చేయవద్దని ఆయన అభిప్రాయము. మరియు దేవుని నామమును వ్యర్థముగా నుచ్చరించకూడదను ఆజ్ఞను యూదులు ఎరిగియే యుండిరి. శాస్త్రులు, పరిసయ్యులు ప్రమాణము చేసినవాడు దేనిని బట్టి ప్రమాణము చేసాడో దానిని బట్టి ఆ ప్రమాణమును అతడు నెరవేర్చాలో వద్దో నిర్ణయించేవారు. యేసు ప్రభువు వారి ఆచారములను ఖండించారు : "అయ్యో అంధులైన మార్గదర్శకులారా, ఒకడు దేవాలయము తోడని ఒట్టు పెట్టుకొంటే అందులో ఏమియులేదుగాని, దేవాలయములోని బంగారముతోడని ఒట్టుపెట్టుకొంటేవాడు దానికి బద్ధుడని మీరు చెప్పుదురు. ఏదిగొప్పది? బంగారమా? బంగారమును పరిశుద్ధపరచు దేవాలయమా?" (మత్తయి 23:16-22).

అబద్ధ ప్రమాణము దేవుని పేరిటచేసినను, పరిశుద్ధ వస్తువులను బట్టి చేసినను అది అబద్ధ ప్రమాణమేయగును. అందువలన యేసు శిష్యులు అప్రమాణము చేయక ఎల్లప్పుడు సత్యమునే చెప్పవలెనని ఆయన బోధించారు. వారిమాట అవునంటే అవునని, కాదంటే కాదని ఎల్లవేళలా యుండాలి. గాని వారిమాటల యదార్థతను నమ్మించడానికి వారు దేవుని నామాన్ని బట్టి ఒట్టు పెట్టుకోనక్కర్లేదు.

యేసు ప్రభువు మాటలనే ఇంచుమించుగా భక్తుడైన యాకోబు వ్రాసాడు: "నా సహోదరులారా, ముఖ్యమైన సంగతి ఏదనగా, ఆకాశము తోడనిగాని, భూమితోడని గాని, మరిదేనితోడని గాని ఒట్టుపెట్టుకొనక, మీరు తీర్పు పాలు కాకుండునట్లు అవునంటే అవును, కాదంటే కాదు అని ఉండవలెను" అని అతడు వ్రాసాడు (యాకోబు 5:12). క్రైస్తవులు ఎల్లవేళలా సత్యాన్నే చెప్పాలి. అంతకు

మించిగాని లోపించిగాని యుండునది దుష్టునినుండి పుట్టునది. దేవుని నామమును బట్టి ప్రమాణము చేయుట బహిష్కరింప బడలేదుగాని, ఏరకమైన ప్రమాణము అవసరం లేనంతగా క్రైస్తవులు ఎల్లవేళలా సత్యమునే చెప్పాలని యేసు ప్రభువు యొక్కయు, యాకోబు యొక్కయు భావమై యున్నది.

పాత నిబంధన కాలంలో ఇశ్రాయేలీయులు, "నీ దేవుడైన యెహోవాకు భయపడి ఆయనను సేవించి ఆయన పేరట ప్రమాణము చేయవలెను" అని ఆజ్ఞాపింప బడిరి (ద్వితీ 6:13, 10:20). అది అట్లుండగా దేవుడు "నా నామమును బట్టి అబద్ధ ప్రమాణము చేయకూడదు; నేను యెహోవాను" అని వారిని హెచ్చరించెను (లేవీ 19:12).

అప్రమాణము చేయుటను దేవుడు ఖండించారు. అది దేవుని యెడల చూపు భయంకర భక్తిహీనత యగును. అప్రమాణము చేయువాడు దేవుని నామమును వ్యర్థముగా నుచ్చరించిన వాడగును. దావీదు ఇట్లనుచున్నాడు : "యెహోవా పర్వతమునకు ఎక్కదగిన వాడెవడు? ఆయన పరిశుద్ధ స్థలములో నిలువదగిన వాడెవడు? వ్యర్థమైన దానియందు మనస్సు పెట్టకయు, కపటముగా ప్రమాణము చేయకయు, నిర్దోషమైన చేతులును శుద్ధమైన హృదయమును కలిగి యుండువాడే' (దా.కీర్త 24:3,4).

దేవుని నామమును బట్టి ప్రమాణము చేయువాడు దేవునినే ఒకసాక్షిగా పిలుచుచున్నాడు. అందువలన అతడు



మరింత నిశ్చయముగా తాను చేసిన ప్రమాణమును నెరవేర్చబద్ధుడగును. సొలోమోను యిట్లనుచున్నాడు: "నీవు దేవునికి మ్రొక్కుకొని చెల్లింపకుండుటకంటె మ్రొక్కుకొనకుండుటయే మేలు" (ప్రసంగి 5:4,5). కొందరు నిష్కారణంగా ఒట్టుపెట్టుకొంటారు. అదొక దురలవాటు, కొందరు నోరు విప్పితే అబద్ధాలు చెబుతారు. వారు చెప్పేది నిజమని నమ్మించుటకు నానా ఒట్లు పెట్టుకొంటారు. అట్టిది దేవునికి హేయమైన విషయం. అది దుష్టుని నుండి పుట్టునదియని యేసు ప్రభువు చెప్పారు.

## దేని తోడు అనవద్దు

ఆకాశము తోడని వద్దని ప్రభువు చెప్పారు. ఆకాశము తోడనుటలో నిజానికి దేవుని తోడనిచెప్పుటయే. ఆకాశమను మాట పరలోకాన్ని సూచించుచున్నది. అది దేవుని సింహాసనము. భూమితోడని చెప్పినా, దేవుని తోడన్నట్లే లెక్క; ఏలయనగా భూమి ఆయన పాద పీఠము. 'భూమియు దాని సంపూర్ణతయు, లోకమును దాని నివాసులును యెహోవావే" (కీర్తన 24:1). యెరూషలేము తోడనవద్దు అని ఆయన చెప్పారు. యూదులకు అక్కడ దేవాలయమున్నది. అది పరిశుద్ధ పట్టణము. "ఒక నది కలదు, దాని కాలువలు దేవుని పట్టణమును, సర్వోన్నతుని మందిరపు పరిశుద్ధ స్థలమును సంతోష పరచుచున్నవి. దేవుడు ఆ పట్టణములోనున్నాడు. దానికి చలనము లేదు" అని కీర్తన 46:4-5లో వ్రాయబడియున్నది. అలాగే తలతోడని ఒట్టుపెట్టుకొనుట కూడ, దేవుని నామమున ఒట్టుపెట్టుకొనుటయే. ఎందుకనగా మానవునికి తన తలపై ఏ విధమైన శక్తియులేదు. మానవునికి జీవము పోయువాడు దేవుడే. సరిగదా అతని తలలోని ఒక వెంట్రుకను సయితము నలుపుగా గాని తెలుపుగా గాని చేయశక్తిలేనివాడు మానవుడు. నిజానికి దేవుడే మానవుని తలకు జీవమును, ఆ తలను ఎత్తు వానిగాను యున్నాడు (కీర్తన 3:3).

దీనిలో యిమిడి యున్న సూత్రం - ప్రతిదానిలోను మానవుడు దేవుని చూడాలి. సృష్టింపబడినవాడు సృష్టికర్తకు వేరై యుండలేడు. గనుక దేవుడు సృష్టించిన దేనినైనను సాక్షిగా ఏర్పరచుకొని ఒట్టు పెట్టుకొన్నట్లయితే, దేవునిపై ఒట్టుపెట్టుకొన్నట్లే యని యేసుప్రభువు బోధించారు. అందువలన ఒట్టు పెట్టుకొనుట కంటే మీ మాట అవునంటే అవును, కాదంటే కాదు అని యుండవలెను; వీటికి మించునది దుష్టుని నుండి పుట్టనది అని కొండమీద చేసిన ప్రసంగములో ప్రభువు బోధించారు.

నానా విధములైన ప్రమాణములు చేయుటకంటె సత్యము చాలసులువైనది, సూక్ష్మమైనది. అందువలన మన

సంభాషణలో ఎప్పుడు సత్యమునే మనము పలకాలి. అది అవునంటే అవును, కాదంటే కాదన్నట్లుండాలి. అందులో మోసము యేమియు ఉండరాదు. క్రైస్తవుని సంతకం ఎంత విలువో, అతని మాట కూడ అంతే విలువ కలదియై యుండాలి. ఆడినమాట తప్పరాదు. యదార్థ హృదయుడు ఎల్లవేళల సత్యమునే ప్రేమిస్తాడు. అట్టివాని నుండి అతని మాటకంటే ఎక్కువ కోరితే అవమాన పరచినట్లు భావిస్తాడు. అలవాటు చొప్పున అప్రమాణము చేయువాడు పచ్చి అబద్ధికుడు.

## సత్యమే పలకాలి

క్రైస్తవులు యదార్థవర్తనులైయుండాలి. నమ్మకస్థులైయుండాలి. యేసు ప్రభువు దేవుని కుమారుడని నమ్మి, మారు మనస్సు బొంది, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొంది, సంఘారాధనలకు క్రమముగా హాజరయినను ఒకడు సత్యము పలుకకపోతే, తన మాటను నెరవేర్చకపోతే, చేసిన అప్పులను తీర్చకపోతే అతడు నిత్యనాశనమునకు పోయే ప్రమాద మున్నది. "నేను మీతో చెప్పునదేమనగా - మనుష్యులు పలుకు వ్యర్థమైన ప్రతీమాటను గూర్చియు విమర్శదినమున లెక్క చెప్పవలసి యుండును. నీ మాటలను బట్టి నీతిమంతుడవని తీర్పు నొందుదువు, నీ మాటలను బట్టియే అపరాధివని తీర్పు నొందుదువు" అని ప్రభువు చెప్పారు (మత్తయి 12:36).

''మనము ఒకరికొకరము అవయవములైయున్నాము గనుక మీరు అబద్ధమాడుటమాని ప్రతివాడును తనపొరుగు వానితో సత్యమే మాటలాడవలెను' అని అపో.పౌలు వ్రాసాడు (ఎఫెసీ 4:25). గనుక సత్య ప్రవర్తన, సత్య సంభాషణ దేవుని యింటి యొద్దనే ఆరంభము కావాలి. "తీర్పు దేవుని ఇంటి యొద్ద ఆరంభమగు కాలము వచ్చియున్నది; అది మన యొద్దనే ఆరంభమైతే దేవుని సువార్తకు అవిధేయులైన వారి గతియేమవును?". (I పేతురు 4:17). అందువలన క్రైస్తవుని సంభాషణ నమ్మదగినదై యుండాలి. అబద్దము లాడరాదు. ఏలయనగా అబద్ధికులందరు అగ్ని గంధకములతో మండు గుండములో పాలివారవుతారని దేవుని వాక్యము చెప్పుచున్నది (ప్రక 21:8).


మిత్రుడా నీ ప్రవర్తన యెట్లున్నది? నీవు ఆ ప్రమాణములు చేసి నీ పొరుగు వానిని మోసగించావా? మారు మనస్సు పొందు. నిష్కారణంగా ఒట్టుపెట్టుకొనే అలవాటు కలిగి యున్నావా? మారుమనస్సు పొందు. యేసు ప్రభువును నమ్ముకో; పాపక్షమాపణ నిమిత్తం ఆయన నామమున బాప్తిస్మము పొందు ఆయన వాక్యాన్ని బట్టి నీ సంభాషణ, నీ ప్రవర్తన అవునంటే, అవును, కాదంటే కాదు అన్నట్లు తీర్చిదిద్దుకో. దేవుడు నిన్ను తప్పక ఆశీర్వదిస్తాడు.

*- జాషువా గూటం.*

# పేద విధవరాలు

## (Poor Widow, who was Rich)

- Lottie Beth Hobbs



దేవుని యెడల మానవుని విధులు అనగా క్రైస్తవునికి ధనమునకు గల సంబంధమును గూర్చి తెలియ చేయుటకు గాను పేద విధవరాలిని గూర్చిన సాదృశ్యము ప్రభువైన యేసు ద్వారా బైబిలు గ్రంథము నందు చెప్పబడెను (మార్కు 12:41–44).

### 1. దేవుడు, మానవుడు - అతని లౌకిక స్థానము :

దేవునికి, మానవునికి వాని ధనమునకు గల సంబంధము యెన్నడును తప్పించుకో లేనటువంటిది. ఆయన మొదటి కుటుంబమును యేర్పరచినపుడు కూడ వారికి

కలిగిన దానిలో నుండి దేవునికి అర్పణమును అర్పించవలెనని ఆయన ఆజ్ఞాపించెను. క్రైస్తవుడు, వాని ధనము అనే అంశమును గూర్చి ప్రతి క్రైస్తవ వ్యక్తి అనుదిన జీవితములో అనుభవ పూర్వకంగా ఎదుర్కొనుచున్న యొక సమస్య.

## 2. ఇచ్చుటను గూర్చి ప్రభువైన యేసు చూపిన ఆసక్తి.

1. ఆయన కానుక పెట్టె యెదుట కూర్చుండి వారు కానుక పెట్టెలో డబ్బులు వేయుట చూచుచుండెను. ఒక బీద విధవరాలు వచ్చి రెండు కాసులు వేయగా ఆయన చూచెను. దృష్టాంతములతో బోధించుటకు తరుణములుపయోగించు ప్రభువు ఆయన శిష్యులను పిలిచి కానుక పెట్టెలో డబ్బులు వేసిన వారందరి కంటె ఈ పేద విధవరాలు యెక్కువ వేసెనని చెప్పెను.

2. రెండు రకములైన ధనమును గూర్చి ప్రభువైన యేసు చెప్పెను. ఇహలోక సంబంధముగ చూచినట్లయిన ఈ బీద విధవరాలు నిరుపేద, కాని నీతి విషయములో ధనికురాలు. దేవుని యెడల ఐశ్వర్యవంతుడైనట్టివాడు ఇహలోక సంబంధమైన ధనమును కలిగియుండుటలో యేమియు తప్పులేదు. అబ్రాహాము, యోసేపు, యోబులను చూచినట్లయిన వారు దేవునియందు ఐశ్వర్యవంతులై యుండియు మిక్కిలి ఆస్థిగల వారు. మిక్కిలి ఆస్థిగలిగి యుండియు దేవుని కలిగి యుండని వ్యక్తిని గూర్చి దేవుడు వెఱ్ఱివాడా అని అనుచున్నాడు (లూకా 12:15-21). దేవుని యెడల ధనవంతుడుకాక తనకొరకే ధనమును సమకూర్చుకొనువాడు ఆలాగుననే యుండును. దేవునిని కలిగిన వారు ధనము లేనప్పటికి జీవించగలరు. కాని ధనికులు దేవుడు లేకుండ జీవించుట దుర్లభము. ఐశ్వర్యము ఘనతలును, స్థిరమైన కలిమియు, నీతియు నాయొద్ద నున్నవి (సామె 8:18). ఈ పేద విధవరాలుకు రెండు కాసులు మాత్రమే యున్నవి. కాని నీతియు శాశ్వతమైన జీవము ఆమెకు గలవు. ప్రభువైన యేసు రెండు రకములైన ధనమును గూర్చి చెప్పుటను జ్ఞాపకము చేసికొందము. భూమిమీద మీ కొరకు ధనమును కూర్చుకొనవద్దు... పరలోకమందు మీ కొరకు ధనమును కూర్చుకొనుడి (మత్తయి 6:19-20). ఈ ప్రత్యేకమైన భాగములో ధనమును కూడబెట్టుట మంచిది కాదు అని ప్రభువు చెప్పుచున్నట్లు మనము గ్రహించగలము.

ఇచ్చుటను గూర్చి ప్రభువు యెందుకు ఆజ్ఞాపించెను?

1. దేవుని నుండి ఈయబడిన యే ఆజ్ఞయైనను తేలిక స్వభావముతో అనుసరించుటకు ఈయబడలేదు గాని అవి మనకు క్షేమమును కలిగించుటకే ఈయబడెను. ఎట్లు? నీ ధనమెక్కడ

యుండునో అక్కడనే నీ హృదయముండును (మత్తయి 6:21). నిత్యజీవార్థమైన కోరిక కలిగియుండునట్లు మన హృదయములు దానిపై కేంద్రికరింపబడవలెనని ప్రభువు కోరుచున్నారు. ఎట్టి ధనమును సంపాదించు టకు నీ హృదయము ఆశించుచున్నదో దానిని బట్టి నీ హృదయ స్థితిని తెలిసికొనవచ్చును. ఎందుకనగా నీ ధన మెచ్చటయుండునో అచ్చటనే నీ ప్రాణముండును. ఇచ్చుటలో వెనుకబడిన వ్యక్తి ఆత్మీయ జీవితములో అధోగతిలో యున్నాడని గ్రహించవలెను. ఆత్మీయ జీవితములో ముందుకు సాగుచున్న వ్యక్తి దేవుని కార్యములు కొనసాగించుట కొరకు దేవుని కిచ్చుటలో యే మాత్రమును వెనుదీయుడు.

2. క్రీస్తును పోలి మనము జీవించుటకు గాను ఆయన చేసిన త్యాగమును గూర్చి గొప్ప పాఠమును నేర్చుకోవలెను. క్రైస్తవ్యములో ఒక ప్రాముఖ్యమైన విషయము ఇచ్చుట. తండ్రియైన దేవుడు తన కుమారుడైన యేసును లోకములోనికి ఆయన ప్రాణమును, రక్తమును అర్పించుటకు గాను పంపించెను.

3. ఇచ్చుటవలన యింకను యెక్కువగ దేవునితో సన్నిహిత సంబంధమును కలిగియుండి ఆయనను యెక్కువగా ప్రేమించుటకు అవకాశము కలుగును. ప్రేమ త్యాగమును కలిగియుండును. త్యాగము ప్రేమను బట్టి కలుగును. ఇవి రెండును విభజింపబడనేరవు. హృదయ పూర్వకమైనటువంటి త్యాగముతో కూడిన ప్రేమగలవారై యుండవలెనని ఆయన క్రైస్తవ్యము ధనముకంటె హెచ్చుగ హృదయమును, మనస్సును, సమయమును దేవుని కిచ్చుటను గూర్చిన తెలియం జేయుచున్నది. అయితే ఈ పేద విధవరాలిని గూర్చి అంశములో ధనమును యిచ్చుటను గూర్చిన అవసరతను ప్రభువైన యేసు చెప్పుచున్నారు.

4. ప్రపంచమంతటను సువార్త ప్రకటింపబడుటకు మనము ధనమును ఈయవలెను. ఆత్మల రక్షణను గూర్చిన నమ్మిక కలిగియుండిన ఇచ్చుటను గూర్చి కూడ నమ్మవలెను.

5. అవసరతలలో యున్నవారిని ఆదుకొనుటకుగాను మనము ఈయాలి. అవసరతలలో యున్నవారి యెడల నిర్లక్ష్య భావము కలిగియుండిన క్రీస్తు యేసుకు కలిగిన మనసును కలిగి యుండలేము.

## 3. క్రైస్తవుడు ఎంతమట్టుకు ఈయవలెను?

1. మోషే ధర్మశాస్త్ర ప్రకారము పదియవ భాగమును ఈయవలెను. అదియుగాక హృదయమునందు నిశ్చయించుకొనిన దానిని బట్టికూడ ఈయవలెను. కొంతమంది భక్తులైన యూదులు వారి రాబడిలో నాల్గవవంతు,

చివరకు మూడవవంతు కూడ ఇచ్చేవారు. యూదులు రోమా పరిపాలనలో యుండినపుడు దేవునికి దశమభాగము నీయవలెనను పద్ధతియు గలదు. దీనిని బట్టి 1) ఇచ్చేవాడుగ మానవుడు ఉండవలెనని ఆయన కోరుచున్నాడు. 2) మానవుడు పొందుచున్న దానికి తగిన రీతిని అతడు ఈయాలి. 3) దేవుని ధ్యానించుటలో గడిపే సమయమును యెక్కువ చేయవలెనని ఆయన కోరుచున్నారు.

2. మోషే ధర్మశాస్త్రములోని అంశము లన్నియు ఆయన సిలువకు వాటిని కొట్టుట ద్వారా క్రీస్తు ప్రభువుయొక్క ఆజ్ఞలు అమలులోనికి వచ్చెను (కొలస్స 2:14). సణుగుకొనకయు బలవంతముగ కాకయు ప్రతివాడు తన హృదయములో నిశ్చయించుకొనిన ప్రకారము ఇయ్యవలెను (2 కొరింథీ 9:7). ప్రతి ఆదివారమున మీలో ప్రతివాడును తాను వర్ధిల్లిన కొలది కొంత సొమ్ము తన యొద్ద నిలువ చేయవలెను (1 కొరింథీ 16:2). దీనిని బట్టి అత్యధికమైన దీవెనలు మనము నిత్యము పొందగల్గునట్లు దేవుడు మనలను అభివృద్ధి పరచిన కొలది సంతోషముతోను, ఉత్సాహముతోను మనము దేవుని కీయవలెను.

ఇచ్చుటను గూర్చిన విషయమును కుటుంబములో తెలియజేసి, ప్రోత్సహమును కలిగించే భారము యెక్కవగ స్త్రీలపైననే గలదు. భర్త క్రైస్తవుడైన దేవుని కిచ్చుటను గూర్చి వారిరువురు కలసి ఆలోచన చేయవలెను. అతడు క్రైస్తవుడు కానిచో ఆ బాధ్యత అంతా పూర్తిగా స్త్రీ పైననే పడును. ప్రతిదినము భోజనములో ఏదోయొక చిన్న అంశమును తగ్గించి, దానిద్వారా కొంత సేకరించగలము. ఈ విధముగ ఏదైనా కొద్దికొద్దిగా తగ్గించుకొని దానిని కూడబెట్టి దేవుని సేవకొరకిచ్చిన స్త్రీలు అనేక రెట్లుగా ఆశీర్వదింబడుదురు.

ఇచ్చే విషయములో కొంత తప్పుగ గ్రహించిన వారుకూడ గలరు. బోధకుని యొక్క జీతము, అవసరతలు, కట్టడము కొరకైన ఖర్చు - యివి మాత్రము యిస్తే సరిపోతుంది అని చెప్పుదురు. కాని మన ఆత్మల రక్షణార్థము మనము యిచ్చుట అవసరమని వారు గ్రహించియుండరు. కొన్నిసార్లు ఆ బోధకుని లేక పెద్దలను సంతోషపెట్టుటకొరకు కొంతమంది కొన్నిసార్లు ఇస్తూ యుంటారు. ఇది తప్పు. మరికొంత మంది ఆ ధనము ఖర్చుచేయబడు విధానము యిష్టము లేదు, గనుక ఇచ్చుట లేదు అని చెప్పుదురు. ఇది క్రీస్తు ప్రభువు యిచ్చిన ఆజ్ఞను నెరవేర్చుటలేదు. ప్రతి క్రైస్తవుడు కూడ హృదయపూర్వకముగ అతడు వర్ధిల్లిన కొలది దేవుని కిచ్చుటకు నేర్చుకోవాలి. ఆ ధనమును ఖర్చు చేయువారు కూడ కూడ బహు జ్ఞానయుక్తముగ దానిని ఖర్చుచేయాలి.

*- లోటీ బెత్ హాబ్స్*

# when the story is told

*When the story is told and it's over,*
*When there's nothing more to be said*
*But a whispered unfolding of memories,*
*Recalling the life of the dead,*

*When the voice that we loved has grown silent,*
*When the smile that we cherished is still,*
*When the heart that aroused us to action*
*No longer responds to the will,*

*When our own hearts are hurting and broken,*
*The pain like the edge of a knife,*
*Oh let us recall, with the anguish,*
*That the dead in the Lord wake to life!*

*He has gone - yes - to be*
*with the Father*
*Through the veil that now shadows*
*the way -*
*Dear God, pierce our darkness*
*of sorrow*
*With the light of eternity's day!*

**- Betty Burton Choate**

# HEAR THE VOICE OF TRUTH ON RADIO SRILANKA

TELUGU : Sunday, Monday, Wednesday & Thursday,
**2:00 p.m. - 2.15 p.m.**

T.V. : Every Saturday 6:30 a.m. on Teja Channel.
Every Tuesday at 6:30 a.m. on MAA Channel.
Every Thursday at 7:00 a.m. on Vissa Channel.
Speakers: **Joshua Gootam & Ricky Gootam.**
P.O. Box. 80, **Kakinada-533 001.**

HINDI : Sunday 6:45 p.m. 7.00 p.m. and
Thursday, 6:45 p.m. 7.00 p.m.

Speaker: **Sunny David,**
P.O. Box 3815. New Delhi - 110049.

TAMIL : Monday, Tuesday, Wednesday, Thursday and
Friday 5:30 p.m. to 5:45 p.m.
Speaker: **P.R. Swamy.**
P.O. Box 8405, Bangalore - 560084.

MALAYALAM : Friday, 3.45 p.m. - 4.00 p.m.
Speaker: **P.K. Varghese,** P.O. Box 5540,
Thrivandrum - 695043 (Kerala).

Please write to these addresses for Bible correspondence courses, Magazines, and other Christian literature in your language.

All of these Programmes are sponsored by

**Churches of Christ**